అమృతాంజనము

అన్ని నొప్పులకు 60 సంవత్సరములుగా పేరొందినది'

ఆంధ్రపత్రిక

300539

THE LITTLE
LIFCO DICTIONARY
(English-English-Telugu)
1955
Price: Rs. 3-8-0; By Post: Rs. 4-8-0
THE LITTLE FLOWER CO., MADRAS-17 or M. DAMODARAM & CO., APPAH BLDGS., or MADRAS-1 or HIGGINBOTHAMS' RLY. STALLS or H. O. & BRANCHES OF VENKATRAMA & CO.

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 85 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 25-6-1956 Reg. No. M. 1118. 6 పేజీలు 1 అణా

ఆంధ్ర మైసూరుల ఉమ్మడి కృషితో తుంగభద్ర ఎగువ కాలవ

ద్వితీయప్రణాళికలో మరో రూ. 5 కోట్లు మంజూరు చేయమని కోరే సంకల్పం

దిగువ కాలవ నిర్మాణం దాదాపు సంపూర్ణం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

కర్నూలు, జూన్ 24: "తుంగభద్ర ఎగువ కాలవ త్రవ్వకం పనిని ఆరు సంవత్సరాలలో పూర్తిచేయడానికి వీలుగా రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో కనీసం రు 12 కోట్లు కేటాయించమని ప్రణాళికల నిర్ణాయక సంఘాన్ని ఆంధ్ర మైసూరు ప్రభుత్వాలు ఉమ్మడిగా అభ్యర్థించుతాయి. ఆంధ్రకు తుంగభద్ర నీటిలో రావలసిన వాటాలో నూటికి అయిదు వంతులు కోల్పోయినా ప్రాజెక్టు నిర్మాణం త్వరగా పూర్తిచేయడానికి అనుగుణంగా మైసూరు ప్రభుత్వ సద్భావాన్ని సంపాదించాం. కనుక ఒడంబడిక మనకు ప్రయోజనకరమే నని నా అభిప్రాయం" అని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు: [illegible] నిర్మాణ పథకాలు తయారు [illegible] తుంగభద్ర ప్రాజెక్టు ప్రధాన [illegible], ఆంధ్ర మైసూరు ప్రభు[illegible] ప్రధాన ఇంజనీర్లు సభ్యులుగా [illegible] సంఘాన్ని కోరాము. [illegible] ప్రకారం తుంగభద్ర [illegible] నీటిలో నూటికి 65 [illegible] 85 వంతులు [illegible] ప్రభుత్వాల [illegible] తుంగభద్ర ఎగువ [illegible]

పని జరిపించి ప్రయోజనం లేదు. నీటి పంపిణీ విషయమై ఒప్పందం కుదిరింది. కనుక ఇప్పుడు కేటాయించిన సొమ్ము కంటే మరో రు. 5 కోట్లు ఎక్కువ ఇవ్వమని ప్రణాళికల నిర్ణాయక సంఘాన్ని ఈ రెండు ప్రభుత్వాలు కలిసి అడగడం ఏ మంతెక్కువైన పని కాదు అనుకుంటాను. దిగువకాలవ త్రవ్వకంపని దాదాపు పూర్తిఅయింది. ఈ కాలవ త్రవ్వకంపని జరిపిస్తున్న సిబ్బంది అదనపు సౌకర్యాలను వినియోగించుకొనడానికి వీలుగా ఎగువకాలవ పని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని మా ఉద్దేశం."

మహమ్మదాలీ బ్రిటన్ ప్రయాణం

కరాచి, జూన్ 23: పాకిస్తాన్ కేంద్రంలో జాతీయ ప్రభుత్వం స్థాపన అంటూ జరిగే పనికాదని, ఇప్పటి మంత్రి మండలిలో కూడా మార్పులేమీ జరగవని నేను లండన్‌కు పోతూ ప్రధానమంత్రి మహమ్మదాలీ నివేదించారు.

విమానాశ్రయం దాకా పాక్ అధ్యక్షుడు మిర్జా వచ్చి ఆయనను సాగనంపారు.

చిన్నదేశాలలో పెద్ద దేశాల గూఢచారులు

[illegible] పక్షాలను క్షాళనం [illegible] హెచ్చరిక

[illegible] దేశాలలో పెద్ద [illegible] విస్తా[illegible]

కాశ్మీరు సమస్యపై సింహళ ప్రధాని ఆసక్తి

సంతోషంతో మధ్యవర్తిత్వం చేస్తానని ప్రకటన

కరాచీ, జూన్ 23: కాశ్మీర్ వ్యవహారం పూర్తిగా భారతదేశానికి పాకిస్తాన్‌కి సంబంధించింది. ఇందులో ఒకరి ప్రమేయం అనవసరం. ఈ తగాదాను తీర్చడానికి నన్ను పని చేయమంటే సంతోషంతో చేస్తాను అంటూ శ్రీ లంక ప్రధానమంత్రి శ్రీ బండారనాయకే నేడు కరాచీ విమానాశ్రయంలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

అయితే ఇందులో తాను యిప్పుడు శ్రీ లంక ప్రమేయం పెట్టబోను అని ఖచ్చితంగా చెప్పారు.

శ్రీ బండారనాయకే లండన్‌కు పోతూ ఇక్కడ కొంచెం సేపు ఆగారు. పాక్ మంత్రులు, విదేశీయ రాయబారులు, ఆయనను అక్కడ స్వాగతం ఇచ్చారు.

మహిళల తీర్మానం

కాశ్మీర్ వ్యవహారాన్ని గూర్చి కామన్‌వెల్తు ప్రధానులు దర్యాప్తు చేసి కాశ్మీరీలకు వారి ఇష్టాన్ని తెల్పుకునే అవకాశాన్ని కల్పించాలని కోరుతూ పాకిస్తాన్‌లో 11 మహిళా సంఘాలు తీర్మానాలు చేశాయి. కాశ్మీర్ పాకిస్తాన్‌కు జీవన్మరణ సమస్య అని, ప్రపంచ శాంతికి ఉపద్రవకారంగా పరిణమిస్తున్నదని, జనవాక్య నిర్ణయాన్ని భారతదేశం ఆమోదించేట్లు భద్రతా సంఘం చెయ్యాలని కూడా వీరి తీర్మానాలలో వుంది.

అక్బర్‌ఖాన్ ప్రలాపాలు

ఆదివారి కన్నా పాక్ సైన్యం మాజీసేనాని అక్బర్ ఖాన్ ఇంకో అడుగు ముందుకువేసి, అసలు కాశ్మీర్‌లోనే ఒక పెద్ద ఉద్యమాన్ని ప్రారంభించి, అక్కడినుంచి భారతదేశాన్ని గెంటాలంటూ ఉపన్యాసాలు ఇస్తున్నాడు. కాశ్మీర్ యుద్ధంలో ఈ అక్బర్ ఖాన్ మారుపేరు పెట్టుకొని జనరల్ తారీఖ్ నాముడై పనిచేసి [illegible] వున్నాడు. కాశ్మీర్ విష[illegible] భారతదేశంతో యుద్ధాన్ని పాకిస్తాన్ చేయవలసిందే. [illegible] ర్ యుద్ధంలో [illegible] డం వల్ల [illegible] యుద్ధ[illegible]

కాశ్మీర్ మానకు పరిహద్దు ముండగొండను మనం ఉసికొల్పినట్లు వెంటనే ఎవరో ఆ సంగతిని భారత దేశానికి చేరవేశారు. అప్పుడు పాక్ సర్వసేనానిగా వున్న జనరల్ గ్రేసీ జిన్నా ఉత్తర్వులను పాలించలేదు. జిన్నా అతిజీ కాశ్మీర్‌ను, పట్టుకోవలసిందని ఆజ్ఞాపించాడు. ఇక పరిహద్దు కొండజాతుల వాళ్లకు సరియైన ఆయుధాలు కూడా ఇవ్వలేదు. ఇన్ని కారణాల వల్ల కాశ్మీర్ మనకు రాకుండా పోయింది.

బుడమేరు రిజర్వాయరు కొల్లేటి ముంపు నివారణ పథకంలో భాగం

ఈతడవ వెల్లువను మంత్రి సొంతంగా దర్శిస్తారు

కర్నూలు, జూన్ 24: కొల్లేటి ప్రాంతంలో వరదల నివారణ సమగ్ర పథకంలో, అంతర్భాగంగా బుడమేటి రిజర్వాయరును పరిశీలించవచ్చునని పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యివాళ చెప్పారు.

వరదలు వచ్చే సమయంలో, అంటే ఆగస్టులో కొల్లేరు పూర్తిగా నిండినప్పుడు—వెళ్ళి, ఆ ప్రాంతంలో ముంపు దెబ్బ ఎలా ఉండేది స్వయంగా చూచి వస్తానని శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

వరదల నివారణకేంద్ర సంఘం, ఆంధ్రలో 19 పథకాలకు 7 కోట్ల రూకలు కేటాయించిన విషయం ఆయన దృష్టికి తేగా, అలా అయినట్లయితే, వరదల నివారణ పథకాలకు మనకు పెద్ద మొత్తం లభించవచ్చునన్నమాట ప్లానింగు కమీషన్ దాకా పోనవసరంలేని-గట్లు బలపరచుకొనడం, వరదకట్టలు నిర్మించుకొనడంలాంటి- చిన్న పనులను మనమే స్వయంగా నిర్మించుకోవచ్చునని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

పెడదారి పట్టిన ఒక మహాస్త్రం

శ్రీ డలెస్‌పై అమెరికన్ కార్మిక నాయకుని విమర్శ

మినియాపోలిస్ (అమెరికా), జూన్ 23: అమెరికా విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డలెస్‌కు అమెరికా కార్మికనాయకుడు వాల్టర్ రూథర్ "పెడదారిపట్టినమహాస్త్రం" అని పేరు పెట్టారు.

డెమోక్రటిక్ కర్షకసభలో ప్రసంగిస్తూ శ్రీ రూథర్ ఐసెనహోవర్ ప్రభుత్వ విదేశాంగ విధానంలో "అయోమయం, పరస్పర వైరుధ్యం, ప్రధానాంశాలపట్ల నిర్లక్ష్యం" కనపడు[illegible]న్నాయని విమర్శించారు.

[illegible]అమెరికా దేశం అంతా శాంతి సుభి[illegible] తో ఉన్న సమయంలో, [illegible]ంగా శాంతి [illegible]ం తప్ప[illegible]

ఐసెన్‌హోవర్ ఆరోగ్యం

వారంలో ఆస్పత్రినుంచి విడుదల

వాషింగ్టన్, జూన్ 23: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ క్రమేణా కోలుకొంటున్నారు. ఇదే ప్రకారం కోలుకొంటూ ఉంటే, వారంరోజులలో వారిని సైనిక వైద్యాలయం నుంచి విడుదల చెయ్యగలరని భావిస్తున్నారు.

సైప్రస్ స్వాతంత్ర్యానికి ఇండొనీషియా మద్దతు

జకార్తా, జూన్ 23: సైప్రస్ ప్రజలకి స్వయంనిర్ణయాధికారం లభించవలసిందేనని ఇండొనీషియా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు ఇండొనీషియా పార్లమెంటు విదేశాంగ వ్యవహార సంఘ అధ్యక్షురాలు శ్రీమతి సుకేనీ తెలిపారు.

సైప్రస్‌లోపరిస్థితిని ఇండొనీషియా ప్రభుత్వం దృష్టికి తెస్తూ, గ్రీస్ పార్లమెంటు ఒక లేఖ వ్రాసిందట.

సమితిద్వారా ఆర్థిక సహాయం

రష్యా అమెరికాలకు బాస్వే విజ్ఞప్తి

న్యూయార్క్, జూన్ 23: బీద దేశాలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఐక్యరాజ్య సమితి ద్వారా ఇవ్వవలసిందని బర్మా ప్రధాని శ్రీ బాస్వే రష్యా అమెరికాలకు విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక, సాంకేతిక సహాయాలను సమితి ద్వారా అందచేసే రాజకీయ స్వార్థాలూ, పరోక్ష నిర్బంధాల వింద పెద్దరాజ్యాలు ధరించ నవసరం ఉండదని శ్రీ బాస్వే అమెరికన్ సామ్యవాద పత్రికల్లో వ్యాసంరాస్తూ వివరించారు. పైగా పెద్దదేశాల మధ్య ఆర్థిక సహాయపు పోటీ నివారణవుతుందన్నారు.

దక్షిణాఫ్రికాలో జాతి వివక్షత

లండన్‌లో ఊరేగింపు యత్నాలు

లండన్, జూన్ 23: వలసదేశాల స్వాతంత్ర్యానికి మద్దతునిచ్చే ఒక సంఘం దక్షిణాఫ్రికా ప్రధాని ఇక్కడికి వచ్చినప్పుడు, ఆ దేశంలో జాతి వివక్షత విధానంపట్ల నిరసనసూచకంగా ఊరేగింపు తీసుకుపోవాలని ప్రయత్నాలు చేస్తున్నది.

చందా వివరములు
బుధవారపు సచిత్ర వారపత్రిక

సంవత్సర చందా	... రు.	13 00
అర సంవత్సర చందా	...	6 50
పత్రిక	,,	25
భారతి (సచిత్ర మాసపత్రిక) సంవత్సర చందా	...	12 00
అర సంవత్సర చందా	...	6 00
(పత్రిక)	...	1 00

ఆంధ్ర పత్రిక — మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

20-6-57

300600

Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 79 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 20-6-1957 Reg. No. M. 1118

[illegible]స్టర్ చెప్పేది తీర్పు కాదు పరిష్కారపద్ధతి

అయినా ఒప్పుకోవాల్సిన నైతిక [illegible]త్వత ఉందని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

సఫల నివే[illegible]

Printed and Published for Nageswara Rao Estate (private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhuprasad.

బొంబాయిపై నిర్ణయం

నాగపూరు ప్రదేశ్ కాంగ్రెసు ఆమోదం

నాగపూరు, జూన్ 23: బొంబాయిపై శ్రీ నెహ్రూ ప్రకటనను ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సపూర్ణామోదం తెలిపారు. ఇందు కనుకూలంగా శాంతియుత ప్రచారం ప్రారంభించాలని నిర్ణయించారు. సమావేశానికి శ్రీ యం. డి. తుంపల్లివార్ అధ్యక్షత వహించారు. జూలై ఆఖరులోగా 1000 సమావేశాలు ఏర్పాటు చేయాలని కార్యకర్తలను ఆదేశించారు.

శ్రీ నెహ్రూ నాయకత్వంపట్ల కాంగ్రెసు పట్ల విశ్వాసం లేనివారు కాంగ్రెసు నుంచి వైదొలగడం మంచిదని ఆరోగ్యమంత్రి శ్రీ కన్నంవార్ అన్నారు.

కావలెను

సెంట్ మేరీస్ మిడిల్ స్కూలు ఖమ్మంమెట్టు, సెంట్రల్ రైల్వే.

1. హెడ్ మిస్ట్రెస్ - ట్రెయినింగు పొందిన పట్టభద్రురాలు. ప్రారంభము వేతనము రు 120/-

2. గ్రాడ్యుయేట్ లేక ఇంటర్ అసిస్టెంట్ రు 95/-

(ప్రొటెస్టెంట్ క్రైస్తవులు స్త్రీగాని లేక పురుషుడు గాని. దరఖాస్తు చేయవలెను. Manager, St., Mary's School, Khammamett (Dn).

ప్రకటన

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

యూనివర్సిటీ కళాశాలలకు ప్రవేశము

యూనివర్సిటీ కాలేజీలలోని వివిధ ఆనర్సు, మరియు పోస్టు - గ్రాడ్యుయేట్ కోర్సులకు సెలెక్టయిన అభ్యర్థులకు అడ్మిషన్ కార్డులు 28-వ జూన్ 1956-వ తేదీన జారీచేయబడును. క్రొత్త అడ్మిషనుల విషయములో ట్యూషన్ ఫీజులు, మరియు ఇతరఫీజులు చెల్లించుటకు ఆఖరు తేదీ 9 వ జూలై 1956.

క. రంగధామరావు, ప్రిన్సిపాల్, వాల్తేరు 20-6-56.

దక్షిణరైల్వే, నోటీసు

విషయము :- నెం. 15 మరియు 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లకు ప్రయాణీకుల బుక్కింగు విషయములో నిర్బంధం.

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్సులు నెం. 15 మరియు 16 రైళ్ళకు బోదలచిన ప్రయాణీకుల బుక్కింగు విషయములో ఈ క్రింది దూరపు నిర్బంధము 1 వ జూలై 1956 నుండి అములులోకి వచ్చును :-

ఈ రైల్వేమీద గల ఏ రెండు స్టేషనుల మధ్యనైనా లోకల్ బుక్కింగులో గానీ, సరాసరి బుక్కింగులో గానీ నెం. 15 మరియు 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్సులద్వారా ప్రయాణం చేయదలచినవారికి, ప్రయాణపు దూరము 800 మైళ్ళు, లేదా ఆపైన ఉంటే తప్ప, మూడవ తరగతి టిక్కెట్లు జారీ చేయరు. అయితే, పైకి పోవుటకు బెజవాడ నుండి మద్రాసుకు పోదలచిన సరాసరి మూడవ తరగతి ప్రయాణీకులకు 16 నెం. ఢిల్లీ-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌మీద ప్రయాణం చేయుటకు టిక్కెట్లు లభించును.

ఇతరత్రా తక్కువదూరము ప్రయాణం చేసే ప్రయాణీకులు నెం. 17 మరియు 18 మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్‌లు (ప్రస్తుతము వారానికి మూడుసారులు) మీద ప్రయాణం చేయవచ్చు. మద్రాసు మరియు ఢిల్లీ మధ్య ఇవి రోజువారి రైళ్లుగా 1 వ జూలై 1956 నుండి నడువగలవు.

అయితే పై నిర్బంధము క్రింది వారికి వర్తించదు :

(i) డిఫెన్సు డిపార్టుమెంటుకు ప్రత్యేకముగా రిజర్వు చేసిన పెట్టెలో ప్రయాణం చేసే మిలిటరీ సిబ్బంది.

(ii) డ్యూటీమీద ప్రయాణం చేసే స్పెషల్ బ్రాంచి మరియు క్రైమ్ బ్రాంచి సి. ఐ. డి. ఆఫీసరులు.

(iii) డ్యూటీమీద ప్రయాణం చేసే యూనిఫారంలో ఉన్న పోలీసులు.

(iv) యూనిఫారంలో గల పోలీసుల వెంట ఉండి తీసుకుపోబడే ఖైదీలు.

(v) ఏర్ - కండిషన్డ్ మరియు మొదటి తరగతి ప్రయాణీకుల తాలూకు అటెండెంట్లు లేదా నుమాస్తాలు (మొత్తం ఇద్దరు అటెండెంట్లను వెంట తీసుకుపోవచ్చు) లేదా ప్రతి ఏర్-కండిషన్డ్ తరగతి ప్రయాణీకుని నుమాస్తాలు మరియు ప్రతి మొదటి తరగతి ప్రయాణీకుని తాలూకు ఒక అటెండెంటు, లేదా నుమాస్తా ప్రయాణం చేసే తరగతికి ఛార్జి చెల్లించిన పక్షములో.

(vi) ఐడెంటిటీ కార్డులు చూపిన మీదట ఎక్స్చేంజ్ మరియు ప్రొహిబిషన్ ఇంటెలిజెన్సు బ్యూరో సిబ్బంది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు. మద్రాసు 23 6-56.



దక్షిణ రైల్వే

* గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ల వేగము హెచ్చింపు.

** మద్రాసు - ఢిల్లీల మధ్య ప్రతిదినమూ జనతా ఎక్స్‌ప్రెస్‌లను నడుపుట.

*** మదరాసు - హౌరా, మదరాసు - ఢిల్లీ, మదరాసు - బొంబాయి మార్గాలపైన వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లను ప్రవేశ పెట్టుట.

1. గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ల వేగము హెచ్చింపు.

1-7-1956 తేదీనుండి నెం. 15 మరియు నెం. 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేగాలు హెచ్చింపబడుతవి. అవి యీ దిగువ వేళలకు నడుచును.

నెం. 15. ఉత్తరదిశగా పోయే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ క్రిందకు చదవండి.				నెం. 16. దక్షిణదిశగా పోయే గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ పైకి చదవండి.	
12-00 గం.	విడుచువేళ	మద్రాసు సెంట్రల్		చేరువేళ	13-00 గం.
14.20 ,,	చే.	గూడూరు		వి.	10.11 ,,
14-30 ,,	వి			చే.	9-58 ,,
15.05 ,,	వి	నెల్లూరు		వి.	9-00 ,,
15-57 ,,	చే	బిట్రగుంట		వి.	8.25 ,,
16-12 ,,	వి.			చే.	8-10 ,,
17-28 ,,	చే.	ఒంగోలు		వి.	6-49 ,,
17-38 ,,	వి.			చే.	6-39 ,,
20-20 ,,	చే	బెజవాడ		వి.	4-20 ,,
20-40 ,,	వి			చే.	3-55 ,,
8-05 ,,	చే.	న్యూఢిల్లీ		వి.	17.00 ,,

2. నెం. 15 మరియు నెం. 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు 1-7-56 తేదీనుండి చీరాల, బాపట్ల మరియు తెనాలి స్టేషన్లలో ఆగవు.

3. నెం. 308 బెంగుళూరు సిటీ - మద్రాసు మెయిల్ మరియు నెం 15 మద్రాసు - న్యూఢిల్లీ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ (ఉత్తర దిశగా పోయేది) మరియు నెం. 16 న్యూఢిల్లీ-మద్రాసు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, నెం. 307 మద్రాసు - బెంగుళూరు సిటీ మెయిలు (దక్షిణ దిశగా పోయేది), ఈ రైళ్ళకు బెంగుళూరు సిటీ-న్యూఢిల్లీలకు నడిచేటట్లు తగిలించబడే ఒకటి, మూడు తరగతులు కలసివుండే సరాసరి పెట్టె 1-7-1956 తేదీనుంచి నిల్పివేయబడును.

4. 1-7-1956 తేదీనుండి ప్రస్తుతము నెం. 15, నెం. 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెసులకు తగిలించబడుతూవున్న బెజవాడ-హైద్రాబాద్. మూడవతరగతి సరాసరి పెట్టె మదరాసు సెంట్రల్ నుండి, వరకూ నడుచుటకు తగిలించబడును. అనగా 1-7-1956 తేదీనుండి నెం. 15, మరియు నెం. 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెసులవెంట మద్రాసు - హైదరాబాదుల మధ్య సరాసరి ప్రయాణంచేసే మూడవతరగతి రైలుపెట్టెలు రెండు వుండగలవు. అందులో ఒకటి ఒకటి, రెండు, మూడు తరగతులు చేరివుండేది, మరొకటి హెచ్. ఏ. ఎల్. టైపుకు చెందిన పూర్తి 3-వ తరగతి పెట్టె.

5. 1-7-1956 తేదీనుండి నెం. 15, మరియు ,నెం. 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెసులకు తగిలించబడి మద్రాసు-బెజవాడల సెక్షన్‌మీద ప్రయాణంచేసే మద్రాసు - హౌరా మూడవ తరగతి సరాసరి పెట్టెలు నిల్పివేయబడును. అందుకు బదులుగా ఆ పెట్టెలు అటుపైన నెం 17 మరియు నెం 18 మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెసులకు తగిలించబడును. ఇందుకు సంబంధించిన వివరాలు దిగువనున్న పేరా II (5) చూడండి.

6. సరాసరి బెజవాడనుండి మద్రాసుకు వచ్చేవారిని మినహాయిస్తే 800 మైళ్లు, ఆపైన దూరం ప్రయాణం చేసే 3-వ తరగతి వారికి మాత్రమే నెం. 15 మరియు నెం. 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెసులకు టికెట్లు యివ్వబడును. దీనికి సంబంధించిన వివరాలు విడిగా ప్రకటించబడినవి. కొద్దిదూరము ప్రయాణముచేసేవారు నెం 17 మరియు నెం 18 మద్రాసు-ఢిల్లీ రోజువారీ జనతా ఎక్స్‌ప్రెసులలో ఎక్కవచ్చును. వివరాలకు దిగువ రెండవ అయిటం చూడండి.

2. మద్రాసు - ఢిల్లీల మధ్య ప్రతిదినమూ జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రవేశపెట్టబడును.

ప్రస్తుతము వారానికి మూడుసార్లు మద్రాసు - ఢిల్లీల మధ్య నడుస్తున్న జనతా ఎక్స్‌ప్రెస్ 1-7-1956 తేదీనుండి ప్రతిదినమూ నడుపబడును. ఈ దిగువ వేళలకు ఆ బండ్లు నడచును.

నెం. 17. ఉత్తరదిశకు పోయే జనతా ఎక్స్‌ప్రెస్ క్రిందకు చదవండి				నెం. 18. దక్షిణదిశకు పోయే జనతా ఎక్స్‌ప్రెస్ పైకి చదవండి	
9-50 గం.	వి.	మద్రాసు సెంట్రల్		చే.	18.35 గం.
10-35 ,,	వి.	పొన్నేరి		వి.	17-16 ,,
10-51 ,,	వి.	గుమ్మిడిపూండి		వి.	16-50 ,,
11-24 ,,	వి.	సూళ్లూరుపేట		వి.	16-00 ,,
11-58 ,,	వి.	నాయుడుపేట		వి.	15.27 ,,
12-41 ,,	చే	గూడూరు		వి.	15-02 ,,
13-00 ,,	వి			చే.	14.47 ,,
13-40 ,,	వి.	నెల్లూరు		వి.	13.28 ,,
14.02 ,,	వి.	పడుగుపాడు		వి.	....
14-55 ,,	చే.	బిట్రగుంట		వి.	12-48 ,,
15.10 ,,	వి			చే.	12-30 ,,
15-28 ,,	వి	కావలి		వి.	12-03 ,,
16-08 ,,	వి.	సింగరాయకొండ		వి.	11-28 ,,
16.36 ,,	చే	ఒంగోలు		వి.	11-02 ,,
16-46 ,,	వి.			చే.	10.44 ,,
17-00 ,,	వి.	అమ్మనబ్రోలు		వి.	10.27 ,,
17-16 ,,	వి.	చినగంజాము		వి.	10-03 ,,
17.31 ,,	వి.	వేటపాలెం		వి.	9-48 ,,
17-41 ,,	వి.	చీరాల		వి.	9.37 ,,
18-07 ,,	వి.	బాపట్ల		వి.	9-20 ,,
18-59 ,,	వి.	నిడుబ్రోలు		వి.	8-59 ,,
19.47 ,,	వి.	తెనాలి		వి.	8.36 ,,
20-18 ,,	వి.	దుగ్గిరాల		వి.	8-22 ,,
20-30 ,,	వి.	పెదవడ్లపూడి		వి.	8-10 ,,
21-35 ,,	చే	బెజవాడ		వి.	7.45 ,,
22-00 ,,	వి			చే.	7-15 ,,
14-35 ,,	చే.	ఢిల్లీ		వి.	15-25 ,,

2. నెం 17 మరియు నెం 18 మద్రాసు-ఢిల్లీ డెయిలీ జనతా ఎక్స్‌ప్రెసులు 1-7-1956 తేదీనుండి పొన్నేరి, అమ్మనబ్రోలు, వేటపాలెం మరియు పెదవడ్లపూడి స్టేషన్లలో ఆగును.

3. అములులోనున్న దక్షిణ రైల్వే టైంటేబులు, మరియు గైడ్ నెం 10 లోని అధ్యాయం 19, పేజీ 233 లో నున్న పేరా 7(5)ను అనుసరించి 1-7-1956 నుండి నెం. 17 మద్రాసు - ఢిల్లీ డెయిలీ జనతా ఎక్స్‌ప్రెస్‌లో కొద్దిపాటి 3 వ తరగతి సీట్లకు రిజర్వేషను మద్రాసు సెంట్రల్ వద్ద, వారం పొడుగునా చేయబడును.

4. పడుకుునే స్థలము : 1-7-1956 తేదీనుండి ప్రతిరోజూ నెం. 17 మరియు నెం. 18 మద్రాసు-ఢిల్లీ డెయిలీ జనతా ఎక్స్‌ప్రెసులకు స్లీపర్-కోచ్ (నిద్రించడానికి వీలయే) పెట్టె ఒకటి తగిలించబడును. అములులోనున్న దక్షిణ రైల్వే టైంటేబిల్ మరియు గైడ్ నెం. 10 లోని 19 వ అధ్యాయం, 233 వ పేజీలోగల పేరా 7(5) లో తెలుపబడిన షరతులను అనుసరించి ఆ పెట్టెలో నిద్రపోయే స్థలమును రిజర్వు చేసుకోవచ్చును.

5. మద్రాసు-హౌరాలకు సరాసరి పోయే మూడు మూడవతరగతి పెట్టెలు మద్రాసు-బెజవాడల మధ్య ప్రస్తుతం నెం. 15, మరియు నెం. 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెసులకు తగిలించబడుతున్నవి. 1-7-1956 నుండి యీ పెట్టెలు వారానికి అయిదు రోజులు మాత్రము నెం 17 మరియు నెం 18 మద్రాసు-ఢిల్లీ డెయిలీ జనతా ఎక్స్‌ప్రెసులకు మద్రాసు-బెజవాడల మధ్య తగిలించబడును. ఈ సరాసరి పెట్టెలు మద్రాసునుండి మంగళ, బుధవారాలలోను, బెజవాడ నుండి ఆది, మంగళవారాలలోను తగిలించబడవు. అందువల్ల ఆదివారాలు, శుక్రవారాలలో హౌరానుంచి సరాసరి పెట్టెలు వుండవు.

6. 1-7-1956 తేదీనుంచి మద్రాసు-ఢిల్లీ డెయిలీ జనతా సర్వీసు ఏర్పాటు చేయబడుటవల్ల అదే తేదీనుంచి ప్రస్తుతం మద్రాసు-బెజవాడల మధ్య వారానికి నాల్గు రోజులు నడుపబడుతున్న జనతా ఎక్స్‌ప్రెస్ సర్వీసు నిలిపివేయబడును.

7. నెం. 17 మరియు నెం. 18 మద్రాసు - ఢిల్లీ డెయిలీ జనతా ఎక్స్‌ప్రెస్ బండ్లవెంట మద్రాసు - హైదరాబాదుల మధ్య సరాసరి నడిచే హెచ్. ఏ. ఎల్. టైపు మూడవ తరగతి పెట్టె ఒకటి రోజూ నడుపబడును.

3. నెం. 46 బెజవాడ - హౌరా డెయిలీ జనతా ఎక్స్‌ప్రెస్ వేళలలో మార్పు.

నెం. 15 మరియు నెం. 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ బళ్ల వేగము హెచ్చింపబడుటచేతను, మద్రాసు - హౌరాలమధ్య నడుపబడే మూడు సరాసరి మూడవ తరగతి పెట్టెలు ఆపైన వారానికి అయిదు రోజులు నెం. 17 మరియు నెం. 18 మద్రాసు - ఢిల్లీ డెయిలీ జనతా ఎక్స్‌ప్రెస్‌లకు తగిలింపబడుటచేతనున్నూ 1-7-56 తేదీనుండి నెం. 46 బెజవాడ - హౌరా డెయిలీ జనతా ఎక్స్‌ప్రెస్ వేళలు యీ దిగువ విధముగా మార్చబడినవి.

బెజవాడ	వి.	22-25 గం.		అనపర్తి		వి.	2.46 గం.
నూజివీడు	వి.	23-48 ,,		బిక్కవోలు		వి.	2-58 ,,
పవర్ పేట	వి.	23 22 ,,		సామర్లకోట		చే.	3 33 ,,
ఏలూరు	వి.	23-29 ,,				వి.	3.48 ,,
తాడేపల్లిగూడెం	వి.	0-28 ,,		పిఠాపురం		వి.	4 01 ,,
నిడదవోలు	వి.	1.01 ,,		అన్నవరం		వి.	4 29 ,,
పసివేదల	వి.	1.16 ,,		తుని		వి.	5-00 ,,
కొవ్వూరు	వి.	1-30 ,,		నరసపట్నంరోడ్		వి.	5-39 ,,
గోదావరి	వి.	1-37 ,,		యలమంచిలి		వి.	5-58 ,,
రాజమండ్రి	చే.	1-50 ,,		అనకాపల్లి		వి.	6.21 ,,
	వి.	2.10 ,,		వాల్తేరు		చే.	7.45 ,,
కడియం	వి.	2 22 ,,				వి.	8.20 ,,
ద్వారపూడి	వి.	2-33 ,,		హౌరా		చే.	5-50 ,,

గమనిక : వాల్తేరు - బెజవాడ సెక్షనుపై నెం. 45 బెజవాడ - హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ వేళలలో మార్పు వుండదు.

4. మద్రాసు - హౌరాల మధ్య వారానికి ఒకసారి వెస్టిబ్యూల్డ్ (నడవాగల) జనతా ఎక్స్‌ప్రెస్ బండి నడుపబడును.

1-7-1956 తేదీనుండి మద్రాసు-హౌరాల మధ్య నిర్ణయింపబడిన రోజులలో వారానికి ఒకసారి పూర్తి వెస్టిబ్యూల్డ్ (నడవాగల) జనతా ఎక్స్‌ప్రెస్ బండి దిగువ తెలిపిన వేళలకు నడుపబడును.

నెం. 46 మద్రాసు - హౌరా వీక్లీ వెస్టిబ్యూల్ జనతా ఎక్స్‌ప్రెస్ మద్రాసునుండి ప్రతిబుధవారము క్రిందికి చదవండి				నెం. 45 హౌరా - మద్రాసు వీక్లీ వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ హౌరానుండి ప్రతి ఆదివారము పైకి చదవండి	
13.10 గం.	వి.	మద్రాసు సెంట్రల్		చే.	15.10 గం.
15-36 ,,	వి.	గూడూరు		వి.	11-28 ,,
16-11 ,,	వి.	నెల్లూరు		వి.	10-38 ,,
16-50 ,,	చే	బిట్రగుంట		వి.	10-08 ,,
17.05 ,,	వి			చే.	9 48 ,,
18-31 ,,	వి	ఒంగోలు		వి.	8-12 ,,
19-20 ,,	వి.	చీరాల		వి.	7-20 ,,
19-38 ,,	వి.	బాపట్ల		వి.	7-08 ,,
20 42 ,,	వి.	తెనాలి		వి.	6-23 ,,
22-05 ,,	చే	బెజవాడ		వి.	5-45 ,,
22.25 ,,	వి			చే.	5-00 ,,
7-45 ,,	చే	వాల్తేరు		వి.	19-25 ,,
8-20 ,,	వి			చే.	19.00 ,,
5-50 ,,	చే.	హౌరా		వి.	22-10 ,,

2. వీక్లీ వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ మద్రాసునుండి ప్రతి బుధవారమున్నూ, హౌరా నుండి ప్రతి ఆదివారమున్నూ నడచును. ఇరువైపులా వారానికి ఒకసారి వెళ్ళే రోజులలో యీ బళ్లు మామూలుగా నడిచే బెజవాడ-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు బెజవాడ - హౌరాల మధ్య ప్రత్యామ్నాయంగా నడువగలవు.

3 మద్రాసు - బెజవాడ సెక్షనుపై యీ రైళ్లు గూడూరు, నెల్లూరు, బిట్రగుంట, ఒంగోలు, చీరాల, బాపట్ల మరియు తెనాలి స్టేషన్లలో మాత్రమే ఆగును.

4. మద్రాసు-హౌరా మార్గంమీద వారానికి ఒకసారి నడిచే వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ రైలులో ఒక 3 వ తరగతి స్లీపర్ కోచ్, మరియు ఒక భోజనపు కారుతో సహా 12 వెస్టిబ్యూల్డ్ కోచీలు ఉంటవి. మామూలు నిబంధనల ప్రకారం మద్రాసు సెంట్రల్‌లో ఉత్తరముఖంగా పోయే రైలుమీద పరిమితి సంఖ్యగా మూడవతరగతి సీట్లు రిజర్వు చేయగలరు. ఉత్తరముఖంగా పోయే ఎక్స్‌ప్రెస్ మీద ఒక వెస్టిబ్యూల్డ్ 3 వ తరగతి కోచ్‌ని వాల్తేర్ నుండి, మరియు వాల్తేర్‌కు,ఉత్తరానగల స్టేషనులనుండి హౌరావరకుగల స్టేషనులకు పోయే ప్రయాణీకుల ఉపయోగార్థం ప్రత్యేకంగా రిజర్వు చేసెదరు. అయితే ఈ కోచ్‌లో, వాల్తేర్ వరకూ పోయే ప్రయాణీకులు కూర్చోవచ్చు ఇదేమాదిరిగా,దక్షిణముఖంగా నడిచే ఎక్స్‌ప్రెస్‌లో, ఒక వెస్టిబ్యూల్డ్ 3-వ తరగతి కోచ్ హౌరానుండి మరియు వాల్తేరువరకూ మార్గమధ్యంలోగల స్టేషనులకు ప్రయాణంచేసే ప్రయాణీకులకు ప్రత్యేకముగా రిజర్వు చేసెదరు. ఈ కోచ్‌లో వాల్తేర్ నుండి, మద్రాసు సెంట్రల్ వరకూ మార్గమధ్యంలోగల స్టేషనులనుండి స్టేషనులకు పోయే ప్రయాణీకులు కూర్చోవచ్చు.

5. వెస్టిబ్యూల్డ్ మూడవతరగతి స్లీపర్ కోచ్‌లో మామూలు నిబంధనల ప్రకారం పడుకుునే స్థలము రిజర్వు చేసుకోవచ్చు. ఇరువైపులకూ వాల్తేర్ నుండి పోయే ప్రయాణీకుల రిజర్వేషన్‌కు పరిమిత సంఖ్యగల నిద్రించే బర్త్‌లు కేటాయించెదరు. అయితే, ఉత్తరముఖంగా పోయేదానిలో వాల్తేర్ వరకూ పోయే ప్రయాణీకులు ఈ బర్త్‌లను రిజర్వు చేసుకోవచ్చు.

6. వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ రేక్ నడిచే రోజులలో, లోగడ సూచించినట్లుగా మద్రాసు సెంట్రల్ మరియు హౌరా మధ్య సరాసరి కోచ్‌లు ఉండవు.

5. మద్రాసు మరియు ఢిల్లీ మధ్య వారానికి ఒకసారి నడిచే వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ రేక్ సర్వీసును ప్రవేశపెట్టుట.

మంగళవారములలో మద్రాసు నుండి బయలుదేరే నెం. 17 మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ మరియు శుక్రవారములలో ఢిల్లీ నుండి బయలుదేరే నెం. 18 ఢిల్లీ - మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌లు పూర్తిగా వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ రేక్ గానడు స్తవి. ఒక వెస్టిబ్యూల్డ్ స్లీపర్ కోచ్ మరియు ఒక వెస్టిబ్యూల్డ్ భోజనపు కారుతో సహా 12 కోచ్‌లు దీనికి వుంటవి.

2. వెస్టిబ్యూల్డ్ జనతా రేక్ నడిచే రోజులలో, వెస్టిబ్యూల్డ్ కాని హెచ్. ఏ. ఎల్. టైప్ 3 వ తరగతి కోచ్, మద్రాసు - హైదరాబాద్ సరాసరి కోచ్‌గా అదనంగా పోవును.

3. మద్రాసు-ఢిల్లీ మధ్య వెస్టిబ్యూల్డ్ జనతా రేక్ నడిచే రోజులలో, లోగడ సూచించినట్లుగా మద్రాసు-హౌరా సరాసరి కోచ్‌లు మద్రాసు-బెజవాడ సెక్షన్‌మీద లాక్కుపోబడవు. హౌరాకు, మరియు అక్కడనుండి సరాసరి ప్రయాణీకులు ఉత్తరముఖంగా నెం. 17 మరియు 46 రైళ్లమీద, మరియు దక్షిణముఖంగా నెం. 45 మరియు 18 రైళ్లమీద బెజవాడలో మారి, ప్రయాణం చేయవలెను.

6. మద్రాసు - బొంబాయి మధ్య వారానికి రెండుసార్లు నడిచే వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్ళు.

ప్రస్తుతం వారానికి రెండుసార్లు నడిచే మద్రాసు - బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌సాదే పూర్తిగా వారానికి రెండుసారులు నడిచే వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీస్ 1-7-1956 నుండి ప్రవేశపెట్టెదరు.

2. మద్రాసు సెంట్రల్ నుండి సోమవారములు మరియు శుక్రవారములు రోజులలోనూ, బొంబాయినుండి ఆదివారములు మరియు బుధవారములు రోజులలోనూ ఈ సర్వీసు ఉండును. మద్రాసు సెంట్రల్ నుండి సర్వీసు రోజులలో మార్పును గమనించ కోరుతున్నాము.

3. పైనచెప్పిన నెం. 13 మరియు 14 మద్రాసు - బొంబాయి వారానికి రెండుసార్లు నడిచే జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేళలు, మద్రాసు - రాయపూర్ సెక్షన్‌మీద క్రిందవిధముగా కొద్దిగా సవరించటమైనది :

నెం. 14 మద్రాసు - బొంబాయి జనతాఎక్స్‌ప్రెస్ మద్రాసునుండి సోమవారములు & శుక్రవారములు దిగువకు చదవవలెను				నెం. 18 బొంబాయి - మద్రాసు జనతాఎక్స్‌ప్రెస్ బొంబాయినుండి ఆదివారములు & బుధవారములు ఎగువకు చదవవలెను	
12-55 గం.	వి.	మద్రాసు సెంట్రల్		చే.	16-05 గం.
14-11 ,,	చే	ఆర్కోణం		వి.	14-10 ,,
14.23 ,,	వి			చే.	13-58 ,,
16-05 ,,	వి.	రేణిగుంట		వి.	12-29 ,,
18-15 ,,	వి.	నందలూర్		వి.	10.12 ,,
19.00 ,,	వి.	కడప		వి.	9 08 ,,
20-39 ,,	వి.	కొండాపురం		వి.	7-03 ,,
21 40 ,,	వి.	రాయలచెర్వు		వి.	6-05 ,,
22-42 ,,	వి.	గుత్తి		వి.	5-31 ,,
23-39 ,,	చే	గుంతకల్		వి.	4.43 ,,
0-04 ,,	వి			చే.	4.18 ,,
1-12 ,,	వి.	ఆదోని		వి.	[illegible] ,,
1-55 ,,	వి	మంత్రాలయంరోడ్		వి.	2.31 ,,
3-10 ,,	చే	రాయచూర్		వి.	1.50 ,,
3-30 ,,	వి			చే.	1.30 ,,
20-00 ,,	చే.	బొంబాయి		వి.	9.40 ,,

4. ఒక వెస్టిబ్యూల్డ్ స్లీపింగ్ కారు మరియు ఒక వెస్టిబ్యూల్డ్ భోజనపు కారుతో సహా 11 వెస్టిబ్యూల్డ్ కోచ్‌లు ఈ రైళ్లలో ఉంటవి. ఒక వెస్టిబ్యూల్డ్ కాని హెచ్.ఏ.ఎల్. టైప్ 3వ తరగతి కోచ్ అదనముగా గుంతకల్-బొంబాయి మధ్య సెక్షనల్ కోచ్‌గా నడుచును. నెం. 13 మరియు 14 వారానికి రెండుసారులు నడిచే మద్రాసు - బొంబాయి జనతా ఎక్స్‌ప్రెస్సులకు తగిలించే, ప్రస్తుతము మద్రాసు - పూనా మధ్య నడిచే సెక్షనల్ కోచ్ 1-7-56 నుండి నిల్పివేయబడును.

5. వారానికి రెండుసారులు నడిచే మద్రాసు - బొంబాయి వెస్టిబ్యూల్డ్ జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లలో మామూలుగానే మద్రాసు సెంట్రల్‌లో సీట్లు, నిద్రించే వసతి రిజర్వేషన్ యేర్పాటు వుంటుంది.

7. ఇతర రైళ్ల వేళలలో మార్పులు.

నెం. 15, 16, 17, 18, 46, 45, 13 మరియు 14 రైళ్ల వేళలలో 1-7-1956 నుండి వచ్చే మార్పుల కారణంగా, ఇతర రైళ్ల వేళలు అవసరమైన చోట సర్దుబాటు చేయటం జరిగింది. 1-7-1956 వ, ఆ తేదీనుండి అములులోకి వచ్చే అతి ముఖ్యమైన మార్పులు క్రింద సూచించటమైనది:—

(1) నెం. 429 మద్రాసు-బెజవాడ ప్యాసింజర్ మద్రాసు సెంట్రల్ నుండి 7.0 గం. బదులు 6-30 గం.కు బయలుదేరి, ప్రస్తుతములాగానే బెజవాడకు 23.50 గం.కు చేరును.

(2) నెం. H. 113 మద్రాసు - గుమ్మిడిపూండి లోకల్ ప్యాసింజర్ మద్రాసు సెంట్రల్ నుండి 11.45 గం.కు బదులు 11.10 గం.కు బయలుదేరి, గుమ్మిడిపూండికి 13-25 గం కు బదులు 12.54 గం.కు చేరును.

(3) నెం. H. 152 పొన్నేరి-మద్రాసు సెంట్రల్ లోకల్ ప్యాసింజర్ పొన్నేరినుండి 6-25 గం.కు బదులు 6-33 గం.కు బయలుదేరి, మద్రాస్ సెంట్రల్ కు ఇప్పుడు మాదిరిగానే 7-50 గం.కు చేరును.

(4) నెం. 440 బిట్రగుంట - గూడూరు ప్యాసింజర్ బిట్రగుంటనుండి 7-35 గం.కు బదులు 7 0 గం.కు బయలుదేరి, గూడూరుకు 10 0 గం.కు బదులు 9-20 గం.కు చేరును.

(5) నెం. B. 66. గుమ్మిడిపూండి - మద్రాసు లోకల్ ప్యాసింజర్ గుమ్మిడిపూండి నుండి 16.45 గం.కు బదులు 16-43 గం.కు బయలుదేరి, మద్రాసు సెంట్రల్‌కు ఇప్పటిలాగానే 18-24 గం.కు చేరును.

(6) నెం. R.C. 40 తుని-కాకినాడ ప్యాసింజర్ తునినుండి 5.0 గం.కు బదులు 4-50 గం.కు బయలుదేరి, ఇప్పటిలాగానే కాకినాడ పోర్టుకు 7-40 గం.కు చేరును.

(7) నెం. 488 బిట్రగుంట - కాకినాడ ప్యాసింజర్ బిట్రగుంటనుండి 5-30 గం.కు బదులు 5-0 గం.కు బయలుదేరి, ఇప్పటిలాగానే కాకినాడ పోర్టుకు 23 50 గం.కు చేరును.

2. కొన్ని ఇతర రైళ్ల వేళలు మన్నా స్వల్పముగా కొద్దిగా మార్చబడినవి. మార్పుల వివరాలకు, త్వరలో స్టేషనులవద్ద ప్రదర్శించబడే కొత్త టైము టేబిల్సును చూచుకోవలసినదిగా కోరుచున్నాము.

3. మన్ని స్టేషనులవద్ద వేళలు మరియు యితర వివరాలకు స్టేషను మాస్టరును అడిగి తెలుసుకోవలసినదిగా కోరుతున్నాము.

జనరల్ మేనేజరు (టి)

మైసూరు ప్రాంతాల్లో కరువు

కేంద్ర సహాయం

మైసూరు, జూన్ 23: మైసూరు జిల్లాలోని కరువు ప్రాంతంలోని ప్రజలకు రాష్ట్రప్రభుత్వం చేసే సహాయం ఖర్చులో సగంభాగం కేంద్రప్రభుత్వం సహాయంగా ఇస్తుందని భారతప్రభుత్వ ఆహారశాఖమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ చెప్పారు. ఈ ప్రాంతాలకు ఆహారధాన్యాలు, పశుగ్రాసం సరఫరా చేయ వెంటనే రాష్ట్రప్రభుత్వానికి వచ్చేనష్టంలో సగం అవసరమైతే అప్పుగా ఇస్తామని కూడా శ్రీ జైన్ అన్నారు. ఇంకా ఇట్లా వివరించారు. "కరువుప్రాంతాలలో దవకధరను అమ్మేందుకు బెంగుళూరులో తన ఖాతాలో నిలవవున్న బియ్యం నుంచి 30 వేలపల్లి బియ్యాన్ని భారత ప్రభుత్వం విడుదలచేస్తుంది. కరువు ప్రాంతాలలోని పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేందుకు 2500 మణుగుల బియ్యం, 5 వేల మణుగుల పాలపొడి, 5 వేలమణుగుల అమెరికా నెయ్యి భారతప్రభుత్వం యీ రాష్ట్రానికి సప్లయిచేస్తారు. వీటికి సుమారు ఎనిమిది పదిలక్షలు అవుతుంది."

చవకధరల దగ్గడానికి ఏమిచేస్తారు అని ప్రశ్నించగా దక్షిణాన ఏదో ఒకచోట చవకధర నిలవ కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించామని శ్రీ జైన్ చెప్పారు.

అస్సాం రైలుమార్గం అభివృద్ధి

కలకత్తా, జూన్ 23: ఏటా వర్షాకాలంలో పాడవుతున్న అస్సాం రైలు మార్గాన్ని గట్టిగా సరిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రైల్వేల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సిలిగురి వెడుతూ నేడు డండం విమానాశ్రయంలో చెప్పారు. ఈ రైలు మార్గాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ముగ్గురు నిపుణులతో ఒక సంఘాన్ని నియమించిందని తెలియజేశారు. పశ్చిమ బెంగాల్‌లోని రాంపాయి నుంచి అస్సాంలోని బిజాగురి వరకు ఉన్న 24 మైళ్ళ దూరానికి రైలు మార్గం వేసేందుకు వివరాల సేకరణ పూర్తయిందని చెప్పారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో హౌరా, సియాల్దా సెక్షన్ల మధ్య విద్యుచ్ఛక్తి రైళ్లు నడపడానికి ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నవని చెప్పారు. ఈ పథకాల్లోను భారీ యంత్ర సామగ్రిని మన దేశం దిగుమతి చేసుకుంటుందనీ, వాటిని పారిశ్రామిక కేంద్రాలకు చేర్చడానికి యిది చాలా అవసరమైందని పేర్కొన్నారు.

జంగారెడ్డి గూడెం గ్రామ పంచాయతి

జంగారెడ్డిగూడెం, జూన్ 22 : పోలవరం తాలూకా జంగారెడ్డిగూడెం గ్రామపంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ శీలపల్లి శ్రీరాములు ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడుగా జనాబ్ షేక్ మీరా సాహెబ్ ఎన్నికైనారు. మహిళా ప్రతినిధిగా శ్రీమతి పద్మనాభుని వీరమహాలక్ష్మమ్మ ఎన్నికైనారు.

తామరకొల్లు పంచాయతీ

సైకలూరు తాలూకా తామరకొల్లు పంచాయితీ అధ్యక్షుడుగా శ్రీ అడవి విశ్వేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

క్రీడారంగం

ప్రెసిడెన్సీక్లబ్ ఫుట్‌బాల్

ఫైనల్‌కు దక్షిణ రైల్వే

మద్రాసు, జూన్ 24 : ప్రెసిడెన్సీ క్లబ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో దక్షిణరైల్వే జట్టు ఫైనల్ పోటీకి వచ్చింది.

నిన్న సాయంత్రం జరిగిన సెమీ ఫైనల్ పోటీ, కరాచీ మక్రాన్సు జట్లకూ జరిగింది.

ఆట ముగియడానికి పావుగంట వ్యవధి ఉండగా, ఒక ఆఫ్ సైడ్ విషయంలో రెఫరీచేసిన నిర్ణయంపట్ల నిరసనగా కరాచీజట్టు ఆటవదలి వెళ్లిపోయింది అప్పటికి రైల్వేజట్టే ఒక్క గోలు కొట్టింది టూర్నమెంటు కమిటీ ఈ ఆక్షేపణపై చర్చించి, రైల్వే గెలిచినట్లు నిర్ణయం ప్రకటించారు.

ఆరంభంనుండీ రైల్వే ఆటగాళ్లు మహాధాటిగా, ఎంతో కలసి కట్టుగా ఆడుతూవచ్చారు. గోలుకొట్టే అవకాశాలు చాలుగాదు లభించినా కలిసి రాలేదు. కొద్దినిముషాలలోనే రైల్వే ఫార్వర్డ్ విలియంస్ ఒక కార్నర్ కిక్ ద్వారా గోలుకొట్టాడు. ఆ గోలు అపవెంలో కరాచీ గోల్‌కీపర్‌ను ప్రతిపక్షం ఆటగాళ్లు ఇబ్బందిపెట్టినట్లు కరాచీ ఆటగాళ్లు ఆరోపించి పేచీ పెట్టారు. ఈఅంశం వివాదాస్పదంగా నే కనబడ్డా మొత్తానికి రెఫరీ ఒక నిర్ణయంచేశాక దాన్ని గౌరవించడం ఆటగాళ్ళ విధ్యుక్తధర్మం. ఇది జరిగాక, కరాచీ ఆటగాళ్లు అడపాదడపా ఫౌల్ చేయడం, దానిపై రెఫరీతో పేచీలు పెట్టుకోవడం జరిగింది. ఇక, గెలుపుకోసం వాళ్లు చేసిన ప్రయత్నాలన్నీ కట్టుదిట్టంగా ఆడిన రైల్వేజట్టు ముందు సాగిరాలేదు. చివరికి, ఇంకో పావుగంట వ్యవధి ఉండగా కరాచీ ఆటగాడు గులాంమహమద్ ఆఫ్‌సైడ్‌లో ఉన్నట్టు రెఫరీ నిర్ణయించగానే ఆ జట్టు ఆటగాళ్లు నిరసన ప్రకటించి బయటికి వెళ్లిపోయారు.

దక్షిణరైల్వే: మునుస్వామి, బాలగోపాల్, మల్లిక్, కుమార్, గురునాధన్, రంగస్వామి, వీరరాఘవన్, రాజేంద్రన్, పద్మనాభన్, విలియంస్, కృష్ణస్వామి.

కరాచీ మక్రాన్స్ క్లబ్: అబ్దులా, దీన్‌మహమద్, ఖాదర్‌బక్ష్, ఇవాయన్, దావూద్ మహమద్, సిద్దిక్, మహమ్మద్, గులాం, రుస్తుం, యూసఫ్, షఫీ.

రెఫరీ: కన్నబిరన్.

110 మీటర్ల హర్డిల్

కొత్త ప్రపంచరికార్డు

బేకర్స్‌ఫీల్డ్ (కాలిఫోర్నియా), జూన్ 23: అమెరికా నాకాదళానికి చెందిన జె. డేవిస్ నిన్న నిక్కడ 110 మీటర్ల హర్డిల్ రేస్‌లో కొత్త ప్రపంచ ప్రమాణం అందుకున్నాడు. డేవిస్ ఈ దూరం పరుగెత్తడానికి 13.4 సెకండ్లు పట్టింది. ఆర్. ఆటిల్ స్ అనే మరో అమెరికన్ 1950 లో నెలకొల్పిన రికార్డుకన్న ఇది సెకండులో పదోవంతు మెరుగు.

జేషనల్ అమెచూర్ ఎథలెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో డేవిస్ ఈ ప్రమాణాన్ని అందుకున్న ఆ తరువాత జరిగిన ఫైనల్‌లో డేవిస్ ఓడిపోయాడు. అందులో గెలిచిన ఎల్. కాలెన్ 13 6 సెకండ్లలో ఈ దూరం పూర్తిచేశాడు.

ఆకాశవాణి

మంగళవారం జూన్ 26

విజయవాడ

ఉ॥ 6 50 స్వాగతం 6-55 కా[illegible] క్రమ వివరణ 7 తెలుగు వా. 7-[illegible] భజన (6) 7-30 మద్రాస్ క[illegible] అంగ్ల వా.

మ॥ 1 (8) 1 30 హిందీ సంగీ[illegible] (8) 1-40 హిందీ వా. 1.50 తెలు[illegible] వార్తలు.

సా॥ 5.50 వి. టి. కనకదుర్గ 5.[illegible] సంగీత కచేరి 6 ప్రాంతీయవార్తలు 6.[illegible] ప్రాంతీయ వా. 6.15 గ్రామ॥ కా[illegible] క్రమం 7 తెలుగు వా. 7-15 పుర[illegible] కాలక్షేపం వి. హాన్. ఎల్. [illegible] సింహాచార్యులు 7.10 కృష్ణ లీలా త[illegible] గిణి (సంగీత రూపకం) పాల్గొనువా[illegible] ఆర్. కనకవల్లి, మొగసె వేదమూ[illegible] వి. బి. కనకదుర్గ ఎం. వి. రమణమూ[illegible] ఎస్. జనార్ధనరావు 8-30 (8)[illegible] 9 అంగ్ల వా. 9 15 సాహిత్య వంద్[illegible] హాంపీక్షేత్రము (కాశ్యప[illegible] క చంద్రమౌళీశ్వరరావు 9-30 ఏ.[illegible] ఆర్ వాద్యబృందం 10 ప్రసా[illegible] సమాప్తి.

మద్రాసు (ఏ)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 కా[illegible] క్రమ వివరణ 7 వాద్య సమ్మేళ[illegible] 7-15 తమిళ వా. 7-30 ఎస్. కు[illegible] స్వామి.

మ॥ 12-30 టి. ఎస్. కళ్యాణం [illegible] మహిళామండలి వదన రామాయణ[illegible] రచన శ్రీనివాస శిరోమణి. నవల[illegible] కాపురం (ప్రసంగం) లక్ష్మీరఘురా[illegible] 1-30 (8) 1.40 హిందీ వా. 1.[illegible] (8) 2 తమిళ వా. 2.10 ఎం. [illegible] పతిఅయ్యర్ -వీణ 2.40 సారంగి 2.[illegible] గాత్రసంగీతం.

సా॥ 5 పాశ్చాత్య సంగీతం 5.[illegible] మద్రాసు బాలకృష్ణఅయ్యర్ -వయొలి[illegible] 6.5 ప్రాంతీయ వా. 6-15 ఎస్. కు[illegible] స్వామి 6-45 డి. పట్టమ్మాళ్ -వీణ7-[illegible] తమిళ వా. 7-30 డి. కె. పట్టమ్మా[illegible] (8) 7-45 తిరుచి వలె 9 సుగమ సంగీ[illegible] (8) 9-15 హిందీ వా. 9-30 విజ[illegible] వాడ వలె 10 గీతమాలిక (8) 10.[illegible] ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 [illegible] గానం 7-30 ఎ వలె 8 అంగ్ల వా.

మ॥ 12 కార్మికుల కార్య[illegible] 12 30 ఎ వలె 1 (8) 1.30 అంగ్[illegible] 1-40 (8) 1-50 తెలుగు వా [illegible] సంగీత్ 2-10 ఎ వలె.

సా॥ 5 ఎ వలె 5-50 [illegible] వలు 6 అంగ్ల వా [illegible] 6-15 [illegible] వా 7-15 పురాణ [illegible] హెచ్. ఎల్. నరసింహా[illegible] తిరుచి వలె 7-45 ఎ వలె [illegible] 9.15 తమిళ నాటిక 9.30 [illegible] 10 ఎ వలె 10-30 ప్రసార సమా[illegible]

హైదరాబాద్

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 [illegible] వా. 7-15 కార్యక్రమ వివరణ [illegible] భారతీబాయ్ వీణ 7.45 కన్నడ [illegible] 8 అం. వా. 8.15 హిందీ వా. 8.[illegible] ఖయాల్ 8-45 గీత్ ఘజల్.

మ॥ 12-30 శా స్త్రీయ సంగీ[illegible] (8) 12-50 మరాఠీ వా. 1 వీణ[illegible] (8) 1-10 గాయనీరాజనం (8) 1-[illegible] తెలుగు వా.

సా॥ 5-30 ఘజల్ 5-40 [illegible] ప్రకటనలు 5-45 హిందుస్తానీ సంగీ[illegible] 6 మరాఠీలో కార్యక్రమం 6.[illegible] గాయనీమ 7 తెలుగు వా. 7-15 గ్రా[illegible] మీమ గీతావళి కె. కుమారస్వామి 7-[illegible] శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-[illegible] ఘజల్ 8 మీరా జనార్దన్ వీణ 8.[illegible] ఖయాల్ 9 అం. వా. 9.15 ఉర్దూ వా[illegible] 9-30 సఫర్ (ఉర్దూ నాటిక) రచ[illegible] ఓంకారనాథ్ శ్రీ వాస్తవ 10 ఖయా[illegible] 10-30 ప్రసార సమాప్తి.

నాగా దౌర్జన్య వాదుల చర్యలు

షిల్లాంగ్, జూన్ 18: నాగాదౌర్జన్య[illegible] వాదులు జూన్ 21 వ తేదీనాడు కొహి[illegible] ప్రాంతానికి చెందిన ఒక గ్రామాధి[illegible] రిని ఎత్తుకుపోయి చంపివేసినట్లు [illegible] కారికంగా తెలుస్తున్నది.

అంతేగాక వీరు కొహిమా-వా[illegible] రోడ్డు మీద కూడా అడ్డంకులు, [illegible] రోధాలు కల్పిస్తున్నారు. వీరు వా[illegible] పట్నంమీద పడాలనిఆలోచిస్తున్న[illegible] కన్పిస్తున్నది.

నాగాలు కొందరు ఆదివాసులను [illegible] కాని అధికారులను తప్పించుకొని [illegible] గాలని ప్రయత్నించారు గాని, [illegible] పడలేదు. నాగాస్త్రీలే ఈ ఆటల[illegible] కట్టించి వేశారు.

చైనాకు భారత సహకా[illegible] వాదుల బృందం

మైసూరు, జూన్ 23: భారత ప్ర[illegible] త్వం చైనాకు సహకారోద్యమ [illegible] నిపుణుల కొందరిని ప్రణాళికా [illegible] తలను కొందరిని, సాంకేతికులను కొ[illegible] రిని అక్కడి స్థితిగతులను పరిశీలి[illegible] డానికి పంపించబోతున్నట్లు కేం[illegible] మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ చె[illegible] వెల్లడించారు.

ఇంగ్లాండ్ కొందరు అక్కడి సహ[illegible] రోద్యమాన్ని గురించి పరిశీలన చేసేం[illegible] ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణ[illegible] కూడా ఈ ప్రతినిధివర్గంలో [illegible] టారు.

14 బీహారు నదులపొంగు

ఆరు లక్షల మందికి సంకటం

పాట్నా, జూన్ 23: బీహారులో కోసీ, కమలా, బలాన్ మొదలైన 14 నదులకు వరద వచ్చింది. దర్భాంగ జిల్లాలోని ఆరువందల గ్రామాలలోని ఆరులక్షల జనాభాకు ప్రాణసంకటంగా పరిణమించేట్లున్నదని అధికారులు చెప్పారు.

కుంభవర్షాలవల్ల దర్భాంగా జిల్లా మధేపూర్, ఫుల్పారా థానా ప్రాంతాలలో కోసీ నదికి గండుపడి, 85 గ్రామాలు ఏ క్షణాన్నైనా మునిగిపోయే స్థితి ఏర్పడింది. ఈ నదికిందనే మరో 200 గ్రామాలుకూడా విపత్తులో ఉన్నవి.

జయనగర్, ఖజౌలీ, ఝంఝార్పూర్ థానా ప్రాంతాలలో కమలా, భూతాహిబలాన్ నదులకు వరదవచ్చి వందగ్రామాలు మునిగినవి.

రోడ్లన్నీ పాడైపోయినవి. రాకపోకలన్నీ పడవలలో చేయవలసి వచ్చింది. వరద ప్రమాదం ఇటా ఉండగా సింఘియా, ఓరూల్ ప్రాంతంలో విద్యాధర మట్టము రు. 27 అడుగు పెరిగింది.

తిరిపితేని వానలవల్ల భాగల్పూర్ సాదర్ ప్రాంతంలో చనన్, భారువా నదులగట్లు తెగి 50 గ్రామాలను ముంచివేస్తున్నవని భాగల్పూరునుంచి వార్త వచ్చింది.

రూపౌలీ, కాడ్వా, బమూర్, సైద్పూరు ప్రాంతాలలో కరకట్టలు తెగినవి. మొక్కజొన్న చేలు, వరిచేలు జలమయమైనవి.

కోన్‌భారా ప్రాంతంలో కెరువా నది కొంగడింపల్ల 20 గ్రామాలలోని 8 వేల ఎకరాలలో పంట నష్టమైంది. 200 ఇళ్లు కూలినవి. సుమారు 5 వేలమంది నిరాశ్రయులైనారు.

భాగల్పూర్ సాదర్ ప్రాంతంలో కోసీ-గంగానదులమధ్య చాలా ప్రాంతం నీటమయమైంది. చాలా రోజులుగా అక్కడ ఉండవారిగా వాన కురుస్తున్నది. ఇప్పటికే 200 అడుగు గోడల ఇళ్ళు కూలినవని. ఆ ప్రాంతపు కాంగ్రెసు అధ్యక్షుడు ప్రకటించాడు.

అక్కడికి ఇంకా ఉత్తరాన మరో ... గ్రామాలను కోసీనది నీటలో ముంచివేసింది. గ్రామాలను ఖాళీ చేయించడానికి అధికారులు కృషి చేస్తున్నారు.

...నదికి ... 20 గ్రామాల ... వరదనీరు చేరింది. ... చేసి ... కొత్తగా ... ప్రాంతంలోకి వెళ్ళమని గ్రామ... విజ్ఞప్తి చేసు...

...నదిలో నిన్న 1,24,000 క్యూసెక్కుల ... 1 లక్ష 4 వేల ... క్యూసెక్కుల నీరు ప్రవహించింది ... జిల్లాలో కోసీకి ఇక రెండు అడుగుల నీరు వస్తే 1954 వరదల మట్టానికి నీరు వచ్చినట్లేనని భాగల్పూర్ నుంచి వార్త వచ్చింది.

జయనగర్ వద్ద కమలా నదినీటి మట్టం నిన్నటికంటె 25 అంగుళాలు తగ్గిందని అధికార వార్త. అయినా కూడా ప్రమాదం తప్పిందని అనుకోరాదు. ఇంకా రెండు అంగుళాలు తగ్గితే ప్రమాదం తప్పుతుంది.

గండకీనదికి కిందటి 24 గంటలలో అయిదున్నర అడుగుల వరద వచ్చింది ఇక 18 అంగుళాలు పెరిగితే ఈ నది కూడా ప్రమాదం తెచ్చిపెట్టినట్లే.

చంపరాన్, ముజఫర్‌పూర్ జిల్లాలలో బుర్హీగండకీకి కూడా వరద వస్తున్నది.

భగమతీనదికి కూడా వరద వచ్చింది. సైరాగ్నియా, సీతామర్హి ప్రాంతాలలో చాలా ప్రదేశం మునిగిపోయింది. పంటలు దెబ్బతిన్నవి.

ధరోలీనదికి కూడా వరద వచ్చింది. భోమురగిరివద్ద కొత్తగా నిర్మించిన రేవు నిన్న కొట్టుకుపోయింది. ఇళ్ళు రాకపోకలన్నీ బందయినవి. ఆ ప్రాంతంలోని ప్రజలు చాలా అవస్థ పడుతున్నారు.

బ్రహ్మపుత్రానదికి వరదలు

ఢక్కా, జూన్ 28: బ్రహ్మపుత్రానదికి వరద వచ్చింది. మైమన్సింగ్ జిల్లాలోని ముక్తగాచా ప్రాంతమంతా జలమయమైపోయిందనీ, పంటలు పాడైనవనీ వార్తలు వచ్చినవి.

మేఘ్నా, పద్మా నదులకు నిన్నటికంటే కూడా వరదవచ్చింది. ఈ రెండు నదులలో నీటిమట్టం మున్షిగంగ్ ప్రాంతంలో నిరుటికంటె అర అంగుళం పెరిగింది. వీటితోపాటు సితిలక్ష్యనదికి కూడా వరద వచ్చింది.

విపరీతంగా వాన కురుస్తున్నందున హాతజరీ ప్రాంతంలో వరద ఎక్కువవచ్చిందని చిటగాంగ్ నుంచి వార్త. కర్ణఫూలీనది గట్లనుదాటి ప్రవహిస్తున్నదనీ, పంటచేలు మునిగిపోయినవని రంగామాటినుంచి వార్త వచ్చింది. నష్టపడినవారికి అధికారులు సహాయం పడ్తున్నారు.

సిల్హెట్ జిల్లాలో వరద ఎక్కువైనందున సునామగంజ్, మౌల్వీబజార్ సమీపంలో చాలా ప్రాంతం మునిగిపోయింది.

నిరాశ్రయానికి చేరువలో నిపతేంగా గ్రామంలో 74 పూరిళ్లు పడిపోయినవని బుధవారం రాత్రి చిటగాంగ్ నుంచి వార్త వచ్చింది. మూడు వందలమంది నిరాశ్రయులైనారు.

వరదవల్ల ఆటంకపడిన రైళ్లన్నీ ఇప్పుడు మామూలుగా నడుస్తున్నవని తూర్పు బెంగాల్ రైల్వే రవాణాశాఖ ప్రధానాధికారి చిటగాంగ్‌లో ప్రకటించారు. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళన్నీ ఇక మామూలుగా నడుస్తవని కూడా ఈ ప్రకటనలో ఉన్నది.

అమ్మనబ్రోలు గ్రామ సేవా సంఘం

అమ్మనబ్రోలు, జూన్ 22: శ్రీ పెద్దిభోట్ల రామచంద్రరావు నిన్న గ్రామప్రజల సమావేశము ఏర్పాటుచేశారు. శ్రీ అమ్మనబ్రోలు వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు.

14 శాఖలతో, శాఖాకార్యదర్శి వంతున శ్రీ బొమ్మరాజు అంజనేయులు అధ్యక్షులుగ, శ్రీ తెనాలి చెంచయ్య కార్యదర్శిగ గ్రామ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం ఆశయంగా గ్రామ సేవాసంఘం ఏర్పాటైనది. శ్రీ పెద్దిభోట్ల రామచంద్రరావు సేవాసంఘ బాధ్యతలను గురించి ప్రసంగించారు. (స్వ. వి.)

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

27-6-56 బుధవారం | 60 పేజీలు వెల 4 అణాలు

ఈ వారం మధ్యపుటలలో:

నర్తకి: చిత్రకారుడు: కేతినీడి భాస్కరరావు

ఫొటోలు: సినీతారశ్యామ, మరికొన్ని సినిమా ఫొటోలు. పారవశ్యము, "బీబీకా ముఖాబరా", పూల గుత్తులు, తదితరఛ్ఛాయా చిత్రాలు.

దూతీ చాతుర్యం (ప్రాచీన గాథాలహరి) —పి. గణపతిశాస్త్రి

అర్థాన్వేషణం —'రవణ'

పథేర్ పాంచాలీ (సీరియల్) కీ. శే. విభూతిభూషణ్ బెనర్జీ

కన్నెచెర —'రమణశ్రీ'

అరుణవలయం (డిటెక్టివ్ సీరియల్) —ఎడ్గర్ వాలెస్

కామన్వెల్తు పుట్టుపూర్వోత్తరాలు —వ్యాసం

గాంగెర్కంలో సాహసయాత్ర (బాలసాహితి సీరియల్) —జూల్స్‌వెర్న్

ఇంకా వార్తా సమీక్ష, బాలసాహితి, వనితాలోకం, సినిమా.

హైదరాబాదు ఉద్యోగుల పంపిణీ

ప్రభుత్వోద్యోగి వివరణ

హైదరాబాదు, జూన్ 22: "ఒక్కొక్క శాఖను ప్రత్యేకంగా తీసుకొని, అందులోని ఉద్యోగులను దామాషా ప్రకారం పంపిణీ చేయవలసి ఉంది. అనుభవజ్ఞులైన ఉద్యోగులంతా ఒక రాష్ట్రానికి, అనుభవశూన్యులంతా యింకో రాష్ట్రానికి కేటాయింపుగాకుండా జాగ్రత్త వహించాలి" అని హైదరాబాదు ప్రభుత్వోద్యోగి ఒకరు, ప్రస్తుతం హైదరాబాదు ప్రభుత్వంలో పనిచేస్తున్న ఉద్యోగులను యీ రాష్ట్ర ప్రాంతాలను కలుపుకొనే ఆంధ్ర, మైసూరు, బొంబాయి రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిణీ చేయడంలో అనుసరించిన పద్ధతి వివరిస్తూ చెప్పారు.

ఆయన యీ విధంగా వివరించారు. "ఉద్యోగుల పంపిణీ సందర్భంలో, ప్రతిశాఖలో తెలుగు కన్నడం, మహారాష్ట్రభాషలు మాతృభాషగాగల ఉద్యోగులను, ఆయా భాషారాష్ట్రాలకు దామాషాచుట్టి కేటాయించడంలో ప్రథమ అవకాశం యివ్వడమైంది. ఆ తరువాత బహుశః ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండి పోతారను కొన్ని ముసింఉద్యోగుల విషయం, అథవా, హైదరాబాదు భాషలుగాని, ఉర్దూగాని, మాతృభాషగాలేని, తమిళులు వగైరాలాంటి ఉద్యోగుల విషయం విచారించి కేటాయింపు చేశారు. ఈ పద్ధతివల్ల, ఒకభాషకు చెందిన ఉద్యోగులందరూ, ఆ భాషా రాష్ట్రానికి పడతారని విమర్శిస్తున్నారు. ఆ మాట నిజమే. అయితే అన్నిశాఖల ఉద్యోగులను భాషలవారిగా తీసుకొని, ఆయా భాషారాష్ట్రాలకు కేటాయించడం జరిగితే, న్యాయమూర్తులలో చాలామంది ఒకరాష్ట్రానికి, వైద్యులందరూ ఒకరాష్ట్రానికి పోయే ప్రమాదం ఉన్నది. అందుచేతనే అనుభవజ్ఞులందరు ఒకరాష్ట్రానికి అనుభవంలేనివారంతా మరొక రాష్ట్రానికి కేటాయింపు గాకుండా జాగ్రత్తతీసుకోవడం జరిగింది."

"ఆంధ్రప్రదేశ్ యిప్పుడు కొనసాగుతున్న రాష్ట్రమేగనుక, శాఖాధిపతులు, ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ ఎవరుఉంటేది ఊహించవక్కరలేదు. ఇకపోతే, మిగతాశాఖల అధిపతుల విషయంలో, ఎవరికి ఎక్కువ అనుభవముంటే, వారు ఆ పదవిలో ఉంటారు. ఉద్యోగుల జీతాల విషయంలోగూడా ఆంధ్ర, హైదరాబాదులలో అట్టే తేడా లేనందున, యిబ్బంది ఏమీ ఉండదు.

"హైదరాబాదురాష్ట్రం అంతరించి, ఉద్యోగాలకు తీసుకొన్నవారిని మాత్రమే యిలా, మూడుభాషా రాష్ట్రాలకు కేటాయిస్తారు.

ఉద్యోగుల పంపిణీ విషయంలో యింతవరకు తాత్కాలిక జాబితాలు మాత్రమే తయారైనాయని, హైదరాబాదు ఆంధ్ర మైసూరు బొంబాయి ప్రభుత్వాల అధికారుల ఉపసంఘం, మంత్రుల ఉపసంఘం జూలైలో సమావేశమై. జాబితాను, ఖరారుచేయడానికి, భారతప్రభుత్వాని పంపుతారని పార్లమెంటు రాష్ట్రాల బిలును ఆమోదించినతరువాతనే తుదినిర్ణయం జరుగుతుందని యీ ఉద్యోగి చెప్పారు.

కొత్తగూడెం బొగ్గు కార్మికుల ఊరేగింపు

న్యాయస్థానం తీర్పు అమలుకాని ఫలితం

కొత్తగూడెం, జూన్ 23: సింగరేణి బొగ్గుగనుల యజమానులు, కార్మికుల కోర్కెల విషయంలో, న్యాయస్థానం తీర్పును యింకా అమలు జరుపనందుకు నిరసనసూచకంగా, యిక్కడ ఐదు వేలమంది బొగ్గు కార్మికులు నిన్న పెద్ద ఊరేగింపు జరిపారు.

'వెంటనే తీర్పు అమలు జరపాలి, ఇళ్ళ అద్దె వసూలు చేయకూడదు' అనే నినాదాలు చేసుకొంటూ ఊరేగింపు, జనరల్ మేనేజరు కార్యాలయానికి వెళ్ళింది. కార్మిక యూనియన్ అధ్యక్షుడు శ్రీ విఠల్‌రావు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, న్యాయస్థానం తీర్పు యిక్కడ ముందు అమలు జరిగితేగాని మిగతాచోట్ల అమలులోకి రాదు. కాబట్టి వెంటనే అమలు జరపడం అవసరం అని అన్నారు.

ఇంజనీరింగు డిప్లొమా తరగతులు

కడప, కాకినాడలలో ఉపసంఘ కార్యక్రమం

మద్రాసు, జూన్ 21: ఇంజనీరింగు కళాశాలలలో డిప్లొమా కోర్సులకు అభ్యర్థులను నిర్ణయించడానికి, ప్రభుత్వం నియమించినసంఘం యీ దిగువ కార్యక్రమం ప్రకారం విద్యార్థులను కలుసుకొని నిర్ణయిస్తారు.

చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం నెల్లూరు, బళ్ళారిజిల్లాలనుంచి దరఖాస్తులు పంపుకొన్న విద్యార్థులను — జూన్ 29,30 తేదీలలో కడప ఆర్ట్సు కళాశాలలోనూ, మిగతా జిల్లాలనుంచి దరఖాస్తులు పంపుకొన్న విద్యార్థులను కాకినాడ ఇంజనీరింగు కళాశాలలోనూ, ఈ సంఘం కలుసుకొంటారు. దరఖాస్తులు పెట్టుకొన్న విద్యార్థులందరికీ ఆహ్వానాలు పంపుతున్నారు.

పంచాయతీ ఎన్నికలు

నరసన్నపేట తాలూకా

మడపాం

అనుపోజు బుచ్చిరాజు, కూమిడి లచ్చయ్య, తాండ్రంకి తాతయ్య, జాయి అప్పారావు, కొన్న అప్పన్న గారలు.

ముబగాం

పయిల సింహాచలం, గొర్లు చంద్రయ్య, కుంచి కిరిటయ్య, ధర్మాన సూరన్న నాయుడు, బొంగు జగ్గయ్య, ధర్మాన సూరప్పడు, మింది సూరన్న నాయుడు గారలు.

తిలారు

సీలాపు కురుముయ్య, పిల్లి మల్లికార్జునుడు, పుట్ల గణపతి, తిర్ర కామినాయుడు, పొగోటి సూర్యనారాయణ, తిర్ర బప్పన్న, ధర్మాన సత్యనారాయణ గారలు.

హరిశ్చంద్రపురం

వేదుల కృష్ణమూర్తి, ఉప్పాడ జగన్నాయకులు, ఉప్పాడ రాములు, బమ్మిడి మల్లయ్య, ఉప్పాడ అప్పల నరసింహులు, హనుమంతు లక్ష్మి నాయుడు, హనుమంతు రామన్న, హనుమంతు అప్పన్న గారలు.

నిమ్మాడ

కింజరాపు వెంకటరాములు, కింజరాపు ముసలన్న, వజాశివుని అప్పల నరసింహులు, తింపుడు సూర్యం, కొన్న అప్పలస్వామి, పెద్దిని కిమ్మయ్య, పయిల చిట్టన్న గారలు.

తలతరియా

పొట్నూరు లింగరాజు, పొట్నూరు నాగభూషణం, తమ్మినాన అప్పారావు, దల్లా సూర్యనారాయణ, నూకరాముమూర్తి, దంగల చిన్నయ్య గారలు.

పట్టుపురం

కూరమాపు శ్రీరాములు, పల్లె చిట్టియ్య, శింగూరు నరసింహులు, సంపతిరావు వెంకటస్వామి, చాపాల వెంకయ్య, రొక్కం ఆదినారాయణ, సిరిగిరి అప్పారావు గారలు.

పెనుగొండ

పెనుగొండ పంచాయతీకి శ్రీ జవ్వాది శ్రీరంగనాయకులు, శ్రీ శాడి సుబ్బిరెడ్డి పోటీలేకుండ ఎన్నికైనారు మిగిలిన 12 స్థానాలకు 31 మంది పోటీ చేస్తున్నారు.

నందిగామ

బందరు తాలూకా నందిగామ గ్రామ పంచాయతీకి శ్రీ అంకెం వీర రాఘవయ్య అధ్యక్షుడుగా, శ్రీ గోవిచిన వెంకటరత్నం ఉపాధ్యక్షుడుగ, శ్రీ జను గురుమూర్తి, శ్రీ పలెంసాంబయ్య, శ్రీ అంకా లక్ష్మీపతిరావు, శ్రీ ... జొడ్డు యేసురత్నం, శ్రీ బకుక్కల వెంకటసుబ్బమ్మ సభ్యులుగా యెన్నికయినారు.

ఉప్పటూరు

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా ఉప్పటూరు గ్రామమునకు పంచాయతీ ఎన్నికలు, 18 వ తేదీన జరిగాయి. సభ్యుల పేర్లు: సమ్మెట సుబ్బారావు, నర్రిగోర్ల అంజయ్య, ఏందరబోయిన పేరియ్య, ఉరుమా చంద్రమౌళి, చెండపూడి సత్యనారాయణ, శిఖా కోటి అంజనేయులు, షేక్ ఫకీ అహ్మద్ గారలు.

దివిని

పెద్దాపురం తాలూకా దివిలి గ్రామ పంచాయతీకి శ్రీ చాగంటి బాలకృష్ణ పంచాయతీ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. స్త్రీలస్థానానికి శ్రీమతి చాగంటి రాజరాజేశ్వరిని నియమించారు.

ఉంగుటూరు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా ఉంగుటూరు పంచాయతీ ఎన్నికలలో ఈ దిగువవారు ఎన్నికైనారు: సూరపనేని రామబ్రహ్మం, అంబటి జోగులు అట్లూరు వెంకటకృష్ణ రామబ్రహ్మం, సూరపనేని లక్ష్మణస్వామి, కనగాల వెంకటకృష్ణయ్య, సూరపనేని సుబ్బారావు, బొకినాల ఇబ్రాయల్ గారలు.

చెన్నూరు

బందరు తాలూకా చెన్నూరు పంచాయతీకి సభ్యులను ఎన్నుకున్నారు. సభ్యులపేర్లు: యర్రంశెట్టి కృష్ణమూర్తి, మావులేటి సీతారామరాజు, బురదకుంట చౌదరి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, ఉమ్మడిశెట్టి తాతయ్య, యర్రంశెట్టి వెంకటరమయ్య, మాదిరెడ్డి కన్నయ్య, యర్రంశెట్టి మహంకాళి, కోటికలపూడి రామానుజమ్మ గారలు. శ్రీ యర్రంశెట్టి కృష్ణమూర్తి, (అధ్యక్షుడు) మావులేటి సీతారామరాజు (ఉపాధ్యక్షుడు.)

నడిగూడెం ఫిర్కా గ్రామోద్యోగుల నిర్ణయం

జగ్గయ్యపేట, జూన్ 20: నడిగూడెం ఫిర్కా గ్రామోద్యోగుల సమావేశం నిన్న జరిగింది. అదనపు లెఖ్ఖలను వ్రాయరాదని, మామూలు పని మాత్రం చేయాలని నిశ్చయించారు. రాష్ట్ర సంఘం తీసుకునే చర్యలను ఆమోదించాలని గ్రామోద్యోగులను కోరారు. కార్యదర్శి సమర్పించిన నివేదికను అధికారులకు అందజేసి సంప్రతించాలని నిశ్చయించారు.

మురికిపేటల బాగుకు రు.9 లక్షలు

కర్నూలు పురపాలక సంఘం విజ్ఞప్తి

కర్నూలు, జూన్ 23: ఈ పట్టణంలోని మురికిపేటలను బాగుచేయించేందుకుగాను పంచవర్ష ప్రణాళిక క్రిందలో రు 9 లక్షలు మంజూరు చేయించమని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న సాయంకాలం జరిగిన సమావేశములో స్థానిక పురపాలకసంఘం తీర్మానించింది. సమావేశానికి శ్రీ ఎన్. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు.

హరిజనులకూ ఇతరులకూ ఇతర ప్రత్యేకి నివేశనస్థలాలను సేకరించి మురికిపేటలను బాగుచేయించమని పురపాలక సంఘాన్ని కోరుతూ ప్రభుత్వం 1954లో ఉత్తరువులు ఇచ్చారు. ఆ ఉత్తరువు 'ఏ' తరగతి పేరాల పరిపాలన 120 ఎకరాల స్థలాన్ని సేకరించమని, జిల్లా కలెక్టరును కోరుతూ, మురికిపేటలను బాగుచేయించే పనికి అప్పు, ధన సహాయం ఇవ్వమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ పురపాలక సంఘం తీర్మానించింది.

డబ్బు లేదుకనుక ప్రభుత్వం అప్పటికి ఆ ఆలోచన విరమించారు. మురికిపేటలను బాగుచేయించే పథకంలో కొంచెం కొంచెం ఏటేటా అమలు జరపడానికి వీలుగా దీన్ని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చమని ప్రభుత్వాన్ని కోరుతూ పురపాలకసంఘం నిన్న తీర్మానించింది.

తుంగభద్ర నీటి సప్లయి అభివృద్ధి ఖర్చు రు 75,400 మంజూరు చేయమని మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ పథకం ఖర్చులో సగం పురపాలక సంఘం భరించి మిగతా సగం అప్పుగా ఇవ్వమని దరఖాస్తు పెట్టుకోమని పురపాలక సంఘానికి ప్రభుత్వం లోగడ తెలియచేసింది. ఈ షరతుకు పురపాలక సంఘం అంగీకరించక పోయినా సగం ఖర్చు వారివద్దనుంచి రాబడామని కూడా ప్రభుత్వం వివరం చేశారు. ఆ ఉత్తరువుల దృష్ట్యా ఇప్పుడు పైన వివరించినట్లు పురపాలక సంఘం తీర్మానించింది.

ఇటీవల ఎక్కువ వసూలైన నీటిపన్ను 1956 ఏప్రిల్ మొదటి తేదీనుంచి కాక 1956 సెప్టెంబరు మొదటి తేదీనుంచి అమలులోకి రావాలని నిర్ణయించారు.

కర్నూలు విద్యుచ్ఛక్తి సప్లయి సంస్థను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందుకు రు 1 లక్ష 84 వే 676 పరిహారంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. అయితే ఇందులో నాలుగింట మూడు వంతుల సొమ్ము, 1954 విద్యుచ్ఛక్తి సప్లయి స్వాధీనం చట్టం ప్రకారం మినహాయించవలసిన మొత్తం ... కనుక పరిహారం మేమీ ఇవ్వనక్కరలేదని ప్రభుత్వం నిర్ణయించారు. చట్టం ప్రకారం ఈ పరిహారం అంగీకారమైనట్టు పురపాలక సంఘం చేత తీర్మానించేయించి ప్రతిని తమకు పంపించమని కమీషనరును ప్రభుత్వంకోరారు. ఈ వ్యవహారంలో పురపాలక సంఘం న్యాయవాది ఇట్లా అభిప్రాయమిచ్చారు. "పురపాలక సంఘానికీ, ప్రభుత్వానికీ మధ్య జరిగిన ఒప్పందం ఈ వ్యవహారానికి ప్రాతిపదిక. 1954 విద్యుచ్ఛక్తి సప్లయిసంస్థల స్వాధీనం చట్టానికి ఆ చట్టం విరుద్ధం అనడానికి వీలులేదు. 1934 చట్టం ఈ సందర్భంలో వర్తించదు. ఒప్పందం బడికి ఇంకా చెల్లుతుంది. కనుక దాని ప్రాతిపదికపై పరిహారం ఇవ్వమని ప్రభుత్వాన్ని పురపాలక సంఘం కోరవచ్చు."

మరి 60 గ్రామాలకు పంచాయతీలు

కర్నూలు, జూన్ 23: రాష్ట్రంలో మరి 60 గ్రామాలకు పంచాయతీలను ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చారు. జిల్లాలవారీ వివరాలు: చిత్తూరుజిల్లా: కోనితినేరి, సదాశివపురం, మంగసెలూరు, చీకటిపల్లి, చెనెల్ల, పెదూరు, పడింపల్లి, శేగదిన్నెపల్లి, మగోంద్రం, తింటిగానిపల్లి, అదిలక్ష్మమ్మపురం, లక్ష్మమ్మపురం, గాజులపెట్నూరు, గుడ్లనాయనపల్లి, అగరం, బంగారెడ్డిపల్లి, కమ్మపల్లి, కోటివంకటాపురం, సిద్ధిరెడ్డిపల్లి, ఓ. శృంగారపల్లి, మొగ్గరాలపల్లి, కృష్ణజమ్మపురం, 114 గొల్లపల్లి, చీలపల్లి, తేనెపల్లి, 13 గొల్లపల్లి, కొత్తపల్లి, పంచపల్లి కువ్వకల్లు, రామభద్రాపురం, పళ్ళం, చింతలపాలెం, అద్దమళ్ల, కుమ్మరవాఢం కొలతురూరు, గొంగివారిపల్లి, కంభిమువారిపల్లి, కాటిగుంటపాల్యం, తిమ్మనాయనిపల్లి, అకనంబట్టు, 21 ఒడ్డెపల్లి, మంటికృష్ణాపురం, నరగల్లూరు, పెరుమాళ్ళకండిగ, రాగిమానిపెంట, 12 12రామాపురం, అత్మకూరు, తిమ్మాయపల్లి, 46 కొత్తపల్లి, మహాదేవమంగళం. కృష్ణంపల్లి, అనపల్లి, పాతివెంకటాపురం, పెరకూరు గ్రామాలు.

నెల్లూరు జిల్లా: శ్రోత్రియం విలుకానిపల్లి, వెంకనపాలెం, కందమూరు గ్రామాలు.

శ్రీ విరూపాక్షప్ప

ఖమ్మంమెట్టు, జూన్ 18: ఉపమంత్రి శ్రీ విరూపాక్షప్ప ఈ నెల 23 నుంచీ ఖమ్మంజిల్లాలో పర్యటిస్తారు. వైరా మొదలైన ప్రాంతాలలో జాతీయ విస్తరణ కేంద్రాలలో నిర్వహించదలచిన కుటీర పరిశ్రమలకు వీరు ప్రారంభోత్సవాలు జరుపుతారు. (స్వ. వి.)

రాగి తీగెల దొంగతనం

జోలకంపాడులో నలుగురి అరెస్టు

మంగళగిరి, జూన్ 20: సంబూరు రైలు స్టేషన్ దగ్గర నిర్మిస్తున్న ఆకాశవాణి కేంద్రానికి విజయవాడ నుండి సంబంధం కలిపేందుకు భూగర్భములో అమర్చనిమిత్తం జోలకంపాడు వద్ద వుంచిన రాగితీగెలను దొంగలు దొంగిలించారు. ఆ గ్రామంలో రాగితీగెలను కరిగిస్తున్న 4 గురిని అరెస్టు చేశారు. ఆ తీగెలను స్వాధీనపరచుకున్నారు.

గుళ్ళో లింగాన్ని మింగేవారు

యర్రబాలెం గ్రామములో యిటీవల వేణుగోపాలస్వామివారి దేవాలయంలోని పుణ్య విగ్రహములు, తదితర బంగారు, వెండివస్తువులు దొంగలించారు. దర్యాప్తు జరుగుతున్నది.

నరసాపురం

నరసాపురం, జూన్ 18: రాజోలు తాలూకా సఖినేటిపల్లి గ్రామంలో దండు ఉప్మాకరాజుగారి యింట్లో 18వ తేదీ అర్థరాత్రి దొంగలు పడి సుమారు రు. 1900 లు రొఖ్ఖం, రు. 500 లు నగలు దోచుకున్నారు. కొంత వెండి సామగ్రిని ఇక్కడ బజారులో ఒక మార్వాడీకొట్టులో అమ్మినటుల అనుమానించి రాజోలు సర్కిలు యిన్‌స్పెక్టరు శ్రీ యర్రమిల్లి రామచంద్రరావు రాజోలు సబ్‌యిన్‌స్పెక్టరు, సోదాచేసి సొత్తునే కాకుండా దొంగలనుకూడ పట్టుకున్నారు. దర్యాప్తు సాగుతున్నది.

నెల్లూరు తపాల సిబ్బంది సంఘం

నెల్లూరు, జూన్ 19. తపాల శాఖ పాలవతరగతి సిబ్బందిసంఘ ద్వితీయ వార్షికోత్సవం నిన్న శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

శ్రీ వి. యం. రెడ్డి సభను ప్రారంభిస్తూ సంఘంలో ఐక్యత ఆవశ్యకత వివరించారు. పనివారల యిబ్బందుల నివారణకు కృషి జరగగలదని హామీ ఇచ్చారు. శ్రీయుతులు పి. వి. సుబ్బారెడ్డి, జి. వెంకటేశ్వర్లు, యం. యస్. రాఘవన్ ప్రసంగించారు. సత్తార్ బృందం పాటకచ్చేరి చేశారు. నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు - శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డి, ఉపాధ్యక్షులు - శ్రీయుతులు కోట వెంకటరంగం, పి. వి. సుబ్బారెడ్డి, జి. వెంకటేశ్వర్లు, యం. నారాయణస్వామి, కార్యదర్శి - శ్రీ పి. వి. సుబ్బయ్య, సహాయ కార్యదర్శులు— శ్రీయుతులు ఆర్. దొరస్వామి రెడ్డి, సైమన్, యస్. గోవిందరాజులు, ఎం. శ్రీరాములు, యస్. గౌస్ ఖాన్, ప్రచారక కార్యదర్శులు - శ్రీ ఆర్. రంగనాధం, శ్రీ కె. యం. కృపారావు, కోశాధికారి - శ్రీ టి. కె. సుబ్రహ్మణ్యం, సహాయ కోశాధికారి - శ్రీ యం. రాజగోపాల్, రాష్ట్ర సంఘసభ్యుడు శ్రీ పి. వెంకయ్య, ఆడిటరు - శ్రీ యస్. రామకృష్ణయ్య.

వెనుకబడినజాతుల అభివృద్ధిమార్గం

శ్రీ రంగారావు సంఘానికి కొన్ని సూచనలు

అనంతపురం, జూన్ 22: వెనుకబడిన జాతుల అభివృద్ధికి అవలంబించదగిన కార్యక్రమాల విషయం పరిశీలించేందుకు, శ్రీ జి. రంగారావు సంఘం నిన్న యిక్కడికివచ్చి, వెనుకబడిన జాతుల ప్రతినిధులతో సంప్రదించారు.

సంప్రదింపుల సందర్భంలో, వెనుకబడినజాతుల ప్రతినిధులు యీ దిగువ సూచనలు చేశారు.

వెనుకబడినజాతుల అభివృద్ధికై తగినంత ద్రవ్యంతో ఒక అధికార సంఘాన్ని నియమించాలి; వ్యవసాయాది వృత్తులను సహకార సంఘముల ద్వారా జరిపించి వారికి తగిన ధనసహాయం చేయాలి; విద్యార్థులకు ఉచితముగా భోజనవసతి, నిర్బంధంగా విద్య నేర్పించే ఇదుపాయం ఏర్పాటు చేయాలి; సాంఘిక దురాచారములు మాన్పించుటకు ఒక ప్రచారసంఘాన్ని ఏర్పాటుచేయాలి; వ్యవసాయ భూమి, నివేశనస్థలాలు ఇప్పించాలి; చెప్పులు కుట్టుట, తాళ్లుపేనుట మొదలైన వృత్తులు నేర్పించాలి; సెటిల్ బలిజలను వెనుకబడినజాతుల జాబితాలో చేర్చాలి; నీరుపీకొరిలకు ఒకవలస ఏర్పాటుచేసి వారికి వృత్తివిద్య నేర్పాలి.

ఈ సంఘం తమ విచారణ పూర్తి చేసి జూలైలో తమ సిఫార్సులను ప్రభుత్వానికి పంపుదామని అధ్యక్షుడు శ్రీ రంగారావు చెప్పారు.

సారా నేరాలు

మంగళగిరి, జూన్ 25: పోలీస్ సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ యం. వెంకటేశ్వరరావు సిబ్బందితో యిటీవల నిడమర్రు సంబూరు, చినకాకాని, మంగళగిరి, వడ్డేశ్వరం, కృష్ణాయపాలెం, మందడం, తాళ్ళాయపాలెం, గ్రామములమీద దాడులుజరిపి సారా తయారుచేస్తున్న 11 బట్టీలను, 25 గాలనుల సారా, వెయ్యి గాలనుల పూటసారా స్వాధీన పర్చుకున్నారు. మొత్తం 26 మందిని అరెస్టుచేశారు.

చేనేత వస్త్ర వ్యాపారులు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

గుడివాడ, జూన్ 21: జిల్లా చేనేత వస్త్రోత్పత్తి వ్యాపారుల సమావేశం శ్రీ ముసగల ముంగయ్య అధ్యక్షతన మోటూరులో జరిగింది. ప్రభుత్వం స్థాపించదలచుకున్న ఆర్థిక సహాయ సంస్థలో ప్రాతినిధ్యం యివ్వాలనీ, నెప్పుడిధి నుంచి సహకార సంఘాలతో పాటు ఉత్పత్తి వ్యాపారస్థులకు కూడా సౌకర్యం కలిగించాలని అభ్యర్థించారు. శ్రీ నాగుల గురుపాదం వందన సమర్పించారు.

బందరులో పౌర సౌకర్యాలు

బందరు, జూన్ 22: పురపాలక సంఘ సమావేశం నిన్న శ్రీ కె. నరసింహారావు అధ్యక్షతన జరిగింది. టీకాల మందులు, ఇంజెక్షన్లు భద్రపరిచేందుకు ఒక చల్లబరిచే యంత్రాన్ని కొనడానికి రు. 8 వేలు మంజూరు చేశారు. వాటర్ వర్క్సు సూపరింటెండెంట్, డ్రాఫ్ట్స్‌మన్, ఉద్యోగాల స్థాయిని పెంచాలని నిశ్చయించారు. అచ్చుయంత్రం నడిపేందుకు శ్రీ యం. శేషాచలం అనే ముద్రణాలయాధిపతికి 5 హెచ్. పి. విద్యుచ్ఛక్తి మోటారును పెట్టుకోవడానికి అనుమతించారు.

8వ వార్డులో తమకు ఇళ్ళ స్థలం మంజూరు చేయాలని శ్రీ చిట్టా రామ శేషయ్య దాఖలు చేసిన దరఖాస్తును పట్టణ విస్తరణ అభివృద్ధి సంఘానికి పంపారు. 2, 8, వార్డుల ప్రజల సౌకర్యార్థం మూత్రశాలలను ... నిర్మించాలన్న ప్రతిపాదనను జిల్లా కలెక్టరుకు సిఫార్సు చేశారు. ఆక్షేపణ లేని 19 ఆక్రమణలను మంజూరు చేయాలని కలెక్టరుకు సిఫార్సు చేశారు. వీధులలో విద్యుద్దీపాల నిమిత్తం రు 19870 మంజూరు చేశారు. దేశాయిపేట ప్రాథమికోన్నత పాఠశాలలను క్రమేపీ ప్రాతిపదిక పాఠశాలలుగా రూపొందించాలని తీర్మానించారు.

కూర్మాం గ్రామంలో శిక్షణ శిబిరం

శ్రీకాకుళం, జూన్ 20: కూర్మాం గ్రామంలో ఈ నెల 18వ తేదీన గ్రామ నాయకుల శిక్షణ శిబిరం మూడు రోజులు జరిగింది. జిల్లాకలెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ వీరాస్వామినాయుడు శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా ప్రణాళికలశాఖ అధికారి శ్రీ ఎం. వి. ఎస్. సుబ్రహ్మణ్యం, అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ పాపారావు ప్రసంగించారు.



మీ డీసెలు చక్కగా శుభ్రపరచబడుతుంది. సాధారణ ల్యూబ్రికెంటు నూనెలకు కార్బన్ మష్టులను అరికట్టే గుణము లేదు. కాబట్టి అవి ఇంజనులను శుభ్రంగా వుంచలేవు. మష్టులు చేరనీయక తేల్చివుంచే గుణముగల ప్రత్యేక పదార్థములు షెల్ రొటెల్లా నూనెలో చేరియున్నందువల్ల అది త్వరగా మురికియై నల్ల బడుతుంది.

అలా నలుపెక్కడం వల్ల నూనెను మార్చవలెనని అర్థంకాదు. ఇంజను శక్తిని తగ్గించి వృధాగా అరుగుదల కలిగించే హానికరమైన మష్టులను ముఖ్యభాగాలలో చేరనీయక తేల్చి వుంచి షెల్ రొటెల్లా నూనె తనపనిని చక్కగా నెరవేరిస్తుందని అది తెలుపుతుంది.

మీ ఇంజనుకు తగిన ప్రత్యేకరకం షెల్ రొటెల్లా నూనె ప్రతి షెల్, బి.ఓ.సి. హైస్పీడు డీసెలు ఆయిల్ ఫిల్లింగు స్టేషనులోనూ గలదు. కాబట్టి రొటెల్లానే వాడండి... తక్కువఖర్చుతో మీ డీసెలు నుండి ఎక్కువలాభం పొందండి.

రొటెల్లా వల్ల మీకు కలిగే లాభాలు :—

1. మీ ఇంజను అతి శుభ్రంగా వుంచుతుంది.
2. హానికరమైన మష్టులను, "స్లడ్జి" ని తగ్గిస్తుంది.
3. అరుగుదలన్నూ, లోహభాగాలు చెడిపోవడమున్నూ కాకుండ కాపాడుతుంది.
4. సాఫీ నడకను, ఇంజను జీవితమును పెంచుతుంది.
5. తరుచుగా విడిభాగాలు మార్చడం, ఓవర్హాల చేయడం తగ్గిస్తుంది.
6. తక్కువ నూనె వాడకం... అందుమూలంగా పరిరక్షణ ఖర్చులు తగ్గిస్తుంది.

డీసెల్ ఇంజనులకు తగినది షెల్ రొటెల్లా నూనె



పరిశ్రమలలో అణుశక్తి

అమెరికాతో ఆస్ట్రేలియా ఒప్పందం

వాషింగ్టన్ జూన్ 22: అణుశక్తిని పరిశ్రమలకు వినియోగించటాన్ని గురించి అమెరికాతో ఆస్ట్రేలియా ఒప్పందం చేసికొంది. ఈ ఒప్పందం ప్రకారం ఆస్ట్రేలియాకు పదకొండు వందలయురేనియం అమెరికా సరఫరా చేస్తుంది. అణుశక్తిని పరిశ్రమలలో ఉపయోగించే కొన్ని రహస్యాలను కూడా అమెరికా తెలియజేస్తుంది.



గుండె దగ్గు శమనమునకు పెప్సును సేవించుడు

దగ్గు, జలుబు, గొంతు నొప్పులు, శొమ్మపడిసెము, ఇన్ఫ్లుయంజ, ప్రమాదకరములు, పెప్సుతో మనిషిని కపమును తొలగించి వేయుడు. పెప్సులోని శమనకర ఔషధ సారము, త్వరగా దగ్గుంచు అవును, మంటతో గూడిన శొపును రహిత మొనర్చును, ప్రమాదకర క్రిములను చంపును ఆపిరి తిత్తులను గొంతును శమనపర్చును. డాక్టర్లు పెప్సును సిఫారసు చేసియున్నారు. పిన్నలు పెద్దలు కూడ సేవించ వచ్చును, ఇందు హానికర ఓషధుల లేవు.



PEPS
పెప్స్
గొంతు మరియు గుండెం అంటువిరోధక బిళ్లలు. FPY-42-TEL

పోల్ ఏజెంట్లు దాదా & కంపెనీ, 86, సైదప్పనాయక్ వీధి, మద్రాసు-8.

మార్గో సబ్బుకు రెండు ముఖ్య గుణాలు- శుభ్రపరచును ఉపశమించును

మార్గో సబ్బు శాస్త్రయుక్తంగా వేపనూనెతో తయారు చేయబడింది. శుభ్రకరము ఆరోగ్యకరము అగు గుణములతో బాటు అహ్లాదకరమగు సన్నని పరిమళము స్నానానంతరము ప్రభాతోత్తేజమును కలిగించును.

మార్గో సబ్బు

కలకత్తా కెమికల్ తయారీ

హెడ్ ఆఫీసు: 35, పండితీయ రోడ్డు, కలకత్తా-29. దక్షిణభారతశాఖ: 3/149, బ్రాడ్వే, మద్రాసు 1

శ్రీ కృశ్చేవ్ నివేదిక - 6

ఇందుకా మేము విప్లవంలో పాల్గొన్నది అని పెద్ద నాయకుల అరణ్యరోదనం

స్టాలిన్ తాబేదార్ల రక్తపిపాస మూలంగా ఒప్పుకోళ్లు

ఇప్పుడు కేంద్ర సంఘం స్టాలిన్ బనాయించిన, బనాయింప జేసిన ఈ కేసుల్లో కొన్నింటిని పరిశీలించింది. స్టాలిన్ "గూఢచారులుగాను" "విధ్వంసకులుగాను" ఆరోపణలు చేసి శిక్షలు విధించి, కనిముసంగిన కొంతమంది కేసుల స్వరూపం ఎటువంటిదో పరిశీలన చేసింది. పరిశీలన చెయ్యగా ఈ కేసులన్నీ కట్టి బనాయింపు కేసులని, సృష్టింపు కేసులని తేలిపోయింది. వీళ్లందరిదగ్గరనుంచి వాళ్లను తిన్ని "ఒప్పుకోలు"లు పుచ్చుకున్నాడు. తిన్నించి పుచ్చుకున్నాడు. అతిన్నడం సామాన్యంగా కాదు. చిత్రవధ చేసినట్లు వారిని బాధపెట్టాడు. అమానుషంగాను, క్రూరంగాను ఈ "ఒప్పుకోలు"లు ఇచ్చేదాకా హింసించాడు. ఇవన్నీ ఇప్పుడు కేంద్ర సంఘం పరిశీలనలో తేలాయి.

స్టాలిన్ ఈ పనులు చేసిన నాడు పొలిట్ బ్యూరోలో సభ్యులుగా వున్న కొందరు ఇంకా బ్రతికే వున్నారు. వారు చెబుతున్నదాన్ని బట్టి అప్పుడు అభియుక్తులయిన వారు ఇచ్చిన స్టేటుమెంట్లను ఎప్పుడు స్టాలిన్ పొలిట్ బ్యూరో సభ్యులకు చూపించలేదు. ఈ అభియుక్తులంతా బాధలు పడలేక ముందు "ఒప్పుకోలు"లు ఇచ్చి తర్వాత న్యాయస్థానాలలో వాటిని ఉపసంహరించుకొని, అసలు సంగతులన్నీ చెప్పివేశారు. ఆ చెప్పిన సంగతులను గూడా స్టాలిన్ ఎప్పుడు ఈ పొలిట్ బ్యూరో సభ్యులకుగాని, కేంద్ర సంఘం సభ్యులకుగాని చూపించలేదు. న్యాయస్థానాలలో ఇట్లా అభియుక్తులయినవారంతా ఇట్లాగే చెప్పారు. ఆ చెప్పిన సంగతులు స్టాలిన్‌కు తెలియకుండా వుండేందుకు వీల్లేదు.

ఇటువంటి సృష్టింపు కేసులను, దొంగకేసులను కేంద్ర సంఘం పార్టీ మహాసభ ముందు వుంచదలచుకుంది. ముఖ్యంగా 17వ పార్టీ మహాసభలో ఎన్నికయిన కేంద్ర సంఘం సభ్యుల మీద స్టాలిన్ ఇట్లా బనాయించిన కేసులను ఈ మహాసభ ముందు వుంచదలచుకుంది.

వేటి దుర్మార్గం

ఇటువంటి కేసుల్లో మకుటాయమానమైనటువంటిది రాబర్ట్-ఎల్ ఐఖే కేసు. 1905 నుంచి ఈయన పార్టీలో సభ్యుడుగా వున్నాడు (రష్యా కమ్యూనిస్టు పార్టీ నాయకులలో ఒకడు. పొలిట్ బ్యూరో సభ్యుడు. స్టాలిన్ 1938లో ఇతణ్ణి అరెస్టు చేయించాడు. 1940లో ఉరితీశాడు.) కామ్రేడ్ ఐఖే పార్టీకోసము, ప్రభుత్వంకోసము గట్టిగా పని చేసిన ప్రసిద్ధులలో ఒకడు. ఇతనిమీద స్టాలిన్ బనాయించిన కేసు అంతా అబద్ధాల పుట్ట. సోవియట్ సామ్యవాద సూత్రాల నన్నింటిని ఇక్కడ స్టాలిన్ నీచంగా అతిక్రమించివేశాడు. 1938 ఏప్రిల్ 29వ తేదీనాడు స్టాలిన్ కామ్రేడ్ ఐఖేను అక్రిరకరమైన ఆరోపణమీద అరెస్టు చేయించాడు. మరి ఈ అరెస్టు చేయడానికి యు. ఎస్. ఎస్. ఆర్. ప్రాసిక్యూటర్ అనుమతి దాన్ని గూడా పుచ్చుకోలేదు. అతనికి అసలు ఈ అరెస్టు జరిగినట్లే తెలియదు. కాని ఈ అరెస్టు జరిగిన 15 నెలలకు ఈ ప్రాసిక్యూటర్ ఉత్తర్వు అంటూ ఒకటి పుట్టింది. కామ్రేడ్ ఐఖే విషయంలో జరిగిన ఈ పని మన సోవియట్ ధర్మసూత్రాలకు, సోషలిస్టు న్యాయసూత్రాలకు పూర్తిగా విరుద్ధమైంది. చెయ్యాలని అతని మీద ఈ దుష్టమైన అబద్ధపు ఆరోపణలు చేసి స్టాలిన్ అతణ్ణి హింసించాడు; చంపాడు.

కామ్రేడ్ ఐఖేను స్టాలిన్ ఎటువంటి బాధలు పెట్టించాడంటే, ఇంకా ఓదారణ ఎంతో కాలానికి జరుగుతుండగానే, అతని దగ్గరనుంచి "ఒప్పుకోలు" సంపాయించాడు. అతనిమీద ఆరోపణలను పరిశోధించడానికిగాను నియమితులైన న్యాయమూర్తులు ఈ "ఒప్పుకోలు" సాధించారు. ఇందులో వారు అతిక్షేగాక, ఇంకా చాలామంది పెద్ద కమ్యూనిస్టులను గూడా ఇరికించారు. ఇరికించి అతిణ్ణి తిన్ని సంతకం చేయించుకున్నారు.

ఇందుకోసమా విప్లవం!

1939 అక్టోబరు 1వ తేదీనాడు స్టాలిన్‌కు ఒక ఉత్తరం వ్రాసుకున్నాడు. అందులో తనమీద చేసిన ఆరోపణలను అన్నింటిని తిరస్కరించాడు. తనకేసును సరిగ్గా పరిశీలించవలసిందని ఆయన స్టాలిన్‌ను కోరాడు. అతని ఈ ఉత్తరంలో ఇట్లా వుంది: "నేను ఏ ప్రభుత్వం స్థాపనకు, శ్రేయస్సుకు, పోరాటం సాగించానో, ఆ ప్రభుత్వం జైలులోనే మ్రగ్గడంకన్నా దైన్యం ఇంకొకటిలేదు."

1939 అక్టోబరు 27వ తారీఖునాడు కామ్రేడ్ ఐఖే, స్టాలిన్‌కు ఇంకో ఉత్తరం వ్రాశాడు. అది ఇంకా వుంది. ఇందులో ఆయన స్టాలిన్ తనమీద బనాయించిన అన్ని ఆరోపణలను తర్కశుద్ధంగా, తచ్చితంగా పూర్వపక్షం చేసివేశాడు. ఇది అంతా పార్టీలో దాక్కుంటున్న ట్రాట్స్కీయిట్ల పనిగా కన్పిస్తున్నదని, పశ్చిమ సైబీరియా క్రాయ్ పార్టీ సంఘం ప్రథమ కార్యదర్శిగా నేను ఈ ట్రాట్స్కీయిట్లమీద సాగించిన నిరంతర పోరాటానికి ఇది ప్రతిచర్యగా కన్పిస్తున్నదని, పరిశోధకుల న్యాయమూర్తులుగూడా అసలు విషయాలను వక్రీకరించడం అన్నదిగూడా ఇందులో వున్నదని, వ్రాశాడు. ఐఖే ఈ ఉత్తరం ఇట్లా వుంది:

నూరోవంతు దోషం కూడా చేయలేదు

"ఈ సంవత్సరం అక్టోబరు 25వ తారీఖున నాకేసులో పరిశోధన పూర్తి అయినట్లు విన్నాను. పరిశోధకులయిన న్యాయమూర్తులు చెప్పారు. వారు ఏమి పరిశోధన చేసిందిగూడా నాకు ఇచ్చారు. ఇందులో నూరోవంతు దోషాన్ని నిజంగా నేను చేసివున్నా, నీకు ఈ ఉత్తరాన్ని వ్రాసేవాణ్ణికాదు. ఇప్పుడు నేను చేసినట్లు చెబుతున్న నేరాలలో ఒక్కటిగూడా నేను చెయ్యలేదు. నా హృదయం నిష్కల్మషమైంది. నేను ఏ తప్పు ఎరుగను. ఏదో పము నాలో లేదు. జీవితంలో ఇంతవరకు ఎప్పుడు నేను నీతో అబద్ధం ఆడిందిలేదు. ఇప్పుడు నన్ను శిక్షకానికి పంపిస్తున్నారు. అందువల్ల అబద్ధం ఆడవలసిన అవసరం అసలు లేదు. నామీద బనాయించిన ఈ కేసంతా అబద్ధాల పుట్టం. అక్రమజంజాటం. ఇందులో విప్లవ న్యాయసూత్రాల ప్రాతిపదిక అంతా అతిక్రమించబడింది.

"నేను ఇచ్చినట్లు ఇందులో వున్న "ఒప్పుకోళ్లు" అన్నీ వట్టి అసంబద్ధంగా వున్నాయి. అందులో అఖిల యూనియన్ కేంద్ర సంఘాన్నిగూర్చి గూడా అభాండాలు కొన్ని వున్నాయి. అట్లాగే మంత్రిమండలి మీదగూడా కొన్ని అభాండాలు వున్నాయి. ఈ కేంద్ర సంఘంచేసిన తీర్మానాలను, మంత్రి మండలి తీర్మానాలను నేను ఏదో ప్రోద్బలంచేసి చేయించినట్లు, అందువల్ల అవి విప్లవ వ్యతిరేకమైన చర్యలు అయినట్లు ఈ పరిశోధకులు నాకు ఇచ్చిన కనికెలలో వుంది. ఇది ఎట్లా సాగనుకుంది. వాటితో నాకు ఎట్టి సంబంధము లేదు. అదీ గాక అవి సరియైన తీర్మానాలు.

స్టాలిన్ తాబేదార్ల రక్తపిపాస

"నా జీవితంలో ఒక్కటే గొప్ప తప్పు చేశాను. పార్టీయందుగాని, నీయందుగాని, అది ఒక్కటే నేను చేసినతప్పు. అది ఏమిటి అంటావు? అది ఇది. నేను విప్లవ వ్యతిరేకమైన పనులు చేశానని ఒప్పుకోవడం. అది ఇట్లా జరిగింది: ఉషకోవ్, నికోలెయెవ్‌లు నన్ను యమబాధలు పెట్టారు. చిత్ర చిత్రమైన హింసలకు గురిచేశారు. నేను భరించలేక పోయినాను. ముఖ్యంగా ఉషకోవ్ పరమ దుర్మార్గుడు. వాడు నన్ను పెట్టిన హింస ఘోరమైనట్టిది. వీళ్లు నన్ను తన్నగా, తన్నగా నా బొమికలు విరిగాయి. వైద్యం చేయించారుగాని, అవి సరిగ్గా అతుక్కోలేదు. ఇది ఉషకోవ్‌కు తెలుసు. ఈ "ఒప్పుకోలు"ను సాధించడంకోసం ఆ విరిగిన బొమికలు ఏ ప్రక్క వున్నాయో, ఆ ప్రక్కను తన్ని మహాబాధ పెట్టాడు. ఆ బాధలు నేను పడలేక పోయినాను. అందువల్ల నన్ను నేనేగాక, మరి కొంతమంది కామ్రేడ్లను గూడా ఇందులో ఇరికించి వాళ్లను తెచ్చి "ఒప్పుకోలు" మీద సంతకం పెట్టాను.

"ఈ ఒప్పుకోలులో చాలాభాగం ఉషకోవ్ చెప్పగా వ్రాశాను. అందులో వున్నదంతా అతను చెప్పిందే. అందులో అతను చెప్పింది కొంత పశ్చిమ సైబీరియాలో ఎన్. కె. వి. డి. వ్యవహారాలను గురించి కొంత వుంది. అది నేనుసొంతంగా వ్రాశాను. అందుకు బాధ్యత అంతా నాదే. ఈ "ఒప్పుకోలు"లో ఒక దానికి ఒక దానికి పొసగని సందర్భాలు కన్పించినప్పుడు, దాన్ని ఉషకోవ్ తిరుగ వ్రాసుకువచ్చి, తిరుగా సంతకాలు చేయించుకున్నాడు. కామ్రేడ్ రూఖీమోవిచ్ విషయంలో గూడా అంతా ఇట్లాగే జరిగింది. ఇతను ముందుగా రిజర్వ్ ప్రాంతం సభ్యుడుగా నియమించబడినాడు. తర్వాత నాతో చెప్పకుండానే అతణ్ణి అక్కడినుంచి తొలగించారు. రిజర్వ్ ప్రాంతం అధికారి విషయంలో గూడా ఇట్లాగే జరిగింది. 1935లో బిఖరిన్ ఈ పదవిని సృష్టించినట్లు భావించి ఈ పని చేశారు. మొదట నా పేరు ఇందులో వ్రాశాను. మెజ్లావుక్ పేరును గూడా చేర్చుకున్నారు. ఇటువంటివే చాలా జరిగాయి.

పెద్దలను ఇరికించారు

"నాయీకేసును పరిశీలించవలసిందని విచారించవలసిందని నిన్ను అర్థించడం లేదు. నేను అట్లా కోరను. అట్లా జీవించడం నాకు ఎప్పుడూ లేదు. నన్ను వదిలిపెట్టవలసిందని అంటకన్నా కోరను. కాని నాయీ "ఒప్పుకోలు"లో చాలామంది పెద్దలు ఇరికిపోయారు. ఈ దుర్మార్గం వారినిగూడా పాములాగా చుట్టుకుపోతోంది. అది ఎట్లా చుట్టుకుంది బయటపెట్టడం కోసమే ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. నా నీచత్వంవల్ల అతిక్రూరమైన నైచ్యంవల్ల ఈపనిజరుగుతోంది. నేను పార్టీకి, నీకు, ఎప్పుడు ద్రోహం చెయ్యలేదు. నేను చచ్చిపోతున్నాను. ఎందుకు నేను ఇట్లా చచ్చిపోతున్నదీ నాకు తెలుసు. ప్రజల విరోధులు, పార్టీవిరోధులు చేస్తున్న నీచమైన ఈపనికి నేను బలిఅయిపోతున్నాను. వారే నామీద అసహ్యమైన ఈ ఆరోపణలు, ఈకేసు బనాయించారు."

ఇటువంటి ఉత్తరం వచ్చినప్పుడు విధిగా దానిని స్టాలిన్ కేంద్రసంఘం ముందు పెట్టాలి. దాన్ని ఆ సంఘం విచారించాలి. అపని స్టాలిన్ చెయ్యలేదు. పైగా దాన్ని బెరియాకి పంపించాడు. ఈలోగా కామ్రేడ్ ఐఖేను ఎన్నిబాధలు పెట్టాలో అన్నిబాధలు పెట్టాడు.

1940 ఫిబ్రవరి 2వ తేదీనాడు కామ్రేడ్ ఐఖేను కోర్టులో హాజరుపరిచారు. ఇక్కడ ఆయన తప్పుచేసినట్లు ఒప్పుకోలేదు. ఇట్లా చెప్పాడు:

"ఇప్పుడు ఈపరిశోధకులు నా "ఒప్పుకోళ్లు" అని మీముందు వుంచారే, వాటిల్లో ఒక్కటిగూడా నేను వ్రాసిందికాదు. అందులో ఒక్క సంతకం మాత్రమే నాది. అదిగూడా తన్నగా, తన్నగా బాధపడలేక పెట్టాను. ఈ పరిశోధన సాగించిన న్యాయమూర్తి ఒత్తిడిపడలేక సంతకం చేశాను. నన్ను అరెస్టుచేసినదగ్గరనుంచి ఈయన నన్ను పెట్టినబాధలు చెప్పడానికిలేదు. నేను ఇప్పుడు కోర్టువారికి చెప్పదలచుకుంది ఒక్కటే. అది నేను పార్టీకిగాని, స్టాలిన్‌కిగాని ఎప్పుడూ ద్రోహంచెయ్యలేదు. నేను నిరపరాధిని అని కోర్టువారికి చెప్పినట్లే పార్టీకి, స్టాలిన్‌కుగూడా చెబుతున్నాను. నేను ఎప్పుడు కుట్రపన్నడం అన్నంతదోషం చెయ్యలేదు. పార్టీ విధానంఅంటే నాకు విశ్వాసంవుంది. అవిశ్వాసంతోనే చచ్చిపోతాను. నాజీవితంఅంతా పార్టీ విధానాన్ని విశ్వసించాను. అటి [illegible] తోనే కాటికకూడా పోతున్నాను."

1940 ఫిబ్రవరి 4వ తేదీనాడు కామ్రేడ్ ఐఖేను కాల్చి చంపివేశారు. ఇప్పుడు ఈ ఐఖే కేసంతా కట్టిసృష్టి అని ఖచ్చితంగా తేలిపోయింది. అతను చనిపోయినాడు. పార్టీ ఇప్పుడు అతని గౌరవాన్ని తిరిగి నిలబెడుతున్నది.

హిందూపురంలో ఇరుకురోడ్లు

శ్రద్ధ అవసరమని హితవు

కర్నూలు, జూన్ 22: "పట్టణంలో కొన్నిచోట్ల రోడ్లు చాలా ఇరుకుగా ఉన్నవి. వీటిని వెడల్పు చేయించి, డబ్బు ఉన్నంతవరకూ తారువేయించడానికి ప్రయత్నించాలి." అని 1954-55వ సంవత్సరం హిందూపురం పురపాలక సంఘం పరిపాలనా నివేదికను సమీక్షిస్తూ ప్రభుత్వం సలహా చెప్పారు.

సమీక్ష ఇట్లా ఉన్నది: "సమగ్రమైన మురికినీటి కాలవల నిర్మాణ పథకం ఈపట్టణానికి చాలా అవసరం. కంకరరోడ్లు వేయించాలి. పురపాలక సంఘం ఆజమాయిషీలోని సంస్థలకు సొంతి భవనాలను కట్టించాలి. మురికి పేటలను బాగుచేయించాలి. వీటన్నింటికీ కావలసిన డబ్బు సమకూర్చుకొనే మార్గాలను కనిపెట్టాలి. పన్నులను కట్టుదిట్టంగా వసూలు చెయ్యాలి."

"ఇకముందైనా పరిపాలనా నిర్వహణ వ్యవహారాలపట్ల పురపాలక సంఘ సభ్యులు ఎక్కువ శ్రద్ధవహించాలి. మామూలు వీధిదీపాలకు బదులు విద్యుద్దీపాలను ఏర్పాటు చేయించే విషయమై శ్రద్ధవహించాలి."

"ప్రధానమైన కూడలులలో ఎక్కువ కాంతిగల దీపాలను అమర్చాలి. ఆక్రమణలను కనిపెట్టి పరిష్కరించే పని సంతృప్తికరంగా జరగలేదు. ఈ విషయమై వెంటనే శ్రద్ధవహించాలి."

"స్థానికాభివృద్ధి కార్యక్రమాల అవకాశాన్ని వినియోగించుకుని ప్రాథమిక పాఠశాలలకు పురపాలక సంఘం సొంతి భవనాలను కట్టించి ఉండవలసింది. సంవత్సరానికి కొన్ని పాఠశాలల చొప్పునైనా సొంతి భవనాలను కట్టించాలి. సెకండరీ పాఠశాల నిర్వహణ ఖర్చు ఎందుకు ఎక్కువైనదీ దర్యాప్తు జరిపించాలి."

"ఆరోగ్య చట్టం నిబంధనలను ఇళ్ల యజమానులకు వివరించి అవసరమైతే కఠినంగా నిబంధనలను అములు జరిపి ప్రతి ఇంటికీ ఒక పాకీదొడ్డి ఏర్పాటేట్టు చూడాలి."

"పట్టణం మధ్యలో పెద్దకాలవ ఉన్నందువల అంతా మురికిగా ఉంటున్నదని అంటున్నారు. అందువల్ల ఆ కాలవకు మూత కట్టించేపని త్వరగా పూర్తి చేయించాలి."

"మొత్తం రు 2,41,688 కు గాను రు 47,499 బకాయీ ఉన్నది. ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేలోగా ఈ మొత్తమంతా వసూలు చెయ్యడానికి కమీషనరు కృషి చెయ్యాలి."

తిరుపతి మిరాసీదార్లు

తిరుపతి, జూన్ 21: శ్రీ వెంకటేశ్వరస్వామికి భక్తులు ప్రసాదం క్రింద సమర్పించిన దానిలో భాగానికి బదులు కొంత మొత్తాన్ని మిరాసీదార్లకు చెల్లించే ఏర్పాట్లను చేస్తున్నారు. ధర్మకర్తల సంఘం యీవిధంగా నిర్ణయించి వున్నది.

మిరాసీదార్లకీ ర్యాదులమూలంగాను, వారి గ్రామాలను ప్రభుత్వం చట్టరీత్యా స్వాధీనం చేసుకోవడంవల్లను యీ పద్ధతి అవలంబిస్తున్నారు.

ముడి ఖనిజాల ఎగుమతి వ్యాపారం

న్యూఢిల్లీ, జూన్ 22: విదేశాలు కోరిన విధంగా నిర్ణీతకాలానికి నిర్ణీతమైన మొత్తంలో ముడి ఖనిజాలను ఎగుమతిచేసే బాధ్యతను ఇకపైన ప్రభుత్వ వ్యాపారసంస్థ వహిస్తుంది. విదేశ ఎగుమతి వ్యాపారంలో ప్రత్యక్షంగా పాల్గొనేందుకై ఖనిజ వ్యాపారసంస్థలకు భారతప్రభుత్వ విధానం మేరకు కొన్ని పరిమితమైన అవకాశాలు మాత్రమే కల్పిస్తారు. లైసెన్సింగు విధానానికి సంబంధించిన వివరాలు ఆయా కేంద్రాలవద్ద ఎగుమతి వ్యాపార కంట్రోలు అధికారులు త్వరలోనే ప్రకటిస్తారు.

కాశ్మీరులో జనవాక్య సేకరణ

భారతదేశ నిర్ణయం సమితికి తెలియదట

న్యూయార్క్, జూన్ 22: కాశ్మీరులో ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ఐక్యరాజ్య సమితి చేసిన సూచనలతో తమకేమీ నిమిత్తంలేదని భారతప్రభుత్వం తెలియజేయలేదని సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం చేస్తున్నందువల్లనూ, మనీలా, బాగ్దాద్ సైనిక కూటములలో పాకిస్తాన్ చేరినందువల్లనూ, కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయం సేకరించవలసిన అవసరం తీరిపోయిందని శ్రీ నెహ్రూ ఏప్రిల్ 13-న న్యూఢిల్లీలో అన్నారు.

శ్రీ నెహ్రూ చేసిన ఈ ప్రకటనను బట్టి ఐక్యరాజ్య సమితి కాశ్మీర్‌లో ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ఇదివరలో చేసిన సూచనలను రద్దుపరచుకుంటుందా అని ఒకరు అడుగగా "సమితిలో ఏ విభాగం ఈ సూచనలు చేసిందో అదే అవసరమైతే రద్దు చేసుకుంటుంది" అని శ్రీ హామర్ షెల్డు సమాధానం చెప్పారు.

రష్యాలో యెమెన్ రాకుమారుడు

మాస్కో, జూన్ 22: యెమెన్ విదేశాంగ, రక్షణశాఖలమంత్రి అయిన రాకుమారుడు మహమ్మదీ ఎల్. బదరీ రష్యా సందర్శిస్తున్న సందర్భంలో రష్యా ప్రభుత్వం ఇవాళ క్రెమ్లిన్‌లో విందు చేసింది.

విందులో ప్రసంగిస్తూ రష్యా అధ్యక్షులు మార్షల్ వొరోషిలోవ్ యెమెన్ జాతీయ స్వాతంత్ర్య సుస్థిరత కృషిని ప్రశంసించి, ఆ కృషిని రష్యా సమర్థిస్తున్నదని చెప్పారు.

అరేబియా దక్షిణాన బ్రిటన్ అధీనంలోని ఏడెన్‌కు పొరుగులో ఉన్న చిన్న రాజ్యం యెమెన్.

యెమెన్, రష్యాలను మధ్యవ్యాపారాభివృద్ధికి రష్యా ప్రభుత్వంతో యెమెన్ రాకుమారుడు సంప్రదిస్తున్నారు.

ఈజిప్టు రష్యాల మైత్రి

కైరో, జూన్ 22: ఐక్యరాజ్యసమితి నియమావళినీ, బాండుంగ్ సమావేశ మూలసిద్ధాంతాలను ఆధారంగా చేసుకొని ఇవాళ రష్యా ఈజిప్టు దేశాలు పరస్పర సంబంధాలను నిర్వహించుకున్నాయి.

ఈజిప్టు ప్రధాని శ్రీ నజీర్, రష్యా విదేశాంగమంత్రి శ్రీ షిపిలోవ్ ప్రపంచ సమస్యలపట్ల యేకాభిప్రాయాన్ని వెల్లడించారు. ఉభయ దేశాలమధ్య రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక సహకారం అవసరమని వీరు ప్రకటించారు.

విశాఖపట్నంలో మురికి ప్రాంతాల బాగుసేత

పురపాలకసంఘం, ప్రజలు కృషి చేయాలని గవర్నరు సలహా

విశాఖపట్నం, జూను 22: గవర్నరు శ్రీ త్రివేదీ, నిన్న సాయంకాలం జాలార్పేటలో కొళాయికి ప్రారంభోత్సవంచేస్తూ, విశాఖపట్నంలో మురికి ప్రాంతాలను బాగు చేయడానికి పురపాలకసంఘం, ప్రజలు కలిసి కృషి చేయాలని సలహా యిచ్చారు.

"విశాఖపట్టణంలో మురికి ప్రాంతాలను స్వయంగా చూచాను. మురికి ప్రాంతాలలో పరిస్థితి ఎలా ఉంటుందో నాకు తెలుసు. అయితే నేను చూచినది, ఊహించినదానికంటె అతిగా ఉన్నది. ఈ మురికి ప్రాంతాలను బాగుచేయడానికి, నిర్విరామంగా గట్టి కృషి జరగాలి. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, రోడ్ల నిర్మాణం యీ వగైరా పనులన్నీ పురపాలక సంఘం నిర్వహించాల్సి ఉంటుంది. ఆ ప్రాంతాలలో పాయఖానా లేమి లేకపోవడంవల్ల, రోడ్ల అంచులే పాయిఖానాలుగా ఉపయోగపడుతున్నవి. వాడుకొనే నీళ్ళ సమీపంలోనే పెద్ద పెద్ద మురికి గుంటలు యేర్పడుతున్నవి. కొబట్టి యీ మాలిన్యాన్నంతా పోగొట్టుకొని పట్టణాన్ని పరిశుభ్రం చేసుకొనే బాధ్యత, ప్రజలపై ఉన్నది. స్వచ్ఛంద కృషివల్ల మురికి ప్రాంతాల ప్రజలస్థితి బాగు చేయడానికి, యెంతైనా తోడ్పడవచ్చు" అని గవర్నరు అన్నారు.

జాలార్పేటలో, యీ మంచినీటి కొళాయి విశాఖ రోటరీ క్లబ్బు వారు ఏర్పరచారు. ప్రారంభోత్సవం సందర్భంలో, క్లబ్బు అధ్యక్షుడు శ్రీ ఎస్. పంజాజండయ్య గవర్నరుకు స్వాగతమిస్తూ, విశాఖపట్నం రోటరీ క్లబ్బు, యేటా యథాశక్తి ప్రజలకు సేవచేస్తున్నదని, చెప్పారు. ప్రజాసేవ శాఖకు అధ్యక్షులుగా ఉన్న శ్రీ పాండురంగ నరసింగరావు కృషిని, ఆయన నాయకత్వాన్ని, శ్రీ పంజాజండయ్య అభినందించారు.

శ్రీ నరసింగరావు నివేదిక సమర్పిస్తూ, కొద్ది సంవత్సరాలక్రితం, జాలారిపేట గ్రామాన్ని ప్రజాసేవకు, అర్హమైన గ్రామంగా, వారేరు రోటరీ క్లబ్బు నిర్ణయించిందని, యీ గ్రామ సమీపంలోని క్రిందిఅంతస్తు ఆవరణలో గ్రామీణ వైద్యకేంద్రం ఒకటి యేర్పాటు చేయడమైందని, కింగ్ జార్జిఆస్పత్రి వైద్యులు డా|| దామోదరన్, వారానికి ఒకసారి విధిగావచ్చి, రోగులకు చికిత్స చేసి వెడతారని తెలియజేశారు.

గవర్నరు తమ ప్రసంగంలో, ప్రజాసేవ అన్నది ప్రభుత్వము, సంఘ సేవాసంస్థలు స్థానిక సంసలు—అన్నింటికన్నా ముఖ్యంగా ప్రజలు, అన్యోన్యం కలసి చేయవలసినపని. కేవలం నీటి సరఫరాతో, పురపాలక సంఘం బాధ్యత తీరదు. యీ గ్రామానికి కావలసిన సౌకర్యాలన్నీ పురపాలక సంఘం కల్పించాలి" అని హెచ్చరించారు.

వరిపైరు దెబ్బతినే ప్రమాదం

నిడదవోలు ప్రాంతంలో వర్షాభావం

నిడదవోలు, జూన్ 21: పెలరోజుల నుండీ యీ ప్రాంతంలో వర్షం లేనందున నువ్వు వగైరా పునాసపంటలు ఎండిపోయే స్థితిలో ఉన్నాయి. దమ్ములుచేసి, ఊడ్పులు ప్రారంభించాల్సిన కార్తె యిది. వర్షం కురిస్తేగాని ఊడ్పులు సాగవు. రైతులు నిత్యము ఆకాశంవంక చూస్తున్నారు.

ఇది యిలా ఉండగా, ఆహార ధాన్యాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండు మణుగుల మామూలు బియ్యం బస్తా రు 36 పైగా ఉండడం చేత ప్రజాసామాన్యం చాలా బాధపడుతున్నారు.

ఖమ్మం జిల్లాలో వర్షాభావం

ఖమ్మంమెట్టు, జూన్ 18: "మృగశిర కార్తె ప్రవేశించిన తరువాత ఎక్కడా వర్షం పడలేదని అన్ని ప్రాంతాలనుంచీ వార్తలందుతున్నాయి. గత రోహిణి కార్తెలో మాత్రం ఒకమాదిరి జల్లులు పడ్డాయి. మృగశిర కార్తెలో యిలా వట్టిపోవడంతో ముఖ్యమైన మెట్ట పైరులు, వేరుశెనగ, పెసర మొదలైనవి జిల్లాలో చాలాచోట్ల ఇంతవరకూ విత్తడమే జరగలేదు. రోహిణికార్తెలో వేసిన పైరులు అక్కడక్కడా యెండిపోవడానికి సిద్ధంగా వున్నట్లు వివిరితమవుతున్నది.

జిల్లాలో వున్న చెరువులకూ, కుంటలకూ యింతవరకూ నీరు చేరలేదు. వరిమళ్లు కూడా అనేకచోట్ల వేయలేదని తెలుస్తున్నది. జిల్లాలో వరి పంటకు ముఖ్యాధారాలలో ఒకటియయిన 'వైరా రిజర్వాయర్'లో ప్రస్తుతం ఏమీ ఏడుగులకు కొంచెం తక్కువగా వున్నట్లు తెలుస్తున్నది." (స్వ. వి.)

సమితి కార్యదర్శి యూరప్ యాత్ర

అక్టోబరులో పశ్చిమాసియా పర్యటన

న్యూయార్క్, జూన్ 22: ఐక్యరాజ్యసమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ బుధవారంనాడు ఇక్కడనుంచి బయలుదేరి మాస్కో, జెనీవా కాక ఆరు యూరప్ రాజ్యాల రాజధానీ నగరాలు పర్యటించడానికి వెడుతున్నారు.

అవసరమైతే పశ్చిమాసియా (అరబ్, ఇస్రేల్) రాజ్యాల పర్యటనలు అక్టోబరులో సాగించగలరని శ్రీ హామర్‌షెల్డ్ పత్రికా విలేఖరులతో చెప్పారు.

వస్త్రాల మిల్లులను వృద్ధి చెయాలి

శ్రీ కనుంగో హితవు

బొంబాయి, జూన్ 22: నూతన వస్త్ర విధానాన్ని అనుసరించి ప్రభుత్వం సరఫరాచేసే మగ్గాలను, కదుర్లను కొద్ది నెలలలోగా పరిశ్రమల యజమానులు కోవాలని బొంబాయి పరిశ్రమ యజమానుల నిర్వహణసంఘంలో ప్రజావసర వస్తు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

ఇతర దేశాలకు అధికంగా వస్త్రం ఎగుమతి చేయాలని ప్రభుత్వం నిశ్చయించి జరిపిన మగ్గాలను, కదుర్లను సరఫరా చేస్తోంది. ఈ క్రొత్త పరికరాలను నెలకొల్పడానికి కనీసం ఒక సంవత్సరం మైనా వ్యవధి కావాలని యజమానుల ప్రతినిధులు కోరారని తెలుస్తోంది.

టోపీ పడలేదు

బొంబాయి, జూన్ 22: "సబర్మతీ" సాకపై ప్రయాణంచేసే ఒక కరాచీ ప్రయాణీకుని సాగనంపడానికి ఓడలోనికి ఒక స్నేహితుడు వచ్చాడు. అతడు రాగానే ప్రయాణీకుడు కౌగలించుకొని, ఎంతో అభిమానంతో తన నెత్తిమీద ఉన్న ఎర్రటోపీని ఆస్నేహితుని తలపై అలంకరించాడు. ఇద్దరూ మాట్లాడుకోవడం, అభినందించుకోవడం పూర్తిఅయింది. ఇతరపనులు చూసికోవడానికి ప్రయాణీకుడు సిద్ధంగా ఉన్నాడు. అయినా ఆస్నేహితుడు మాత్రం ఓడమీద ఇటూఅటూ ఏమీ తోచని వానిలా తిరుగుతున్నాడు. ఈ విషయాన్ని అంతటినీ కనిపెడుతున్న ఒక కస్టమ్స్ ఉద్యోగి వెళ్ళిపోబోయే ఆస్నేహితుని పిలిపి పట్టుపట్టి అతని టోపీని తనిఖీ చేశాడు. ఇంకేముంది? అది మామూలు టోపీకాదని తేలిపోయింది. దానిలో ముప్ఫది తులాల బంగారం దొరికింది. పాపం ప్రయాణీకుడు నిర్బంధంలో ఉండిపోవలసి వచ్చింది.

ఖైదీల పంచాయితీ

తప్పిదాలు చేసేవారి సంస్కరణ

అరా (బీహార్) జూన్ 22: ఇక్కడ జైలులో ఖైదీల పంచాయితీని ఏర్పరిచారు. జైలులో ఖైదీలు ఒక కార్యనిర్వాహక సంఘాన్ని ఎన్నుకొంటారు. న్యాయంగా ఖైదీలకు అధికారులు కలుగజేయవలసిన సౌకర్యాలనుగురించి వీరు శ్రద్ధతీసికొంటారు. కారాగారంలో క్రమశిక్షణను మీరి ప్రవర్తించినవారికి నిబంధనల ననుసరించి శిక్షలు విధిస్తారు. విడుదలఅయ్యే ఖైదీలను కలిసికొని, చట్టబద్ధమైన జీవిత విధానాలను అనుసరించడం గురించి వీరు సలహాఇస్తారు. బీహార్ ప్రభుత్వ ఖైదీల సంస్కరణశాఖ ఈపంచాయితీని ప్రయోగాత్మకంగా మూడు నెలలక్రితం ఏర్పాటు చేసింది.

మధ్యభారత్‌లో ఆహారం కొరత

ఇండోర్, జూన్ 28: పంటలు పాడైనందువల్ల మామూలుగా జొన్నలపై ఆధారపడే మధ్యభారత్ ప్రజలు ఇకమీదట గోధుమ కొని తినవలసివస్తుందని రాష్ట్ర ఆహారశాఖ మంత్రి అన్నారు.

ప్రభుత్వం సరసమయిన ధరలకు ప్రత్యేకపు దుకాణాల్లో గోధుమ న్యాయంగా అమ్మిస్తుందట.

బెల్‌గ్రేడ్, జూన్ 22: భారత ప్రధాని శ్రీ నెహ్రూ, అధ్యక్షుడు మార్షల్ టిటో, ఈజిప్టు ప్రధాని కల్నల్ నజీర్ వచ్చే నెల బ్రియోని ద్వీపంలో కలుసుకుంటారో లేదో నిర్ధారణగా చెప్పేందుకు వీలు లేదని యుగోస్లావియా ప్రభుత్వ సమాచార అధికారి శ్రీ బ్రాంకో ద్రాష్కోవిచ్ అన్నారు.

ప్రజల ప్రకృతినిబ... విదేశాంగ విధాన...

జర్మనీలో ఇండొనీషియ... అధ్యక్షుని ప్రసంగం

హైడెల్బర్గ్, జూన్ 28: ... విధానంలో మేము ఒక ... పద్ధతిని అనుసరిస్తున్నాం. ఇది ... తంత్రమైనదీ, స్వతంత్రమైన ... సామాజిక, భౌగోళిక ... లనుబట్టే కాకుండా ప్రజల ప్రకృ... బట్టి కూడా ఈ విదేశాంగ విధా... రూపొందించాము" అని ఇం... నీషియా అధ్యక్షుడు డా|| సుకర్ణో హైడెల్బర్గు విశ్వవిద్యాలయ వి... ర్థులు అధ్యాపకుల సభలో ప్రసంగి... వివరించారు.

డా|| సుకర్ణో సుస్పష్టమైన జర్మన్ భాషోచ్చారణతో ... నిముషాలు ఉపన్యసించారు.

350 సంవత్సరాల కాలం ఇం... నీషియా చుట్టూ నెదర్లాం... ఇనుప తెరలలో బంధించినట్లు ప్ర... మతో సంబంధము లేకుండా ... గంలో ఉంచారు. అయినా ఇం... షియా ప్రజల్ని శాశ్వతంగా అ... ఉంచలేకపోయారని డా|| సుకర్ణో అన్నారు.

తమదేశం విదేశాంగ విధా... వివరిస్తూ ఇలా అన్నారు: "మేం ... వాదులం కాము. ప్రపంచ ప... లలో ప్రత్యక్ష కృషి చేస్తున్నా... ప్రపంచంలో క్రూర నిరంకుశ... ఉన్నంతకాలం మా దేశం యొక్క... తటస్థంగా ఉండబోదు.

"ఏదేశంపట్లా మాకు విముఖ... లేదు. మా దేశాన్ని వలసదేశంగా... పాలించినవారిపట్లకూడా మాకు ... భావం లేదు. అన్ని దేశాలతోనూ ... మైత్రి కావాలి" అని డా|| సుకర్ణో అన్నారు.

అణుశక్తి శాంతి... ప్రయోజనం

అమెరికా, హాలండ్... ఒడంబడిక

వాషింగ్టన్, జూన్ 28: అ... శాంతిప్రయోజనం కోసం సహా... నికి అమెరికా, హాలండ్‌లు ... ఒక ఒడంబడిక చేసుకున్నాయి.

ఈ ఒడంబడిక ప్రకారం అ... హాలండ్‌కు శుద్ధిచేసిన యురేనియ... సరఫరా చేస్తుంది.

ప్రపంచ సమావేశం చర్చల ప్రతిష్టంభ...

వాషింగ్టన్, జూన్ ... ఏడు దేశాలను ఆహ్వానించి అ... శాంతి ప్రయోజనాలకృషికోసం ... వలసిన ప్రపంచ సమావేశం ... దేశాల ఉపసంఘం చైనా ప్రాతి... వివాదం మూలంగా ఏ నిర్ణ... రాలేక చర్చలు వాయిదా వేసింది. ... పన్నెండు దేశాల ప్రతిని... నిన్న వాషింగ్టన్‌లో సమావేశమై ... తిరిగి వై వారం చర్చిస్తారు.

సాధారణ విద్యతో సై... వ్యాయామ విద్య

లక్నో, జూన్ 22: పాఠశా... లలో సాధారణ విద్యతోపాటు సై... వ్యాయామ విద్యను గరపాలని ... ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించి... సైనిక, వ్యాయామ విద్యలను ప్రభు... ఏకంచేసి, పాఠశాలల్లో ప్రవేశపె... నికి ఉత్తర్వులను జారీచేసింది.

Parry's

ఇప్పుడు ప్యారీ కంపెనీవారి ఉంగరమువంటి పెప్పర్‌మింటులు దొరకుతున్నాయి

3 రుచికరమైన రకములు

PRS. 2680

భారత ప్రభుత్వ విధానాలను అన్నిపక్షాలూ ఆమోదిస్తున్నాయి

అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్య పరిణామాలు తెస్తున్నాయని శ్రీ నెహ్రూ వివరణ

లండన్, జూన్ 23: భారత ప్రభుత్వం విదేశాంగ విధానాన్నీ, ఆంతరంగిక పరిపాలనా విధానాన్నీ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికనూ, భారత దేశంలో అన్ని రాజకీయ పక్షాలూ స్థూలంగా ఆమోదిస్తున్నాయని ప్రధాని శ్రీ నెహ్రూ, భారత రాయబార కార్యాలయంలో అల్పాహార విందులో భారత పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

ప్రధాన సమస్యలపై ఇంతటి ఏకీభావం, ప్రజాస్వామ్యంతో ఏ దేశంలోనూ కూడా ఏ ప్రభుత్వమూ పరిపాలించలేదని శ్రీ నెహ్రూ అన్నారు. ప్రధాన సమస్యలపట్ల అన్ని రాజకీయపక్షాలూ ఒకే అభిప్రాయంతో ఉన్నాయన్నారు.

విదేశాంగ విధానం పట్ల భారతదేశంలో దాదాపు ఏకగ్రీవ మైనదం ఉంది.

ఆంతరంగిక వ్యవహారాల్లో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అతిముఖ్యమైనది. ప్రణాళికను స్థూలంగా అందరూ ఆమోదించారు అల్పసమస్యలపై భేదాభిప్రాయాలుండవచ్చు. కాని ప్రధానాంశాలలో అసలు వివాదమే లేదు అని శ్రీ నెహ్రూ చెప్పారు.

సమాజవికాస కేంద్రాలు

భారతదేశంలో జేటే కార్యక్రమా [illegible] సమాజ వికాస కేంద్రాలు [illegible] ప్రధానమైనవని శ్రీ నెహ్రూ [illegible]

[illegible] ఈ కార్యక్రమాల [illegible] ప్రభావంవల్ల ప్రజ [illegible] పరిణామం ఎంతో ముఖ్య [illegible]

[illegible] సమాజవికాస కేంద్రాల కార్యక్రమాలు [illegible] ప్రమాణం అత్యుత్తమంగా [illegible] కార్యక్రమాలలో పని [illegible] కార్యకర్తలలో కూడా ఉత్తమ [illegible] లక్షణాలు అలవడుతున్నా [illegible]

[illegible]గండిలో [illegible] బ్యాంకు

[illegible] మంత్రిచే [illegible]ంభోత్సవం

[illegible], జూన్ 23: ముఖ్యమంత్రి [illegible] గండిలో [illegible] ప్రారం[illegible] శ్రీ [illegible] రాజా [illegible] వహించారు.

[illegible] 7 నెలల [illegible] జరిగిందనీ, [illegible] గ్రామా[illegible] ఉంటుందనీ, [illegible] అప్పుడే భవనం నిర్మిం[illegible] అధ్యక్షుడు చెప్పారు. [illegible] భవనానికి, గిడ్డంగులకు [illegible]రెడ్డి ప్రారంభించ [illegible] ద్వారా గ్రామీణుల [illegible] ప్రణాళికా [illegible] ప్రభుత్వం [illegible] చెప్పారు.

[illegible] వెంకటరత్నం, [illegible] పంచాయతీ [illegible]

[illegible] ముఖ్యమంత్రి వెంటపాడు [illegible]

ప్లీడరు కుటుంబం హత్యానేరం

ముద్దాయిలపై త్వరలో అభియోగపత్రం దాఖలు

[illegible], జూన్ 23: చేబూరు [illegible] గారి కుటుంబం [illegible] హత్యకేసులో, అరెస్టు చేసిన [illegible] ముద్దాయిలను, యివాళ మేజి[illegible] ఎదుట హాజరు పర్చగా, సోమ[illegible] వారికి నిర్బంధంలో ఉంచా[illegible] మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు. [illegible] దాదాపు పూర్తిఅయింది. [illegible] కుటుంబంలో చావుతప్పి బయట[illegible] లక్ష్మిని వాఙ్మూలం తీసు[illegible] పిమ్మట, పోలీసు అధికారులు అభియోగపత్రాన్ని దాఖలు చేస్తారని తెలుస్తున్నది.

అమెరికా ముడిప్రత్తిపై నిషేధం

బొంబాయి, జూన్ 23: అమెరికా[illegible]నుంచి ముడిప్రత్తి (1-1/16 అంగుళాలు పైన) దిగుమతిని తాత్కాలికంగా భారతప్రభుత్వం నిషేధించింది. ఇది వెంటనే అమలులోకి వస్తుంది.

పరిస్థితి ఎలావున్నదో గమనించడా[illegible] ఈ చర్యతీసుకున్నట్లు భావిస్తున్నా[illegible] [illegible] అయితే యిందుమూలంగా [illegible] తూర్పు ఆఫ్రికా పత్తి ధరలు [illegible] తగ్గగలవని కూడా అంటున్నారు.

ప్రకాశంగారి లండన్ ప్రయాణం

ఈలగా 3 నెలలపాటు దేశ పర్యటన

ఒంగోలు, జూన్ 23: మాజీముఖ్యమంత్రి, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ఆగస్టు 29 న మద్రాసునుంచి బొంబాయికి బయలుదేరి సెప్టెంబరు 1 న విమానంలో ఇంగ్లండు వెడతారు. సెప్టెంబరు 18 వరకు ఇంగ్లండులో వుంటారు. సెప్టెంబరు 20 న తిరిగి వస్తారు..

ఈలోగా అనగా యీ నెల 26 నుంచి ఆగస్టు 16 వరకు దేశపర్యటన చేస్తారు. మద్రాసు, బొంబాయి, కాశ్మీరు, కలకత్తా, ఢిల్లీ, సందర్శిస్తారు.

పశ్చిమ రాజ్యాలతో నౌకా వ్యాపారం

ప్రత్యేక సంస్థ ఏర్పాటు

బొంబాయి, జూన్ 23: భారతదేశానికి, పాశ్చాత్య రాజ్యాలకు మధ్య వ్యాపారం సాగించడానికి, ప్రయాణీకులను చేరవేయడానికి, "వెస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్" అనే పేరుతో ప్రభుత్వం ఒక సంస్థను యేర్పాటు చేసింది. దీనికి అనుమతింపబడిన మూలధనం రు 10 కోట్లు: ముందుగా 5 కోట్లు ధనాలు చేసి సంస్థ పని ప్రారంభిస్తుంది ఈ సంస్థను నిన్ననే రిజిష్టరు చేశారు.

భారత ప్రభుత్వ షిప్పింగ్ డైరెక్టరు జనరల్ శ్రీ నాగేంద్ర సింగ్‌ను, యీ సంస్థకు అధ్యక్షునుగా ప్రభుత్వం నియమించింది. డైరెక్టర్ల నియామకం ఇంకా జరగలేదు.

ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే నౌకా సంస్థలలో యిది రెండవది. ఇదివరలో ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం స్వాధీనపరచుకొన్న సంగతి పాఠకులకు విదితమే.

దక్షిణాదికి పుష్కలంగా చక్కెర

న్యూఢిల్లీ, జూన్ 23: ఉత్తరాదిన పంచదార ఫ్యాక్టరీలనుంచి, ప్రత్యేక రైళ్లలో, దక్షిణాదికి పంచదార, కావలసినంతగా రవాణా చేయడానికి, ప్రభుత్వం నిశ్చయించింది.

వచ్చేవారంనుంచి, యీ రవాణా ప్రారంభమవుతుంది. మద్రాసు, తిరుచినాపల్లి, మధుర, కోయంబత్తూరు కొచ్చిన్, బెంగుళూరు మొదలైన కేంద్రాలకు సరఫరా చేస్తారు. అక్కడినుంచి, అవసరమైన ప్రాంతాలకు పంపుతారు.

హైదరాబాదుకు రాష్ట్రపతి రాక

రాష్ట్రంలో 18 రోజులు మకాం

హైదరాబాదు, జూన్ 23: రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదు ప్రయాణం చేసిన ప్రత్యేక రైలుబండి సాయంత్రం 4-45 గంటలకు, సికింద్రాబాదు స్టేషనులో ప్రవేశించగానే, ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణరావు, రాష్ట్రపతి సెలూన్ వద్దకు వెళ్లి పూలదండ వేశారు. సెలూన్‌నుండి దిగగానే, రాజప్రముఖ్ స్వాగతం చెప్పారు.

ఆ తరువాత రాష్ట్రపతికి, శాసనసభ సభాపతిని, బేరార్ యువరాజును, హైకోర్టు న్యాయమూర్తులను, మంత్రులను, ఉపమంత్రులను, యింకా ప్రముఖుల వేరులను, ముఖ్యమంత్రి పరిచయం చేశారు.

సెవన్ విలుఫల, సైనికదళం, రాష్ట్రపతికి గౌరవ వందనం సమర్పించింది.

స్వాగతానికి సంబంధించిన లాంఛనాలన్నీ పూర్తి అయిన తర్వాత, రాష్ట్రపతి, ముఖ్యమంత్రితో కలిసి, బొలారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్ళారు.

అన్ని జిల్లాలలోనూ జల్లులు

మద్రాసు, జూన్ 24: రేపు సాయంత్రంలోగా అక్కడక్కడ వర్షాలు కురుస్తాయి. ఎల్లుండిలోగా అన్ని జిల్లాలలోను జల్లులు పడ్తాయి.

కళింగపట్నం	—	—	77
గన్నవరం	—	87	79
కాకినాడ	—	88	79
మచిలీపట్నం	—	89	75
నెల్లూరు	—	97	76
నిడదవోలు	—	88	79
ఒంగోలు	—	91	74
రెంటచింతల	—	94	73
విశాఖపట్నం	—	91	77
అనంతపురం	—	93	73
ఆరోగ్యవరం	—	86	70
కడప	—	97	74
కర్నూలు	—	91	77
మద్రాసు	—	94	78
బళ్లారి	—	89	74
హైదరాబాదు	—	94	74

మద్రాసు నుంచి 15 వేల తెలుగువారి తరలింపు

హైదరాబాదుకు త్వరలో ఆంధ్ర కార్యాలయాల బదిలీ

హైదరాబాదు, జూన్ 23: ఆంధ్ర ప్రదేశ్ యేర్పడిన వెంటనే, మద్రాసులోని, ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలను, కొన్ని హైదరాబాదుకు, కొన్ని కర్నూలుకు మారుతాయి. ఈ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు 3 వేల మంది ప్రభుత్వోద్యోగులు వారి కుటుంబాలతో సహా మద్రాసు విడిచి వెళ్లుతారు. ఇలా వెళ్లేవారి సంఖ్య దాదాపు 15 వేలు ఉండవచ్చునని అంచనా.

ప్రధాన కార్యాలయాలను, వివిధ శాఖాధిపతుల కార్యాలయాలను, డైరక్టర్ల కార్యాలయాలను. యీ అన్నింటిని హైదరాబాదులో యిప్పుడే యేర్పాటుచేస్తే బాగుంటుందని ఆంధ్ర నాయకులు భావిస్తున్నప్పటికీ హైదరాబాదులో కూడా తగినంత వసతి లేనందున, మద్రాసులోని కొన్ని కార్యాలయాలను కర్నూలులోనే పెట్టవలసి ఉంటుంది. వసతి లభ్యంకాగానే వాటిని హైదరాబాదుకు మార్చుతారు.

మద్రాసులో ప్రభుత్వ కార్యాలయాలున్న భవనాల అద్దెకింద, ఆంధ్రప్రభుత్వం యేటా లక్షరూపాయిలు ఖర్చుపెడుతోంది.

గుంటూరు బెజవాడ పురపాలన

22 నుంచీ ప్రత్యేకోద్యోగుల నిర్వహణ

కర్నూలు, జూన్ 24: గుంటూరు, విజయవాడ పురపాలక సంఘాలు ఈ నెల 22 నుంచి ఒక సంవత్సరంవరకూ రద్దయినవి.

కమీషనరు శ్రీ కమలనిధి గుంటూరు పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా ఉద్యోగ స్వీకారం చేశారు. విజయవాడ పురపాలకసంఘం కమీషనరు కూడా ప్రత్యేకాధికారిగా ఉద్యోగ స్వీకారం చేశారు.

హిందీ సులభంగా అర్థం కావలి

శ్రీ మొరార్జీ సలహా

బొంబాయి, జూన్ 23: హిందీని సులభం చేయడమే గాక పుష్టివంతంగా కూడా చేయాలని అప్పుడే అదిజాతీయ భాషగా వికసించగలదని ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీదేశాయి హిందీ పరిషత్ సంస్థ బొంబాయిశాఖను ప్రారంభిస్తూ అన్నారు. ఇటువంటిసంస్థలు అధికంగా కృషి చేయగలవని ఆశిస్తున్నామన్నారు.

హిందీలో యితరభాషల పదాలు అలాగే వుంచవచ్చా, లేక తీసివేయాలా, సంస్కృతిమయం చేయాలా లేక ఉర్దూమయం చేయాలా అనే విషయమై మూర్ఖంగా వాదోపవాదాలు పనికిరావన్నారు. హిందీ వ్యాకరణాన్ని సూక్ష్మీకరించాలని కోరారు. భాషలగురించి శాసనాలు పనికిరావని ప్రజలకు నచ్చజెప్పడంద్వారా హిందీ వ్యాప్తి జరగాలని కోరారు. హిందీకి ప్రాంతీయ భాషలకు ఘర్షణలేదనే తమ భావమన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ సుదర్శన్ ముఖ్యమంత్రి అభిప్రాయాలను సమర్థించారు.

పాకిస్థానుకు 86 జెట్ విమానాలు

అమెరికానుంచి దిగుమతి

కరాచీ, జూన్ 23: పాకిస్థానుకు, అమెరికా చేసే సైనిక సహాయంక్రింద, జెట్ యుద్ధవిమానాలు కొన్ని యివాళ కరాచీ చేరినట్టు రక్షణశాఖ ప్రకటించింది. ఇలాంటి విమానాలు యింకా రానున్నవి. ఇవాళ వచ్చిన జెట్ విమానాలెన్నో సరిగా తెలియదు. కాని, 86 శాబర్ జెట్ విమానాలు వచ్చినట్లు రాయిటర్ విలేఖరి తెలుపుతున్నాడు.

దశాంశమానాలు

అక్టోబరునుంచి తయారు

న్యూఢిల్లీ, జూన్ 23: దశాంశ 1958 సంవత్సరారంభంలో, పద్ధతి కొలమానాలు, తులామానాలు అమలులోకి రావాలని నిర్ణయమైంది గనుక రోజువారీ క్రయవిక్రయాలలో, ఉపయోగించే తులామానాల వివరాలను, ప్రవీణుల సంఘం ఎల్లుండి సమావేశమై చర్చిస్తారు.

కొలమానాలు, తులామానాలు అక్టోబరులోగా నిర్ణయించి వేయాలని, నిర్ణయం కాగానే, వాటిని తయారుచేయడం ప్రారంభిస్తే 1958 జనవరినాటికి తగినంతగా సప్లయిచేయవచ్చునని ఉద్దేశం.

'వంశధార' పై సమాలోచనలు

జులై 7 న కటక్‌లో ప్రారంభం

కర్నూలు, జూన్ 24: వంశధార ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో ఆంధ్ర, ఒరిస్సారాష్ట్రాల ప్రధాన ఇంజనీరులు తయారుచేసిన ఉమ్మడి నివేదికను చర్చించేందుకు జూలై 7, 8 తేదీలలో కటక్‌లో ఈ ఉభయరాష్ట్రాల మంత్రుల సమావేశం జరుగుతుంది.

ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఈసంగతి చెప్పారు. ఈ రెండు రాష్ట్రాల నీటి పారుదల సౌకర్యాలశాఖల ప్రధాన ఇంజనీర్ల మధ్య వంశధార ప్రాజెక్టు నిర్మాణంవిషయమై ఒడంబడిక కుదిరింది. కనుక ఈ ఉభయ ప్రభుత్వాల మధ్యకూడా ఒడంబడిక కుదురుతుందని అనుకుంటున్నానని కూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

సుమారు 12 కోట్ల ఖర్చుతో ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాలు కలిసి వంశధారా ప్రాజెక్టును నిర్మించుతవి. దీనివల్ల ఆంధ్రలో రెండులక్షల ఎకరాలు, ఒరిస్సాలో లక్ష ఎకరాలు సాగు అవుతవి.

ఆల్జీరియా ఫ్రెంచివాసుల ఆందోళన

ఆయుధాలు కావాలట!

ఆల్జీర్సు, జూన్ 23: తమకు ఆయుధాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ కొన్ని వందలమంది ఆల్జీరియాలోని ఫ్రెంచి నివాసులు ఇవాళ ఊరేగింపు నడిపారు.

ఇటీవల ఆల్జీర్సు నగరంలో జాతీయవాదుల వాతబడి ఆరుగురు ఫ్రెంచి పౌరులు మరణించినందువల్ల, వీరు ఆయుధాలు అడుగుతున్నారు.

ఊరేగింపు నడుపుతూ దారిలో కనపడిన అరబ్బులను కొట్టి, వారి దుకాణాలలో సరుకు చెల్లాచెదరుగా విసిరేశారు.

ఆల్జీర్సు కారాగారంలో యిద్దరు తిరుగుబాటుదార్లను ఉరితీసినందుకు ప్రతీకారంగా అరబ్ జాతీయులు నిన్న ఒక హోటల్‌పై దాడిచేసి మరతుపాకులు కాల్చి యూరోపియన్లను చంపి ఉంటారని భావిస్తున్నారు.

ఉరితీసే ప్రతి విప్లవకారునికీ ప్రతీకారంగా ఒక్కొక్క యూరోపియన్‌ను హతమార్చగలరని ఆల్జీరియా కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

విమోచనోద్యమంపట్ల గోవా ఉద్యోగుల సానుభూతి

పోర్చుగల్ ఆందోళన: అనేకుల అరెస్టు

బెల్గాం, జూన్ 23: ప్రభుత్వంలోని అనుభవశాలులైన సివిల్, మిలిటరీ ఉద్యోగులనేకులు, గోవా విమోచనోద్యమం పట్ల సానుభూతి చూపుతూ యేదోవిధంగా సహాయం చేస్తున్నారని తెలిసి, గోవాలోని పోర్చుగీసు ప్రభుత్వం చాలా ఆందోళన పడుతుంది క్రిందటివారం చాలా మందిని అరెస్టు చేసినట్లు గోవా జాతీయకాంగ్రెసుకు నమ్మకమైనవార్త అందింది.

అరెస్టు అయినవారిలో మపూకా న్యాయస్థానం న్యాయమూర్తి డా॥ అల్వారు డయస్, పాంజింలో ఒక పోర్చుగీసు సంస్థ డైరెక్టరు ఉన్నారు. జూన్ నెలారంభం నుండి యింతవరకు 323 మందిని పోర్చుగీసు ప్రభుత్వం అరెస్టుచేసింది. మర్గోం, పాంజం, వాస్కో మొదలైన పట్టణాలలో, యిల్లిల్లూ సోదాచేసి చాలామందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

ఆహారదుస్థితి తిరిగి రేషనింగ్

గోవాలో,ఆహారధాన్యాలుకరవుగా ఉన్నందున మళ్లా రేషనింగు ప్రవేశపెట్టాలని గోవాప్రభుత్వం ఆలోచిస్తున్నది. మొదట బర్మా ఆతరువాత పాకిస్థాన్ బియ్యం సరఫరా చేయడానికి నిరాకరించినందున బియ్యం ధరలు ఆకాశమంటుతున్నవి. అధరలకైనా తగినంతగా దొరకడంలేదు. పాంజం, మపూకా మార్గో, వాస్కో, మొదలైచోట్ల ప్రభుత్వ గిడ్డంగులలో ఉన్న బియ్యాన్ని, పోలీసులకు సైనికులకు ప్రభుత్వం ప్రత్యేకిస్తున్నది.

గనులు మూసివేసే ప్రమాదం

గనులలో ప్రేల్చుటకు కావలసిన ప్రేలుడు వస్తువులను, ప్రభుత్వం సరఫరా చేయకుండా వాటిపై చాలా నిర్బంధాలు పెట్టినందున,గనులు మూసివేయవలసిన స్థితి యేర్పడినట్లు, గోవా జాతీయకాంగ్రెసుకు వర్తమానం చేరింది. గనుల యజమానులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకొనినా ప్రయోజనం కలుగలేదట. కార్మికుల తరఫున ఒక ప్రతినిధివర్గం త్వరలో, గవర్నరు జనరల్‌ను కలుసుకోబోతున్నదట.

రాజోలిబండ ప్రాజెక్టు

27 న ఒప్పందం

కర్నూలు, జూన్ 24: రాజోలిబండ ఆనకట్ట పొడిగింపు నీటి పంపిణీలను గురించి ఆంధ్ర హైదరాబాదు ప్రభుత్వాలమధ్య ఒప్పందం కుదిరిందని, యీనెల 27 వ తేదీన, సంతకాలు జరుగవచ్చునని ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, యివాళ పత్రికావిలేఖరులతో చెప్పారు.

ఆంధ్ర హైదరాబాదు మంత్రులు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ సంస్థ సమావేశం సందర్భంలో డాము స్థలంవద్ద కలుసుకొంటారు. ఆ సమయంలో రాజోలిబండ ప్రాజెక్టు ఒప్పందంపై సంతకాలు జరుగవచ్చు.

ఈ ఒప్పందంవల్ల, ఆంధ్రవైపు రాజోలిబండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయడానికి వీలవుతుంది. ఈ ప్రాజెక్టు ఆనకట్ట వగైరా ప్రధాన కట్టడాలుంటే దాదాపు 18 గ్రామాలు, రాష్ట్ర పునర్నిర్మాణానంతరం మైసూరు రాష్ట్రంలో కలిసిపోతాయి. అందుచేత యీ 18 గ్రామాలను ఆంధ్రప్రదేశలో కలిపే విషయమై, మైసూరు ప్రభుత్వ ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా చర్చించామని, యిప్పటికే మైసూరు ప్రభుత్వంతో సంప్రదింపులు ప్రారంభించాల్సింది హైదరాబాదు ప్రభుత్వమేనని సంజీవరెడ్డి చెప్పారు. మండల సంఘాలేర్పడ్డప్పుడు, యిలాంటి సమస్యలను సద్భావంతో త్వరగా పరిష్కరించడం సాధ్యమౌతుందని ఆశిస్తున్నాను అని ఆయన అన్నారు.

ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం

జూన్ 29 న సమావేశం

బెజవాడ, జూన్ 24: గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరులు, విశాఖ శ్రీకాకుళం జిల్లాలలో బాగా పనిచేసే కాంగ్రెసు కార్యకర్తలతో నిర్మాణ కార్యక్రమ బృందాలను నియమించడానికి, ఆ ఆ జిల్లా సంఘాల కార్యవర్గాల సభ్యులు, ప్రదేశకాంగ్రెసు కార్యవర్గం, ఆంధ్రరత్న భవనంలో జూన్ 29 మధ్యాహ్నం 2ంటిగంటకు సమావేశమవుతాయి. జిల్లాల్లోని ఎన్నికల అభ్యర్థుల విచారణ సంఘాల సభ్యులు కూడా హాజరవుతారు.

తర్వాత జూన్ 30 న మిగతా జిల్లాల్లో ఇలాంటి ఏర్పాట్లు చేయడానికి ఇటాంటి సమావేశం కడపలో జరుగుతుంది.

ఉజ్జీ కావాలనే తాపత్రయం

టోకియో, జూన్ 23: వివిధ దేశాల బలాబలాలను అదుపులో వుంచేందుకు, సమఉజ్జీలుగా నిలచేందుకు అణ్వస్త్ర ప్రయోగ పరీక్షలు అమెరికా జరుపుతూనే వుంటుందని అధ్యక్షుడు శ్రీ ఐసెనహోవర్ నాగసాకీలోని అణ్వస్త్ర నిషేధ సమితి వ్రాసిన లేఖకు సమాధానంగా పేర్కొన్నారు. ఈ పరీక్షలు నిలిపివేయాలని ఈ సమితి కోరగా ఆ సమాధానం లభించింది.

రష్యా ప్రధాని శ్రీ బుల్గానిన్‌తో సహా అన్ని అగ్రరాజ్యాధిపతులకు యీ విజ్ఞప్తిని యీ సమితి పంపింది.

కాంగ్రెస్ పట్ల శ్రీ అశోక్ భావం

ప్రజాసోషలిస్టుపార్టీ వైఖరికి విరుద్ధం

పాట్నా, జూన్ 23: చిన్న చిన్న విషయాలతో కాంగ్రెస్‌తోనూ, శ్రీ నెహ్రూతోనూ అభిప్రాయభేదాలున్నప్పటికీ ప్రధానాంశాలపై ఏకీభావమే ఉన్నదనీ శ్రీ నెహ్రూను అందరూ నాయకునిగా అంగీకరిస్తున్నారనీ ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ అశోక మెహతా న్యూయార్క్‌లో ఒక సభలో ప్రకటించిన అభిప్రాయాలు కేవలం వారి వ్యక్తిగతాభిప్రాయాలే కాని పార్టీ అభిప్రాయాలు కావని పార్టీ అధ్యక్షులు శ్రీ గంగాశరణ్ సిన్హా ప్రకటించారు.

కాంగ్రెసుతో పొత్తు ప్రజా సోషలిస్టు పార్టీకి కుదరదని స్పష్టపరిచారు.

ఫ్రాన్సుకు మొరాకో నిరసన

పారిస్, జూన్ 23: తూర్పు మొరాకోలోని ఫ్రెంచి సైన్యాలను ఆల్జీరియన్లపై ప్రయోగిస్తున్నందుకు మొరాకో ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వానికి నిరసన తెలియచేసింది.

ఇద్దరు ఫ్రెంచి అధికారులను తొమ్మిదిమంది ఇతరులను "మొరాకో విముక్తి సైన్యం" చంపినందుకు ప్రతీకారంగా ఫ్రెంచిసైన్యం ఒక గ్రామంపై విమానాలనుంచి బాంబులుకూడా ప్రయోగించారట.

ఈ సంఘర్షణకు బాధ్యత ఫ్రెంచి సైనికులదేనని మొరాకో అధికారులు తెలియచేశారు.

సిరియాలో రష్యా విదేశమంత్రి చర్చలు

డమాస్కస్, జూన్ 23: సోవియట్ రష్యా విదేశాంగమంత్రి శ్రీ షెపిలోవ్ పాలస్తీనా - ఆల్జీరియా సమస్యలు, రష్యా సిరియాల సంబంధాలు, అంతర్జాతీయ వ్యవహారాలపై సిరియా విదేశాంగమంత్రితో ఇవాళ చర్చలు ప్రారంభించారు.

ఇండొనీషియాకు రష్యా సహాయం

జకార్తా, జూన్ 23: సోవియట్ రష్యా ఇవ్వజూపిన సహాయం ఇండొనీషియా ప్రభుత్వం స్వీకరిస్తుందనీ, వివరాలపై త్వరలో సమాలోచనలు జరుగుతాయనీ, ప్రధాని డా॥ అలీశాస్త్రమిడ్జోజో ప్రకటించారు.

యంత్రపరికరాల కొనుబడికి రష్యా అయిదాకోట్లకు పరపతి ఇవ్వజూపింది.

రహదారిశాఖ సిబ్బంది బర్తరఫ్ ఉత్తరువులు

నిడదవోలు, జూన్ 22: పశ్చిమ గోదావరిజిల్లా రహదారిశాఖలో పనిచేస్తున్న 40 మంది మేస్త్రీలను 1-7-1956 నుంచి పనినుంచి తొలగించదలచినట్టు ఉత్తరువులు వచ్చినవి. దాదాపు 8 సంవత్సరాలనుంచి ఉద్యోగాలలో ఉన్నవారు కూడా వీరిలో ఉన్నారు. ఇంకా కొంతమందినికూడా తగ్గిస్తారని వదంతిగా ఉన్నది. రహదారిశాఖ బడ్జెట్ కేటాయింపు తగ్గించడంవల్ల ఈవిధంగా ఉద్యోగులను తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడిందట.

నిడదవోలు విద్యార్థుల చిక్కులు

నిడదవోలు, జూన్ 21: ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం చాలినంతలేదనే కారణాన ఎనిమిదవ తరగతిలో కృతార్థులైన విద్యార్థులను నాలుగవఫారంతరగతిలో చేర్చుకోడంలేదు. కానీ ఇంగ్లీషు భాషలో పరీక్షకు కూర్చుంటామని విద్యార్థులు సిద్ధపడినా అధికారులు అనుమతించడంలేదు.

స్థానిక బోర్డు ఉన్నత పాఠశాలను ఈ నెల 18 వ తేదీన తెరిచారు. చిన్న తరగతులలో చేరడానికి విద్యార్థులు విపరీతంగా వస్తున్నారు. ఎనిమిదవ తరగతి పబ్లిక్ పరీక్షలో కృతార్థులయిన విద్యార్థులను నేరుగా నాలుగవ ఫారం తరగతిలో చేర్చే వీలుకలిపించమని ప్రభుత్వము ఉత్తరువులు జారీచేస్తే బాగుంటుందని అనుకొంటున్నారు.

ఎన్నికల సన్నాహాలు

15 రోజుల కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 23: వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభంకానున్న ఎన్నికల కోసం సర్వరాష్ట్రాలలోను సన్నాహాలు జరుగుతున్నాయి. ఎన్నికల యంత్రాంగాన్ని సర్వసన్నద్ధం చేస్తున్నారు.

ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ రేపు కలకత్తాకు పోతున్నారు. అక్కడ ఆయన అస్సాం, ఒరిస్సా, బెంగాలు, వింధ్యప్రదేశ్, మణిపూరు, త్రిపుర ఎన్నికల సంఘాల ప్రధానోద్యోగులతో ఎన్నికల కార్యక్రమాన్ని గురించి చర్చిస్తారు.

ఆ తర్వాత ఆయన వివిధ రాష్ట్రాలలోను పర్యటిస్తారు.

ఎన్నికలు ఏ నెలలో జరిగేది ఇంకా నిర్ణయం కాలేదు గాని, ఎన్నికలకమిషన్ ఫిబ్రవరి చాలా బాగుంటుందని అనుకుంటున్నట్లు తెలుస్తున్నది. అప్పటికి పంటలు నూర్పులు అన్నీ అయిపోతాయి.

క్రిందటిసారి ఎన్నికలలాగా గాక, ఈ ఎన్నికలు 15 రోజులమీద జరుగుతాయి. అన్ని రాష్ట్రాలలోను అంతే. పూర్వంకన్నా ఈ సారి ఎన్నికల ఫలితాలను త్వరలో ప్రకటిస్తారు.

ఇప్పుడు ఈ కమిషన్‌వారు ఎన్నికల నియమాలు, నిబంధనలను తయారుచేస్తున్నారు. రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లును పార్లమెంటు ఆమోదించగానే నియోజకవర్గ నిర్ణాయక సంఘం పని ప్రారంభిస్తుంది. ఇందుకోసం కొత్త రాష్ట్రాలు ఏర్పడేదాకా ఆగరు. నవంబరునాటికల్లా నియోజకవర్గాల నిర్ణయం పూర్తి అవుతుంది.

నిమ్న జాతుల విషయమై రాష్ట్రపతి కొత్త జాబితాలను జారీచేసివున్నందువల్ల, వారి విషయమైన నియోజకవర్గాలను నిర్ణయించడంలో ఇప్పుడు ఎన్నికల కమిషన్‌వారు నిమగ్నులైవున్నారు. మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో వీరు ఈ పనిని ఇప్పుడు పూర్తిచేసుకొని త్వరలోనే ఇతరరాష్ట్రాలకు కూడా వెళ్లివస్తారు.

అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను సంస్కరించి ప్రకటించవలసివుంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలపని పూర్తిఅయింది. తక్కిన రాష్ట్రాలనుగురించిపని పూర్తిఅవుతుంది. రాష్ట్ర పునర్నిర్మాణం వ్యవహారం పూర్తి అయిన తర్వాతనే ఈ జాబితాలను ప్రకటిస్తారు. ఇది అక్టోబరులో జరుగుతుంది.

ఓట్ల పెట్టెల పద్ధతిని మార్చే ఆలోచన ఏమీలేదు. క్రిందటిసారి ఎన్నికలలోవంటి పెట్టెలనే ఈసారీ ఉపయోగిస్తారు. క్రిందటిసారి ఈ పెట్టెలవల్ల మోసం జరిగింది. జరుగుతుంది అని వాదించినవాళ్లంతా ఇప్పుడు అట్లా జరిగేవీలు ఏమీలేదని, జరగలేదని అంగీకరిస్తున్నారు.

అభ్యర్థనలు, పరిశీలన, ఉపసంహారము, ఎన్నిక, ఇవి అన్నీ 36 రోజులలో పూర్తిఅవుతాయి. క్రిందటిసారి ఎన్నికలలో ఇది అంతా జరగడానికి 42 రోజులు పట్టింది.

ఆంధ్రలోతప్ప అన్ని రాష్ట్రాలలోను ఎన్నికలు జరుగుతాయి. తెలంగాణాలోమాత్రం జరుగుతాయి.

అవిశనూనె ఎగుమతి అక్టోబరు దాకానే

బొంబాయి, జూన్ 23: అవిశనూనెను, యిప్పటి మాదిరిగానే, విదేశాలకు 1956 అక్టోబరువరకూ ఎగుమతి చేయనీయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. అయితే అక్టోబరు యీలోగా సరుకు ఎగుమతి చేయలేనంత పెద్ద యెత్తున ఒప్పందాలు కుదుర్చుకోబడ్డని ఎగుమతి వర్తకులకు ప్రభుత్వం హెచ్చరిక చేస్తున్నది.

మద్రాస్ అక్సిలియరీ ఏర్‌ఫోర్స్ స్క్వాడ్రన్ టెక్నికల్ ఆఫీసర్లను ఎన్నుకొనుట

అక్సిలయరీ ఏర్‌ఫోర్స్ టెక్నికల్ (ఇంజనీరింగ్) మరియు టెక్నికల్ (సిగ్నల్స్) శాఖలలో కమీషనులకు నియమించుటకు గాను, ఆఫీసర్ కమాండింగ్, నెం. 58 మద్రాసు అక్సిలియరీ ఏర్ ఫోర్స్ స్క్వాడ్రన్, మీనంబాకం ఏర్‌పోర్టు, సెంటుథామస్ మౌంట్, మద్రాసు,కు 7-వ జూలై 1956 కల్లా చేరేటట్లు నిర్ణయించిన ఫారములలో దరఖాస్తులు పంపాలని కోరుతున్నారు.

వయోపరిమితి: 1-వ ఆగస్టు 1956 నాటికి 18 నుండి 45 ఏళ్లు (ప్రత్యేక సందర్భముల విషయములో సడలింపు ఉంటుంది.)

అర్హత: మద్రాసుకు చెందిన శాశ్వతపు కాపురస్తులు లేక శాశ్వత కాపురస్తులు దరఖా[illegible]

ఇతర స్టేషనులందుండువారి దరఖాస్తులు, స్క్వాడ్రన్‌లో కనీసము అయిదు సంవత్సరములు పనిచేయగలనని గ్యారంటీ యిచ్చిన విద్యార్థుల దరఖాస్తులు, అంగీకరింపబడవు.

కనీసపు అర్హతలు

ఇంజనీరింగ్ బ్రాంచి: అసోసియేట్ మెంబర్ షిప్ ఎగ్జామినేషన్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) యొక్క మెకానికల్ లేదా ఎయిరోనాటికల్ ఇంజనీరింగ్ పాఠ్యాంశాలలో 'ఏ' మరియు 'బి' సెక్షనులనుండి ఎగ్జెంపషన్‌కు అర్హులై లేదా ఉత్తీర్ణులై ఉండి తీరాలి, లేదా రాయల్ ఎయిరోనాటికల్ సొసైటీ, లండన్, యొక్క గ్రాడ్యుయేట్ షిప్ ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణులై ఉండాలి, లేదా 'ఏ' మరియు 'సి'లో ఒకటి, మరియు 'బి' మరియు 'డి'లో ఒకటి గ్రౌండ్ ఇంజనీరింగ్ లైసెన్సులు కలిగి, ఒక రికగ్నైజ్డు యూనివర్సిటీకి చెందిన సైన్సు గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. లేదా ఒక రికగ్నైజ్డు భారతీయ లేదా విదేశీయ విశ్వవిద్యాలయపు మెకానికల్‌లో ఒక డిగ్రీ, లేదా ఎయిరోనాటికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ కలిగి ఉండాలి.

సిగ్నల్స్ బ్రాంచి: ఎలెక్ట్రికల్‌లోని 'ఏ' మరియు 'బి' సెక్షనులు, లేదా అసోసియేట్ మెంబర్ షిప్ ఎగ్జామినేషన్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) యొక్క కమ్యూనికేషన్/వైర్ లెస్ టెలి-కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ పాఠ్యాంశాల నుండి ఎగ్జెంపషన్‌కు అర్హులై లేదా ఉత్తీర్ణులై ఉండాలి. లేదా బ్రిటిష్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియో ఇంజనీర్స్ యొక్క గ్రాడ్యుయేట్ షిప్ ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణులై ఉండాలి. లేదా ఒక రికగ్నైజ్డు భారతీయ లేదా విదేశీయ యూనివర్సిటీ నుండి రేడియో కమ్యూనికేషన్ ఒక పాఠ్యాంశంగా కలిగి ఎమ్. ఎస్. సి. డిగ్రీ పొంది ఉండాలి. లేదా ఒక రికగ్నైజ్డు భారతీయ లేదా విదేశీయ యూనివర్సిటీ నుండి ఫిజిక్సు లేదా అప్లయిడ్ మాథమెటిక్స్ ఒక పాఠ్యాంశంగా కలిగిన డిగ్రీని పొంది ఉండాలి, మరియు అదనముగా ఒక రికగ్నైజ్డు భారతీయ లేదా విదేశీయ ఇన్‌స్టిట్యూట్ యొక్క రేడియో ఇంజనీరింగ్ డిప్లొమా లేదా అడ్వాన్సుడ్ రేడియో కమ్యూనికేషన్ డిప్లొమా పొంది ఉండాలి. లేదా ఒక రికగ్నైజ్డు భారతీయ లేదా విదేశీయ యూనివర్సిటీ యొక్క ఎలెక్ట్రికల్ కమ్యూనికేషన్, లేదా టెలి-కమ్యూనికేషన్/లేదా వైర్ లెస్ ఇంజనీరింగ్ డిగ్రీ.

సెలెక్షన్, మెడికల్ బోర్డు: దరఖాస్తుచేసిన పనిని నిర్వహించుటకు అభ్యర్థులు మంచి శరీర దార్ఢ్యము కలిగి వుండవలెను. వారు ఏర్‌ఫోర్స్ సెలెక్షన్ లేక మెడికల్ బోర్డువారి ముందు అవసరమైన పరీక్షలలో పాల్గొనుటకు వారి స్వంత ఖర్చుమీద హాజరు కావలసియుండును. ప్రథమ దఫా ఇంటర్వ్యూకు పిలిచినవారికి, వ్రాతపరీక్షకు హాజరగు వారికి, ప్రయాణపు ఖర్చులు యివ్వరు. ద్వితీయదఫా ఇంటర్వ్యూకు కాకుండా, యితర ఇంటర్వ్యూలకు, లేక మెడికల్ పరీక్షలకు హాజరగు వారికి ప్రయాణపు ఖర్చులు, రోజు వారి బత్తాలు, అమలులోనుండు రూల్సు ప్రకారం యివ్వబడును.

హోదా: సెలెక్టు అయిన అభ్యర్థులు పైలట్ ఆఫీసరు హోదాలో నియమింపబడుదురు. అభ్యర్థికి గల ప్రత్యేక యోగ్యతలు, అనుభవము ననుసరించి హెచ్చు హోదా యియ్యవచ్చును.

సర్వీసు కాలము: ప్రతి ఆఫీసరు ఉద్యోగములో చేరిన నాటి నుండి అయిదు సం॥లు ఉద్యోగము చేయాలి. తిరువాత వ్రాతలో మరొక అయిదు సం॥లు చేయునట్లు స్వచ్ఛందముగా వ్రాసి యివ్వవచ్చును. అట్లు అయితేనే సం॥ల వంతున అగ్రిమెంటు వ్రాసి యివ్వాలి.

షరతులు: ఎన్నుకొనబడిన అభ్యర్థులు ఉద్యోగములో ప్రవేశించిన తేదీ మొదలు వారంలో ఆఖరు దినములలోను, శెలవు దినములలోను, కొంతకాలం పాటు ట్రెయినింగు పొందవలెను. మరియు సం॥లో మరొక నాలుగు వారముల కాలము కూడా శిక్షణ పొందవలసియుండును. ట్రెయినింగు తేదీలు, భారతదేశంలోని ట్రెయినింగు ఇచ్చే స్థలములు అప్పుడప్పుడు తెలుపబడును. ట్రెయినింగు కాలములో రెగ్యులర్ ఐ. ఏ. ఎఫ్ ఆఫీసర్లకుయివ్వబడు జీతములు అలవెన్సులు యివ్వబడును.

ఇతర వివరములకు, నిర్ణయించిన దరఖాస్తు ఫారమునకు ఆఫీసరు కమాండింగ్, నెం. 53, మద్రాసు అక్జిలియరీ ఏర్ ఫోర్స్, సెంట్ థామస్ మౌంట్, మద్రాసు, వ్రాసి, అభ్యర్థి తన వయస్సు, విద్యా యోగ్యతలు, ప్రస్తుతపు పని వివరములు తెలిపి, పొందవలెను

DA 56/24



కాశ్మీర్ లోని పహల్ గాంలో భారత సాంస్కృతిక మండలి యాజమాన్యాన ఇటీవల నిర్వహించిన విదేశీ విద్యార్థుల వేసవి శిబిరం దృశ్యం. 27 దేశాల విద్యార్థులు ఈవిధంగా డేరాలలో మకాం చేసి గోష్ఠి సాగించారు. డేరాలకు వెనుకభాగంలో కొలాహై పర్వతశిఖరాలను రెంటిని చూడవచ్చు.

వేసవి శిబిరంలో సాయంసమయ చర్చకు సంబంధించిన దృశ్యం. కన్యా విద్యార్థిని కుమారి కాంతా కపిల విద్యార్థి గోష్ఠికి అధ్యక్షత వహించింది. మరొక ఆఫ్రికన్ విద్యార్థి ప్రసంగిస్తున్నారు.

సాంస్కృతిక మండలి వేసవి శిబిరం

కాశ్మీర్ లోయలో విదేశీ విద్యార్థుల గోష్ఠి

...ప్రపంచం, ఇక్కడ ఈ కాశ్మీర్ లోయలో ఎందుకు సమావేశమై ... భారతదేశంలో మనల్ని ముఖ్యంగా ... ... పంచుకుని అపార సందేశం. ... బలియమైన ఆకర్షణకు ముఖ్య ... తువులని నా నమ్మకం."

ఈ మాటు దివ్యమైన ఉత్తుంగ శిఖరాగ్ర ... నేపథ్యంగా అల్లంత దూరంలో ... ఒక పటకుటీరంలో యువతీ యువకులు కొందరు మంత్రముగ్ధులై ఈ మాటలు వింటున్నారు. ... తూర్పు ఆఫ్రికా యువకుడు అత్యంత నిరుపమమైన ఆంగ్లభాషలో ... ఉపన్యసిస్తున్నాడు. మనోజ్ఞమైన లిడ్డర్ లోయలో శ్రీనగర్ కు 59 మైళ్లలో ఉన్న పహల్గామ్‌లో ఈ పటకుటీరం ఏర్పాటైంది.

భారతీయ సాంస్కృతిక మండలి వారు ఇటీవల ఏర్పాటుచేసిన విదేశీ విద్యార్థుల వేసవి శిబిరం ఇది. ఉపన్యసిస్తున్న వ్యక్తి ఢిల్లీ విశ్వవిద్యాలయ ... శాస్త్ర విద్యార్థి, ఉగాండా దేశీయుడూ అయిన లామెక్ డబ్ల్యు ...

"శాంతియుత సహజీవనానికి విజ్ఞానం ... ఎక్కువ ... ... ఈ అనే అంశాన్ని గురించి ... సాయంత్రం వేసవి శిబిరంలో ... మైన చర్చ జరుగుతోంది.

... ఈ ప్రతిపాదనను సమర్థిస్తూ ... మాటాడారు. కన్యాదేశీయురాలైన కుమారి కాంతా కపిలాను స్పీకరుగా పక్షీకులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. రామ రామ చర్చ తీవ్రస్థాయిలో కి ఆరోహించింది. ... ... లతో పరస్పర ... , వ్యంగ్య ... లతో ... అప్పుడప్పుడు కొంత సంకుల ... , కుమారి కపిలా ఎంతో ... తో సరస్సును సక్రమ మార్గాన ప్రశాంతంగా నిర్వహించుతూ వచ్చింది. "... ప్రసంగంలో ... , ... " ... వహించాలని, ... కొందరు వాదించగా, మరికొందరు "... ... ... ఇవ్వలేనీ, ... ఆది సామరస్య ... ... " ప్రతివాదం చేశారు. చివరికి చర్చ పూర్తి అయిన తర్వాత, ప్రతిపాదనను వోటుకు ... గా, పక్షీకులు దానిని తిరస్కరించారు. ఈ విధంగా వేసవిశిబిరంలో ... చర్చాకార్యక్రమం ఒక గంట తర్వాత సమాప్తమైంది. 18 మంది ... 27 దేశాలకు చెందిన 114 మంది యువజనులు, ఈ ఏటి వేసవి శిబిరంలో పాల్గొన్నారు. భారతీయ సాంస్కృతిక మండలివారు ఏర్పాటు చేసిన ... అంతర్జాతీయ విద్యార్థి ... ... ఇంకా ... ... సాంస్కృతిక మండలి విశ్వ...యించింది. ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులలో 58 గురు ఆఫ్రికా ఖండం నుంచి, అనగా తూర్పు, మధ్య, దక్షిణ ఆఫ్రికా, గోల్డుకోస్టు, నైజీరియా, సూడాన్‌లనుంచివచ్చారు. మరి 38 గురు విద్యార్థులు ఆసియా దేశాలనుంచి అనగా బర్మా, సింహళం, చైనా, ఇండొనీషియా, మలయా, ఫిజీ, ఏడెన్, ఇరాన్, జోర్డాన్, ఇస్రేల్ దేశాలనుంచి వచ్చారు. ముగ్గురు విద్యార్థులు యూరప్‌నుంచీ, ఒక విద్యార్థి దక్షిణ అమెరికానుంచీ, 8మంది బ్రిటిషు గయానా, ట్రినిడాడ్, వెస్ ఇండీస్‌లనుంచీ విచ్చేశారు. వీరు కాక అధికారులు 16 మంది భారతీయ విద్యార్థులను శిబిరంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులంతా, కాశ్మీర్ లో పర్యటనల నిమిత్తమూ నాలుగు వారాలపాటు వసతి, భోజనాదికాలనిమిత్తమూ ఖర్చులక్రింద తలా రెండేసి వందలు చెల్లించారు. విద్యార్థులు తమదుప్పటులూ, పడకలూ, వానకోట్లూ, దుస్తులూ—ఈతకు ఉపయోగించేవీ, హిమాలయపర్వతాలలో విహరించడానికి అనువైనవీ—ఎవరికి కావలసినవి వారు కూడా తెచ్చుకొన్నారు. అనేకమంది విద్యార్థులు సంగీత వాద్యాలూ, కెమేరాలూ, తమ తమ జాతీయ దుస్తులూ తెచ్చారు. వివిధ దేశాల జాతీయ సంప్రదాయాలకు, సంస్కృతికీ, ఆ విద్యార్థి బృందం వేషభూషలు, శిబలమై సముజ్వలమైన చిహ్నాంగా నిలిచాయి.

ఇండియాలోని 24 వేర్వేరు కేంద్రాలనుండి బయలుదేరిన ఈ విద్యార్థులు మే నెల మధ్యలో పఠాన్ కోట్ చేరుకున్నారు. అక్కడ భారతీయ సాంస్కృతిక మండలి సంక్షేమాధికారి వారికి స్వాగతమిచ్చారు. మారితికార్య ... తో, కన్నుల విందుచేసే సుందర వనసీమలతో, మనోజ్ఞమైన సరోవరాలలో మంచుగుట్టలతో అనాదినుంచి యాత్రికుల హృదయాలను అలరించి వారి మన్ననలను పొందిన విస్తర రమణీయమైన కాశ్మీర్ లోయలో విద్యార్థి బృందం సందర్శన యాత్ర అంతటితో ప్రారంభమైంది. వారికి యాత్రా సందర్భంలో వినోదంతో పాటు ప్రశాంతంగా విశ్రాంతికూడా లభించింది.

శ్రీనగర్ లో గడిపిన మొదటి పక్షం రోజుల్లోనూ విద్యార్థులు ... లో ఉన్న దర్శనీయ ... ... చూచి వచ్చారు. ... ... సౌందర్యాన్ని కనులతో ఆస్వాదించారు. ...విశ్వవిఖ్యాతమైన దాల్, నగీన్, గాగ్రిబాల్ సరస్సులలో తనివితీరా జలవిహారాలు చేశారు.

కొందరు యుదేచ్ఛగా శికారుకులలో ఈతలుకొట్టారు. షాలిమార్, నిశాత్, చశ్మాషాహి ఉద్యానవనాలలో మేను వాల్చి విశ్రాంతి తీసుకొన్నారు. పురాతన చరిత్రయొడ, ప్రాచీన శిలాశిల్పాల యొడ ఆసక్తి కల విద్యార్థులు కొండల మీద కట్టిన శంకరాచార్య దేవాలయంలోనూ, హారిపర్బర్ కోటలోనూ గంటల తరబడి కాలక్షేపం చేశారు.

విద్యార్థులలో అర్థిక శాస్త్రాన్ని అధ్యయనం చేసేవారు కాశ్మీర్ లో ఎంత వ్యవసాయ ఫలసాయం ఉత్పత్తి అవుతుందీ, అటవీ సంపద ఎంత వున్నదీ మొదలైన వివరాలన్నీ సేకరించడం మొదలు పెట్టారు.

కాశ్మీర్ లో తయారు చేసిన పట్టు, ఉన్ని బట్టలు, విద్యార్థులను అందర్నీ ఆకర్షించాయి. కొమేలికరం కొయ్యపనికీ, జరీపనికి ముచ్చటపడి లైన అనేక వస్తువులను విద్యార్థులు కొనలుగా కొని తమతో కూడా తీసుకువెళ్లారు.

శ్రీనగర్ లో విద్యార్థి బృందానికి స్థానిక మహిళా కళాశాల ఇచ్చిన స్వాగతం నిజంగా ఎన్నటికీ మరువరానిది. యువతులు వారికి తేయాకు పానీయమిచ్చి, కాశ్మీర్ సంప్రదాయానుగతమైన సంగీత కార్యక్రమాలతో, జానపద గేయాలతో, కాశ్మీరీ కుటుంబ జీవిత విధానాన్ని చిత్రించే నృత్యనాటకాలతో, విద్యార్థులకు నేత్ర శ్రవణపర్వం కావించారు. హృదయహారి అయిన ఆనాటి సాయంత్రపు అనుభవాలను పునస్మరణ చేస్తూ, కాశీ విశ్వవిద్యాలయంలో సంస్కృతి దర్శన శాస్త్రాధ్యాయి అయిన ఇండొనీషియా దేశీయుడు శ్రీ రాయ్‌సుధార్తా ఇలా అన్నారు: "రంగు రంగుల కాశ్మీరీ దుస్తులు, చిత్రవిచిత్రమైన వారి వేషాలూ అక్కడి స్త్రీలవలెనే ఎంతో రమణీయంగానూ, ఆహ్లాదకరంగానూ ఉంటాయి. కాశ్మీర్ కళాశాల విద్యార్థులు ఇచ్చిన ఆతిథ్యం ఆదరం, మమ్ము ఆనంద ముగ్ధుల్ని చేశాయి. నేల నాలుగు చెరగులనుండి వచ్చిన వివిధ జాతుల యువతీయువకులలో సమవుగా కలిసిమెలిసి వారు తిరిగిన తీరే, వివిధ దేశాల సాంఘిక ఆర్థిక సమస్యల్ని గురించి నిర్మొహమాటంగా మనసిచ్చి వారు చర్చించిన తీరుమును ముఖ్యంగా ఆకర్షించాయి."

శ్రీనగర్ నుంచి విద్యార్థి బృందం "... ..." అని ... ... 8700 అడుగుల ఎత్తున ఉంది. ఉత్తర...

...లను మించిన కేవలాల వృక్షాల మధ్య వినోద యాత్రలు చేస్తూ, మంచు మీద ఆటలు ఆడుకుంటూ, వారు ఖిలాన్ మర్గ్, ఏలకతోత్, బాబారిషి, ఫిరోజ్‌పూర్ నాలాలలో ఒకవారం గడిపారు.

అనుపమమైన ప్రకృతి రామణీయకతలో అలరారే లిడ్డర్ లోయలో పహాల్గామ్ వద్ద వారు చివరి మజిలీ చేరారు. పహాల్గామ్ సముద్రతలానికి 7000 అడుగుల ఎత్తున వుంది. ఇక్కడే విద్యార్థులను మరింత సన్నిహితంగా కలిసిమెలిసి నివసించడానికి అవకాశం లభించింది. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు అయిదుగురు మొదలు ఎనిమిదిమంది వరకు ఒక్కొక్క శిబిరంలో బసచేశారు.

అన్యోన్య జీవిత విధానాలను సమూలాగ్రంగా అవగాహన చేసుకోవడానికి ఈ ఏర్పాటువల్ల అపూర్వమైన అవకాశం వారికి చిక్కింది. ప్రభాత వేళల బంతి ఆట ఆడుకోవడం, మధ్యాహ్నం మధుర మంజుల ధ్వని ముఖరితమైన సెలయేళ్ల ఒడ్డునా ఏకాంత స్థలాలలో నీటి బుగ్గల వద్దనూ విహారాలు చేయడం, ప్రభుత్వంచేత ప్రత్యేకించబడిన ఏరులలో చేపలు పట్టడం ముగించుకొని సూర్యాస్తమయ వేళకు విద్యార్థులు శిబిరానికి చేరుకొనేటప్పటికి మధ్యాహ్నం ఫలహారాలవేళ దాటిపోయేది. ఆపైన సాయంత్రపు పూట పహల్గామ్ బజారులో షికారు పోయి అవీ ఇవీ కొనుక్కోవడం. కొండకొద్దీ తిరగడం ఈ కాలక్షేపాలు ఉండనే ఉన్నాయి.

అందాల గులాబీ ముక్కుపై నోటలా మూడు మొగ్గలు కొట్టకొని, సెలయేళ్లు దగ్గర కూర్చుని ... ... ఇక అక్కడ గంటల తరబడి కథా కాలక్షేపం గానం నృత్యాది కళా ప్రదర్శనలు విధి విరామం లేకుండా సాగిపోయేవి ఏ అర్థరాత్రికో గాని నిద్రపోయే వారుకారు. ఒక రోజున చందనవాడివద్ద ఉన్న "మంచు వంతెన"కనీ అంతా తిరిగి గుర్రాలమీద బయలుదేరి పోయారు. ఆ రోజంతా యీ ప్రయాణంలో నే సరిపోయింది. ఆ తర్వాత లిడ్డర్ లోయలో నుంచి ఉత్తుంగంగా పైకెగసి పట్టుండే కోలాహాయ్ పర్వతంమీద జూన్ నెల మధ్యలో, 8 రోజులపాటు ఆరోహణ యాత్ర జరిగింది. ఈ పర్వతం ఎత్తు సుమారు 15000 అడుగులు. శృంగద్వయంలో హిమాచ్ఛాదితమై ఉండే ఈ ఎత్తైన పర్వత గంభీర సౌందర్యం విద్యార్థుల్ని మంత్రముగ్ధులుగా చేసింది. దీనితో వేసవి శిబిరం సమాప్తమైంది.

నాలుగు వారాలపాటు నిర్వహించబడిన ఈ వేసవి శిబిరంలో విద్యార్థుల హృదయాలలో నాటుకొనిపోయిన చిరస్మరణీయమైన అనుభూతి ఒకటి ఉంది. అది ఏమిటంటే విద్యార్థులతో కలిసి కాలక్షేపం చేయడానికి ఆహూతులైన కొందరు ప్రముఖ వ్యక్తులతో వారికి కలిగిన సన్నిహిత పరిచయమేనని చెప్పవచ్చును.

కలకత్తా కళాశాల, వాణిజ్య కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న ఇస్రేల్ దేశీయుడు మోర్డెకాయ్ రాదెర్ ఎంతో తిరమైన యీ అనుభవాన్ని గురించి ఇలా వ్యాఖ్యానించారు: వర్తమాన స్థితిగతులను గురించి అగ్రనాయకుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి విద్యార్థులకు దీనివల్ల చక్కని అవకాశం లభించింది. కేంద్ర మంత్రి వి. కె. కృష్ణమీనన్, విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ చందా, జమ్ము - కాశ్మీర్ ప్రధాన మంత్రి శ్రీ బక్షిగులాం మహమ్మద్, కాశ్మీర్ ప్రధాన న్యాయమూర్తి జమ్ము - కాశ్మీర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడూ అయిన శ్రీ జగన్నాథ్ జజర్, వీరిచ్చిన ఉత్తేజకరమైన సందేశాలూ, ఉపయోగకరమైన సంభాషణలూ, యువకుల లేతిమనస్సులపై మాయని ముద్రవేశాయి. ఇస్రేల్ దేశీయుడనైన నాకు భారత దేశంలో సామాన్య ప్రజానీకం ప్రదర్శించే పరమత సహనం నిజంగా అశ్చర్యం గొలిపింది. భారతదేశం నిజంగా మత పక్షపాతం లేని లౌకిక రాజ్యంగా రూపొందుతోంది. తరతరాలుగా మా దేశం అవలంబిస్తూ వచ్చిన దిశాంత పద్ధతిని భారతదేశం కూడా అవలంబించడానికి నిశ్చయించడం ముదావహం. ఇది సామాన్య ప్రజానీకానికి ఎనలేని శుభప్రదంగా పరిణమించగలదు."

రష్యా చాలాకాలం నాడే స్టాలిన్‌కు దూరమయింది

నెహ్రూ పర్యటనప్పుడే మార్పులు కనపడ్డాయి

లండన్, జూన్ 23: స్టాలినిజంపట్ల శ్రీ కృశ్చేవ్ విమర్శ చేసినప్పటికి చాలాకాలం ముందే, సోవియట్ ప్రభుత్వ విధానం స్టాలినిజంకు దూరమౌతున్న సూచనలు కనపడ్డాయని భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఇక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.

బ్రిటన్‌లోని భారత హైకమీషనర్ శ్రీమతి విజయలక్ష్మి ఇచ్చిన నేటి విందు సమయంలో భారత పత్రికా విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ పై విషయం చెప్పారు.

కిందటేడు రష్యా పర్యటించినప్పుడే ఆ మార్పు సూచనలు కనపడినాయని శ్రీ నెహ్రూ అన్నారు.

తిరువాత ఈ సంవత్సరం రష్యన్ నాయకులు భారతదేశం వచ్చినప్పుడు వారితో ప్రసంగించినప్పుడు కూడా ఈ మార్పు కనపడిందన్నారు.

సైనిక కూటాలు

ముందు ముందు రాజ్యాల ధోరణి సైనిక కూటాలకు దూరమై పోతుందనీ, ఆ కూటాలు క్రమేణా అంతరించి పోగలవని ఇటీవల చెప్పినమాటలను విశదీకరించవలసిందని శ్రీ నెహ్రూను విలేఖరులు అడిగారు.

ఈ సైనిక కూటాలకు ఇదివరలో ఏనే ఏమైనా విలువ ఉండేమో తెలియదు కాని, ఈరోజు మాత్రం అట్టే ఏమి మిగలలేదని శ్రీ నెహ్రూ అన్నారు. ముఖ్యంగా బాగ్దాద్, మనిలా కూటాల మాటే శ్రీ నెహ్రూ చెప్పారు.

తూర్పు జర్మనీతో, వ్యవహారాలపై ప్రశ్నలకు జవాబిస్తూ, ముందు ఏది జరగబోతుందో ఆ విషయాలు చర్చించడం నిష్ప్రయోజనం అన్నారు. తూర్పు జర్మనీతో భారతదేశం వ్యాపారం చేస్తుంది. అయితే రాయబార సంబంధాలు లేవు.

శ్రీ నెహ్రూకు బ్రిటిష్ ప్రధాని ఆతిథ్యం

లండన్, జూన్ 23: భారతప్రధాని శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధీతో కలిసి బ్రిటిష్ ప్రధాని చెకర్స్‌లో విశ్రాంతి గృహానికి వెళ్ళారు.

ఇప్పటికి లండన్ చేరుకున్న దిఇద్దరే; భారతప్రధాని, న్యూజిలాండ్ ప్రధాని.

న్యూజిలాండ్ ప్రధాని శ్రీ సిడ్నీ హాలండ్, వారిసతి, బ్రిటిష్ కోశరక్షణ మంత్రి సర్ వాల్టర్ మాంక్టన్ కూడా చెకర్స్ విశ్రాంతి గృహానికి వెళ్ళారు.

సైప్రస్ పై గ్రీస్ ప్రధాని భారత ప్రధానితో ఏథెన్స్‌లో సంభాషించారు. సైప్రస్ గవర్నర్ జనరల్ సర్ జాన్ హార్డింగ్ మూడు వారాలు ఇక్కడ బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదించి ఇవాళే సైప్రస్‌కు తిరిగి వెళ్ళిపోయారు.

సైప్రస్ విషయంపై బ్రిటిష్ ప్రధాని భారతప్రధాని అంతర్యంలో ఏమైనా మాట్లాడవచ్చేమో కాని, శ్రీ నెహ్రూ ఈ విషయమై జోక్యం చేసుకోదల్చుకోలేదని మొదటే పత్రికా విలేఖరుల సమావేశంలో స్పష్టం చేశారు.

సమావేశాలు

ప్రధానుల సమావేశాలు, మధ్య మధ్య అంతరంగిక చర్చలు, ప్రత్యేక వర్గాల చర్చలు మొత్తం 10 రోజులు జరుగుతాయి.

అంతర్జాతీయ పరిస్థితి, రష్యాలో మార్పులు, ప్రాచ్య-పాశ్చాత్య సంబంధాలు, అణ్వస్త్రాలు మొదలైనవి చర్చకు వస్తాయి. భారతదేశం-పాకిస్తాన్-లంక కూడా-మినహా మిగతా దేశాల ప్రధానులు దేశంతుల సమస్యలు చర్చిస్తారు.

కెనడా మినహా మిగతా దేశాల ప్రధానులు స్టెర్లింగ్ ప్రాంత ఆర్థిక వ్యవహారాలు, స్టెర్లింగ్ నిలవలు మొదలైనవి చర్చిస్తారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఇవాళ ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల మధ్య క్రికెట్ పోటీ చూశారు.

ఈ సాయంత్రం ... ... శ్రీ నెహ్రూను దర్శించారు. జూలై 4వ తేదీన భారత ప్రధాని...

మీ శిరోజములలోని సహజమైన ఉంగరాలను బాగుగా ఉంచుకొనండి

ఉంగరములు జుట్టును ప్రతివారు మెచ్చుకుంటారు మీ శిరోజములను చిక్కని, బరువైన నూనెతో క్రిందకు అంటుకుని ఉండేలా ఉంచకండి. టామ్‌కో సుగంధిత కొబ్బరి తలనూనెతో మీ శిరోజములను సహజముగ ఉంగరములవలె చుట్టుకోనీయండి. ఈ తేలికైన, బాగుగా శుద్ధీకరింపబడిన నూనె మల్లె, గులాబి మరియు లవండరు పూల రమ్యమైన సువాసనలలో దొరకుతోంది.

భారతదేశములో 25 ఏళ్లుగా అందరికీ ప్రియమైన తలనూనె

మీ శిరోజములను వారమునకు ఒకసారి టామ్‌కో కొబ్బరి నూనె షాంపూతో రుద్దుకొనండి. ఇది మీ శిరోజములను మెత్తగా మరియు సహజముగ ఉంగరములు తిరిగి ఉంచుటకు సహకరించును.



టామ్‌కో సుగంధిత కొబ్బరి తలనూనె మరియు షాంపూ

టాటా ఆయిల్ మిల్స్.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్, మదరాసు-17

అంజలీదేవి
ఎల్లప్పుడూ
లక్స్
టాయిలెట్ సబ్బును
వాడుచున్నది
"నాకు తెలిసియున్నట్టి మిక్కిలి తెల్లని మిక్కిలి శుద్ధమైన సబ్బు"

ఈ విషయంలో మీరు ఆమె మాటను విశ్వసించవచ్చును: లక్స్ టాయిలెట్ సబ్బుయొక్క స్వచ్ఛమైన తెలుపు అంటే శుద్ధత — అనగా మీ చర్మసౌందర్యమును దివ్యముగా కాపాడునట్టిది — మరియు లక్స్‌యొక్క నురగ: పరిమళమైనది, మీగడవంటిది. అది మీ చర్మమును ఎంతో బాగుగా శుభ్రపర్చును. దానిని చాలా ఎక్కువ హాయిగా నుంచును. మరి పొదుపు కొరకై, పెద్ద సైజును మరువకుడు.

భారతదేశంలో తయారుచేయబడినది



సినీమా తారలకు సౌందర్యము నిచ్చు సబ్బు

LTS. 485-X79 TT.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press No. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.